నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్-ములుగు

ఆదివారం అక్టోబర్ 20, 2024

కాంగ్రెస్‌లో గ్రూపులు బహిర్గతం

'కొండా'కు అండగా ఎమ్మెల్యే యశస్విని

మారుతున్న సమీకరణలు

స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్‌లో కలకలం..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మద్దతుగా ట్వీట్ చేయడం కాంగ్రెస్‌లో కలవరం సృష్టించింది. గత రెండ్రోజులుగా మంత్రి కొండాపై వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఆరుగురు ఎమ్మెల్యేలు, ఐదుగురు డీసీసీ అధ్యక్షులు పార్టీ నాయకత్వానికి, అధిష్టానానికి ఫిర్యాదు చేశారని ప్రచారం జరిగిన నేపథ్యంలో మంత్రి 'కొండా'కు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మద్దతునివ్వడం పార్టీలోనే కాకుండా సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. మంత్రి కొండా సురేఖను స్ఫూర్తిగా తీసుకొని పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే యశస్విని ట్వీట్ చేయడం 'కొండా' వర్గంలో జోష్‌నింపింది.

సినీనటుడు నాగార్జున కుటుంబంపై మంత్రి సురేఖ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారి పార్టీకి నష్టదాయకంగా మారిన నేపథ్యంలో మంత్రి కొండా సురేఖను కట్టడి చేయాలని అటు పార్టీపై, ఇటు ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ క్రమంలోనే తాజాగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరుగురు ఎమ్మెల్యేలు మంత్రి వ్యవహారశైలి పట్ల తీవ్ర వ్యతిరేకతతో వున్నట్లు ప్రచారం జరిగింది. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మంత్రికి మద్దతుగా ట్వీట్ చేయడంతో ఐదుగురు ఎమ్మెల్యేలే వ్యతిరేకంగా వున్నట్లు చర్చ సాగింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పరకాల నియోజకవర్గంలో మంత్రి కొండా సురేఖ జోక్యం చేసుకోవడం పట్ల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. వీరిద్దరి మధ్య ఆడియో లీక్ కావడం, తాజాగా గీసుగొండ మండలంలో 'రేవూరి' అనుచరుడిపై దాడి, అనంతరం మంత్రి కొండా అనుచరులను అదుపులోకి తీసుకొని కొట్టడంతో సమస్య వివాదాస్పదంగా మారింది. ఈ క్రమంలో



స్వయంగా మంత్రి రంగంలోకి దిగి గీసుగొండ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి పోలీసు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం తెలిసిందే. ఈ సంఘటనల పట్ల జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు నేరుగా హైకమాండ్‌కు ఫిర్యాదు చేశారు. పార్టీ నాయకత్వం సూచనతో సీఎం రేవంత్‌రెడ్డి సైతం మంత్రి సురేఖను పిలుచుకొని 'మీ వల్ల తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నానని, సెలబ్రిటీల విషయంలో జాగ్రత్తగా మాట్లాడాలి' అని సూచించినట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతుంది.

'స్టేషన్' కాంగ్రెస్‌లో కలకలం..

మంత్రి కొండా సురేఖకు మద్దతుగా ఒకవైపు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి ట్వీట్ చేసిన క్రమంలోనే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వ్యతిరేకంగా జఫర్‌గఢ్ మండల కేంద్రంలో జనగామ డీసీసీ కార్యదర్శి, మాజీ జెడ్పీటీసీ సదయ్యగౌడ్‌తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'కడియం' కంటే ముందు నుంచి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నామని, తమకు సమాచారం లేకుండానే ఎమ్మెల్యే తన అనుచరులతో ఇందిరమ్మ కమిటీలను నియమిస్తున్నారని ఆరోపించారు. పార్టీని భ్రష్టుపట్టిస్తున్నారన్న విమర్శలు చేశారు. మండలంలో చాలా ఏళ్లుగా ప్రజాప్రతినిధిగా పని చేశానని, తనను విస్మరించడం ఏమిటీ ? అని ప్రశ్నించారు. స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలోనూ సీనియర్లను కాదని, ఆయన అనుచరులకే పెద్దపీట వేశారని ఆరోపించారు. ఒకవైపు మంత్రి సురేఖపై పార్టీలోనే వ్యతిరేకత వ్యక్తమవుతుండగా, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు గళం విప్పడం గమనార్హం.

నియోజకవర్గాల్లో మారుతున్న సమీకరణలు

మంత్రి సురేఖ వ్యవహారశైలిపై అసంతృప్తితో వున్న ఎమ్మెల్యేలు హైకమాండ్‌కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో మంత్రికి మద్దతుగా పాలకుర్తి ఎమ్మెల్యే నిలవడం ఒక ఎత్తయితే, మంత్రిపై ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల ఇలాఖాల్లో వారికి వ్యతిరేకంగా పలువురు కాంగ్రెస్ నేతలు గళం విప్పుతుండడం చర్చనీయాంశంగా మారుతుంది. మంత్రికి వ్యతిరేకంగా వున్న ఎమ్మెల్యేలను నియంత్రించడానికి వ్యూహాత్మకంగా ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయేమోనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి మద్దతు వుండడం వల్లే మంత్రి 'కొండా' ధీమాతో వున్నారన్న ప్రచారం జరుగుతుంది. ఇదే క్రమంలో మంత్రి సురేఖకు వ్యతిరేకంగా పావులు కదుపుతున్న ఎమ్మెల్యేలను దారికి తెచ్చుకోవడానికి ప్రభుత్వ పెద్దలు రంగం సిద్ధం చేసినట్లు కనిపిస్తుంది.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో 'కడియం'కు వ్యతిరేకంగా పలువురు కాంగ్రెస్ నేతలు గళం విప్పడం ఆ కోణంలో నుండే రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. ఇదిలావుండగా తాజా వివాదంలో అభద్రతాభావానికి గురైన మంత్రి సురేఖకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి బాసటగా నిలవడం సురేఖకు బలాన్నిచ్చింది. స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరుగుతున్న పరిణామాలే మంత్రిని వ్యతిరేకించే ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోనూ పునరావృతమయ్యే అవకాశం లేకపోలేదని కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఏదేమైనా మంత్రి కొండా సురేఖ వ్యవహారంలో తాజాగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు బహిర్గతమయ్యాయి. దీన్ని పీసీసీ, ప్రభుత్వం పెద్దలు ఎలా సమసిపోయేలా చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్



అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో పలు పథకాల కింద కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్, సివిల్, వెహికల్ విభాగాలకు చెందిన పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్ కు సంబంధించి వివిధ పథకాల కింద మంజూరైన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఇందుకోసం ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రాజయ్య, ఈఈలు మహేందర్, సంతోష్‌బాబు, డీఈలు రంగారావు, అజ్మీరా శ్రీకాంత్, సారంగం, శివానంద్, కష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నవతెలంగాణ-సంగెం

జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ, సెర్ప్ ఆధ్వర్యంలో చింతలపల్లి గ్రామంలో ఝాన్సీ లక్ష్మీభాయి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ...రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్ర యించాలని, రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17శాతం తేమ ఉండాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజకుమార్, ఎంపీడీఓ రవీందర్, మండల వ్యవసాయాధికారి యాకయ్య, ఏపీఎం కిషన్, ఏఈఓ కార్తీక్, సీసీలు సురేష్, ఏలియా, విఓ లీడర్లు రాధిక, కవిత, అనిత, గ్రామైక్య సంఘ సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-కాశిబుగ్గ

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పిలుపునిచ్చారు. శనివారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని రెడ్డిపాలెంలో గల ఇన్ ఫాంట్ జీసస్ కాన్వెంట్ హైస్కూల్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర 9వ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్‌షిప్ గర్ల్స్ 2024-25 పోటీలను ఎమ్మెల్యే నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. క్రీడాకారులను ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేలా తయారు చేయాలన్నారు. పోటీతత్వం ఉంటేనే క్రీడల్లో మరింత రాణించగలుగుతారని అన్నారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రతినిధులు అజీజ్ ఖాన్, కైలాష్ యాదవ్ పాఠశాల ప్రిన్సిపల్ మరియమ్మ, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు అశోక్ బాబు, శోభన్, రాజేందర్, జిల్లా డివైఎస్ఓ సత్యవాణి, దివ్య కార్పొరేటర్లు తూర్పాటి సులోచన సారయ్య, జన్ను శిబారాణి అనిల్, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.



ఆశా కార్యకర్తల దినచర్య రికార్డ్ ప్రారంభం

నవతెలంగాణ-వరంగల్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డాక్టర్ కే వెంకటరమణ ఆశా కార్యకర్తల దినచర్య రికార్డు ప్రారంభించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు సేవలందించి వారికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా మాతృ, శిశు మరణాలు జరగకుండా అవగాహన కల్పించడంతో పాటు వైద్య ఆరోగ్య శాఖ నుంచి అన్ని సేవలు అందేలా చూడాలని తెలిపారు. ఆశా కార్యకర్తలు ప్రతిరోజూ గ్రామాలు, పట్టణాలలో వార్డులలో వారు ప్రజలకు అందించే అర్హులైన దంపతుల రిజిస్టర్, గర్భిణీ స్త్రీల నమోదు రిజిస్టర్, ప్రసవించిన తర్వాత సేవలందించే రిజిస్టర్, నవజాత శిశువుల రిజిస్టర్, పిల్లలకు వ్యాక్సినేషన్ రిజిస్టర్, బాలింతల శిశు మరణాల రిజిస్టర్ సంక్రమిత వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా కలరా టీ బి ,లెప్రసీ, మొదలగునవి నమోదు చేసే రిజిస్టర్‌చ అసంక్రమిత వ్యాధులు క్యాన్సర్, గుండెపోటు పెరాలసిస్, మొదలగు వ్యాధుల సంబంధించిన రిజిస్టర్, మొదలగు రిజిస్టర్‌లతో పాటు గహ సందర్శన వారి నెలవారి ప్రగతికి సంబంధించిన రిజిస్టర్‌లో ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ పద్మశ్రీ, ప్రోగ్రామ్ అధికారి మోహన్ సింగ్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, డిపిహెచ్ఎన్ఓ జ్ఞాన సుందరి పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి కళా ఉత్సవ పోటీలకు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర స్థాయి కళా ఉత్సవాల పోటీకి పర్వతగిరి మండలంలోని కొంకపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ఈ నెల18న శుక్రవారం రోజున బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్లో జరిగిన జిల్లా స్థాయి కళా ఉత్సవాల్లో మండలంలోని కొంకపాక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థి వల్లందాస్ రిత్విక్ పాల్గొని ఇన్స్ట్రు మెంటల్ మ్యూజిక్ విభాగంలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకొని, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్లందాస్ బిక్షపతి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, గైడ్ టీచర్ సిహెచ్ కష్ణమూర్తిని, రిత్విక్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు ఎల్ లింగమూర్తి, వి వెంకట రాంనర్సయ్య, డి విశ్వనాథం, ఎం రఘు ప్రసాద్, ఎండీ మహబూబ్ బాషా, లలిత విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో శుక్రవారం బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్ వరంగల్‌లో జరిగిన జిల్లా స్థాయి కళా ఉత్సవ్-24 పోటీల్లో స్టోరీ టెల్లింగ్ విభాగంలో పర్వతగిరి మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ విద్యార్థిని భూక్య హారిక జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికయిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని భూక్య హారికను, గైడ్ టీచర్లు డాక్టర్ మడత భాస్కర్, రాధాకష్ణకుమారిని ఆయన అభినందించారు.



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గుల్లపల్లి కుమారస్వామి-మమత దంపతుల కుమారుడు అఖిల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అఖిల్ కుటుంబానికి ఉప్పరపల్లి గ్రామంలోని దాతల సహకారంతో రూ.62,083 జమ చేసి పోస్ట్ ఆఫీసులో ఫిక్సిడ్ డిపాజిట్ చేశారు. అనంతరం గ్రూప్ అడ్మిన్ పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రయాణం చేస్తున్నప్పుడు హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. కుటుంబ బాధ్యత తీసుకోవాలని, ఆపదలో అనునిత్యం వెన్నంటే ఉంటూ ఎన్నో కుటుంబాలకు డొనేషన్లు చేస్తూ సహకరిస్తున్న గ్రామ దాతలకు ధన్యవాదాలు తెలిపారు. అఖిల్ తల్లిదండ్రులు సాయం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు-గుళ్ళపల్లి రమేష్, గుల్లపెల్లి పెద్ద వెంకన్న, మాడ్గుల కుమార్, పోస్ట్ సాంబరెడ్డి, గుల్లపెల్లి రాజారామ్, గుల్లపెల్లి స్వామి, గుల్లపెల్లి వెంకన్న చిన్న, గర్నపెల్లి జైపాల్,గుల్లపెల్లి రాజు, పరికి మధుకర్, కుక్కల సతీష్, బొమ్మెర సతీష్,రుద్ర రాజు, సమ్మెట నగేష్, నవిండ్ల పవన్‌లతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



ఆగి ఉన్న ద్విచక్ర వాహనదారున్ని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ శివారులో శనివారం రోడ్డు పక్కన ఆగి ఉన్న ద్విచక్ర వాహనదారున్ని ఆర్టీసీ బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో బీమా అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా వర్ధన్నపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తొర్రూర్ నుంచి వరంగల్ వైపు వెళ్తున్న క్రమంలో వర్ధన్నపేట వద్ద ఈ ప్రమాదం జరిగిందని, బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.

దేవాలయాల పరిరక్షణకు కృషి

నవతెలంగాణ-వరంగల్

భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలుగా దేవాలయాలు నెలకొన్నాయి అలాంటి దేవాలయాలకు ప్రజల సందర్శనలో భాగంగా భక్తి భావంతో వస్తూ ఉంటారు. వారికి భక్తిభావంతో పాటు మౌలిక వసతులు ఏర్పాటు చేయడం, దేవాలయాల పరిరక్షణకు దేవాదాయ శాఖ అహర్నిశలు కృషి చేస్తామంటున్న సహాయ కమిషనర్ రామల సునీత 'నవతెలంగాణ'తో ప్రత్యేక ముఖాముఖి.

నవతెలంగాణ : ప్రభుత్వం ఆధీనంలో ఎన్ని దేవాలయాలు ఉన్నాయి ?

సహాయ కమిషనర్ సునీత : ప్రభుత్వ ఆధీనంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్, హనుమకొండ, మహబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 44 దేవాలయాలు ప్రభుత్వం ఆధీనంలో ఉన్నాయి.

నవతెలంగాణ : పూజారులకు ధూపదీప నైవేద్యం కింద ఎంత చెల్లిస్తున్నారు ?

సహాయ కమిషనర్ : పూజారులకు ధూప దీప నైవేద్యం కింద ప్రతినెల పదివేల రూపాయలు ప్రభుత్వం ఇస్తుంది.

నవతెలంగాణ : ఉమ్మడి జిల్లాలో ఎక్కువమంది భక్తులు వచ్చే దేవాలయాలేవి ?

సహాయ కమిషనర్ : ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఐదు జిల్లాలలో అన్ని దేవాలయాల కంటే ఎక్కువగా భద్రకాళి దేవాలయానికి ఎక్కువ మంది వస్తుంటారు. ఎక్కువ ఆదాయం భద్రకాళి దేవాలయానికి వస్తుంది.

నవతెలంగాణ : ప్రభుత్వం నుంచి ఎన్ని నిధులు వచ్చాయి.

సహాయ కమిషనర్ : ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు నిధులు విడుదల కాలేదు. ఒక భద్రకాళి దేవాలయ మాడవీధుల నిర్మాణానికి సుమారుగా రూ.30కోట్ల రూపాయలు నిధులు వచ్చాయి.ఆ నిధులతో ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి.

నవతెలంగాణ : ఎంతమంది ఈవోలు ఉన్నారు

సహాయ కమిషనర్ : ఉమ్మడి జిల్లాలో మొత్తం 15మంది ఈవోలు ఉన్నారు. ఒక్కో ఈవోకు మూడు నుండి నాలుగు దేవాలయాలు ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకుంటున్నారు.

నవతెలంగాణ : భక్తులేసిన కానుకలు పక్కదారి పడుతున్నాయా ?

సహాయ కమిషనర్ : భక్తులు వేసిన కానుకలను లెక్కించే క్రమంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాము. పోలీసులు, బ్యాంక్ సిబ్బంది, ఎండోమెంట్ సిబ్బంది పర్యవేక్షణలో భక్తులు వేసిన కానుకలను లెక్కింపు చేసి బ్యాంకులో అక్కడే జమ చేస్తాం. ఏదైనా అక్రమాలు జరిగితే చేసిన వారిపై ఎండోమెంట్ కమిషనర్‌కు తెలియజేసి కఠిన చర్యలు తీసుకుంటాం.

నవతెలంగాణ: ఎండోమెంట్ భూములను కబ్జాలు చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

సహాయ కమిషనర్ : దేవాలయ ఎండోమెంట్ భూముల్లో చాలా ఏళ్ల నుండి కొంతమంది నివాసం ఉంటున్నారు. రెవెన్యూ, పోలీస్ సహకారంతో తొలగించడానికి గోవిందరాజులగుట్ట, మట్టివాడలో ఎండోమెంట్ భూములను కబ్జాలు చేసిన వారిని తొలగించడానికి వెళితే, వారు కోర్టుకు వెళ్లారు. కోర్టులో కేసు పెండింగ్ ఉండడం వల్ల తొలగించలేకపోయాం.

నవతెలంగాణ: ఎండోమెంట్ భూములపై సర్వే పరిస్థితి ఏంటీ ?

సహాయ కమిషనర్ : ఎండోమెంట్ భూములను సర్వే చేయుటకు రెవెన్యూ అధికారుల పని ఒత్తిడితో సర్వే పూర్తి కాలేదు. పూర్తి చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

నవతెలంగాణ : పురాతన దేవాలయాల అభివద్ధి ఎలా చేయనున్నారు ?

సహాయ కమిషనర్ : ఖిలా వరంగల్‌లో ఉన్న పురాతన ఆలయాలు అభివృద్ధి చేయడానికి ఇంకా ప్రతిపాదనలు తయారు చేయలేదు. త్వరలో పురాతన దేవాలయాలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తాం.

నవతెలంగాణ : ప్రభుత్వం ఆధీనంలో లేని దేవాలయాల పరిస్థితి ఏంటీ ?

సహాయ కమిషనర్ : తమ సొంత భూములలో కొంతమంది దేవాలయాలు నిర్మించు కొని వారే కొనసాగిస్తున్నారు. స్వయంగా వారు ప్రభుత్వానికి అప్పజెప్పితే ప్రభుత్వ ఆధీనంలోకి వస్తాయి. బలవంతంగా ప్రభుత్వం తీసుకోదు.

సహాయ కమిషనర్: భక్తులకు మీరిచ్చే సలహాలు సూచనలు ఏంటీ

సహాయ కమిషనర్ : భక్తులు దేవాలయానికి వచ్చే ముందు భారతీయ సంస్కృతి పెంచి పోషించేలాఉండాలి. ప్రభుత్వం ఆధీనంలో ఉన్న దేవాలయాలను మరింత అభివృద్ధి చేసే దిశగా ముందుకు వెళ్తున్నాం. ఏదైనా పండుగలు జరుపుతున్న క్రమంలో సరిపడా మౌలిక వసతులు ఏర్పాటు చేస్తాం. ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించేలా ప్రయత్నం చేయాలి.



'నవతెలంగాణ'తో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ రామల సునీత ముఖాముఖి

తడి చెత్తను ఎరువుగా మార్చడంపై అవగాహన అవసరం

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని నాయిని, మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

తడి చెత్తను ఎరువుగా మార్చడంపై అవగాహన అవసరం అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం వరంగల్ వెంకటేశ్వర గార్డెన్‌లో బల్దియా ఆధ్వర్యంలో ఆస్కి(అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా) సహకారంతో ఏర్పాటు చేసిన "బల్క్ ఆర్గానిక్ వేస్ట్ మేనేజ్మెంట్ టెక్నాలజీ అండ్ ప్రాసెస్" కార్యక్రమానికి ఎమ్మెల్యే, మేయర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంకేతికత స్టాళ్లను ప్రారంభించి ఆయా కంపెనీలు రూపొందించిన, యంత్రాల ద్వారా ప్రదర్శించిన సాంకేతిక పద్ధతులను పరిశీలించి, వివరాలు వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ తడి చెత్తను సమర్థవంతంగా నిర్వహించడంపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలో నగర ప్రజలు అవగాహన కల్పించుకొని స్వచ్ఛ వరంగల్‌గా తీర్చిదిద్దాలని కోరారు. ముఖ్యంగా ఆసుపత్రులు, హోటల్లో, అపార్ట్మెంట్‌లలో ప్రతిరోజు వెలువడే బల్క్ ఆర్గానిక్ వ్యర్థాలను యంత్రాల ద్వారా ఎరువుగా, బయోగ్యాస్, విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రక్రియను ఈ ఎక్స్‌పోలో తెలుసుకొని వాటిని వినియోగించుకోని ఆర్థిక లాభాలు పొందాలని సూచించారు. గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరిన విధంగా వరంగల్ నగరాన్ని స్వచ్ఛ నగరం వచ్చు నగరంగా తీర్చిది ద్దంలో భాగంగా శనివారం బల్దియా ఆధ్వర్యంలో ఆస్కి సహకారంతో తడి చెత్తను ఎరువుగా మార్చడంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. నగర ప్రజల భాగస్వామ్యంతోనే తడి పొడి చెత్తను సమర్థవంతంగా నిర్వహించి ఎరువుగా మార్చుకునేందుకు బల్దియా ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించి స్వయం సహాయక సంఘాల సభ్యులను, కాలనీ అసోసియేషన్‌లను భాగస్వాములు చేస్తూ ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్ల సహకారంతో తడి చెత్త, ఆర్గానిక్ వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామన్నారు. జిడబ్ల్యు ఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేలి మాట్లాడుతూ వివిధ కంపెనీల ద్వారా తడి చెత్తను కంపోస్ట్ ప్రక్రియపై యంత్రాల ద్వారా వివరించడం జరిగిందని, అందులో అత్యున్నతమైన యంత్రాలను కొనుగోలు చేసి అమలు చేయడం జరుగుతుందన్నారు. బల్క్ ఆర్గానిక్ వ్యర్థాల నిర్వహణ ప్రక్రియ సక్రమంగా అమలు చేసి పర్యావరానికి సమాజానికి మేలు చేసే ప్రణాళికను రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీ లకు చెందిన ప్రతినిధులు బల్క్ ఆర్గానిక్ వ్యర్థాలను ఎరువుగా మార్చే క్రమం లో వారు రూపొందించిన విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, మానస రాంప్రసాద్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య బయలజిస్ట్ మాధవరెడ్డి, సెక్రటరీ విజయలక్ష్మి, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, ప్రసన్నరాణి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, అస్కీ ప్రతినిధులు రాజ్‌మోహన్, అవినాష్ ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.



అదనపు షెడ్ల నిర్మాణ పనులల్లో వేగం పెంచాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు

మల్లంపల్లి, జంగాలపల్లి మార్కెట్‌లలో అదనంగా నిర్మిస్తున్న షెడ్ల నిర్మాణ పనులల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సంబంధిత అధికా రులను ఆదేశించారు. శనివారం మల్లంపల్లి గ్రామ పంచాయితీ ఆవరణంలో ఉన్న మార్కెట్లో, జంగాలపల్లిలోని మార్కెట్‌లో అదనంగా నిర్మిస్తున్న షెడ్ల నిర్మాణ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుపై పేదవారు చిన్న చిన్న టెంట్లు వేసుకొని వ్యాపారం చేయడం వల్ల ట్రాఫిక్ అంతరాయం జరుగుతుందని, దీంతో అదనపు షెడ్ల నిర్మించనున్నట్టు తెలిపారు. వర్షపు నీరు నిలువ ఉండకుండా ఇంకుడు గుంతలు నిర్మించాలని, చుట్టూ ఫ్లెన్స్ కొట్టించాలని అధికారులను సూచించారు. ఎంబి రికార్డ్ ప్రకారమే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, నాణ్యతతో లోపం ఉంటే బిల్లులలో కోతలు విధిస్తామని హెచ్చరించారు. పనులు నిర్దిష్ట గడువులోగా జరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఏపిఓ రాజు, జేఈ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ సతీష్, పంచాయతీ సెక్రటరీ రాజు, తదితరులు పాల్గొన్నారు.



రాజకీయాలకు అతీతంగా

ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు ఏర్పాటు చేయాలి

సీపీఐ(ఎం) పస్రా గ్రామ కమిటీ అధ్యక్షుడు కడారి నాగరాజు

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాజకీయాలకు అతీతంగా గ్రామ పంచయతీలలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు నియమించాలని సీపీఐ(ఎం) పసర గ్రామ కమిటీ అధ్యక్షుడు కడారి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పసర సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో పల్లపు రాజు అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగరాజు హాజరై మాట్లాడారు. మండలంలో ఇంది రమ్మ ఇండ్ల కమిటీల విషయంలో ప్రభుత్వం చెప్పిన విధంగా రాజకీయాలకు అతీతంగా గ్రామపంచాయతీల వారిగా గ్రామసభలు జరిపి ప్రజల సమక్షంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు నిర్ణయించి గ్రామాల్లో ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి అర్హులైన వారందరికీ న్యాయం చేకూర్చే విధంగా చూడాలని ఆయన కోరారు. పసర గ్రామంలో మంచినీటి కొరతతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, గ్రామంలో ఎర్రగుంట దగ్గర ఉన్న బోరు మోటర్ చెడిపోయి రెండు నెలలు గడుస్తున్నా గ్రామ, మండలాధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పలుమార్లు గ్రామ అధికారులకు విన్నవించిన స్పందన లేకుండా పోయిందని, గ్రామ మండలాధికారులు వెంటనే స్పందించి బోరు మోటర్‌ను రిపేర్ చేసి గ్రామంలోని ప్రజలకు మంచినీటి సరఫరా చేయగలరని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) గ్రామ కమిటీ సభ్యులు మంచోజు బ్రహ్మాచారి సోమ మల్లారెడ్డి, క్యాతం సూర్యనారాయణ. గొర్ల శ్రీను, సప్పిడి ఆదిరెడ్డి, జిట్టబోయిన రమేష్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, పిట్టల అరుణ్, మంచాల కవిత, కందుల రాజేశ్వరి, శ్రీరామోజు సువర్ణ, జిట్టబోయిన అరవింద్, దేవరాజు, గట్టు కృష్ణ పాల్గొన్నారు.



పెన్షన్లు సక్రమంగా పంపిణీ చేయాలి

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సోమ మల్లారెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

ఆసరా పెన్షన్లను అధికారులు సక్రమంగా పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సోమ మల్లారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పసర సుందరయ్య నగర్‌లో ఏర్పాటైన పెన్షన్‌దారుల సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడారు. అధికారులు పెన్షన్‌దారులకు చిల్లరగా ఇచ్చే 16రూపాయలను ఇవ్వకుండా నొక్కేస్తున్నారని అన్నారు. ఎన్నోసార్లు ఉన్నత అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోయిందని,పలువురు ప్రజా పతినిధులు మండల సర్వసభ్య సమావేశాల్లో దృష్టికి తీసుకువచ్చినా పరిష్కరించే వారి కరువయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. చిల్లర తెచ్చుకుంటేనే 16రూపాయలు ఇస్తామని లేకపోతే ఇవ్వమని చెబుతున్నారని అన్నారు. గతంలో చనిపోయిన వారి పెన్షన్లు కాజేసిన అధికారులపై ఫిర్యాదు చేసినా సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు.

నవతెలంగాణ 2
నమ్మిన తెలుగు దినపత్రిక
హనుమకొండ
ఆదివారం | అక్టోబర్ 20, 2024 | www.navatelangana.com

మహిళలు ఆర్థిక, రాజకీయరంగాల్లో ఎదగాలి

- జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ నాగపద్మజ

నవతెలంగాణ-హసన్‌పర్తి

మహిళలు ఆర్థిక, రాజకీయరంగాల్లో ఎదగాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ నాగపద్మజ అన్నారు. శనివారం హసన్ పర్తి మండల కేంద్రంలోని సంస్కృతి విహార్‌లో కాకతీయ జిల్లా మహిళాసమాఖ్య 9వ వార్షికోత్సవ మహాసభ జరిగింది. జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రజిత అధ్యక్షత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ నాగపద్మజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ప్రతీ మహిళా ఆర్థిక పరిపుష్టిని సాధించాలన్నారు. ప్రతి మహిళా వ్యాపారరంగంలో రాణించాలని కోరారు. వృత్తిలో నైపుణ్యత కనబర్చిన సిబ్బందికి డిఆర్‌డిఓ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా సమాఖ్య కార్యదర్శి స్పందన, కోశాధికారి రమ్య, ఓరుగల్లు మహా సమాఖ్య అధ్యక్షులు అరుణ,అదనపు డిఆర్‌డిఓ సుధీర్‌కుమార్, డీపీఎంలు మూల అనిల్ కుమార్, మర్రి దాసు, జన్ను ప్రకాష్, శ్రీకాంత్, మండలాల ఏపీఎంలు, ఎంఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్ కళాశాలల క్రీడాపోటీలు ప్రారంభం

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాలలో మూడు రోజులపాటు నిర్వహించనున్న 2024 -25 విద్యా సంవత్సరం రెండవదఫా అంతర్ కళాశాలల బాలుర క్రీడాపోటీలను కేయూ రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలు కూడా అవసరమని, క్రీడలపట్ల విద్యార్థి దశ నుండేఆసక్తి పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేయూ క్రీడా విభాగం సంచాలకు ఆచార్య వెంకయ్య, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్, ఖోఖో క్రీడాకారుడు రాజేందర్,డాక్టర్ శ్రీలత, డాక్టర్ నహీదాపర్వీన్ కళాశాల, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న గంజాయి స్వాధీనం

నవతెలంగాణ-ఆత్మకూరు



అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకొని నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించిన సంఘటన శనివారం మండలంలోని గూడెప్పాడ్ సెంటర్ వద్ద చోటుచేసుకుంది. సీఐ ఆర్.సంతోష్ కథనం ప్రకారం మండలంలోని గూడెప్పాడు సెంటర్లో వాహనాలు తనిఖీ చేస్తుండగా ములుగు నుండి హనుమకొండ వైపు వెళుతున్న వాహనంలో శుద్ధి చేసిన 3కిలోల ఎండు గంజాయిని టవేరా వాహనంలో తరలిస్తుండగా గూడెప్పాడు వద్ద పోలీసులను చూసి తప్పించుకునే ప్రయత్నంలో వాహనాన్ని అదుపులోనికి తీసుకొని అందులో గంజాయి తరలిస్తున్న మహబూబాబాద్ జిల్లాకు గార్ల బయ్యారం కు చెందిన మందనపు సుభాష్ (33) అదుపులోకి తీసుకొని రూ.75 వేల విలువగల మూడు కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు సిఐ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్సై పరమేశ్వర్ కానిస్టేబుల్స్ రమేష్,కర్ణ సాగర్, శ్రీనివాస్, హోంగార్డు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ పత్తి కొనుగోలు చేపట్టాలి

నవతెలంగాణ-నడికూడ

రాష్ట్రంలో సీసీఐ వెంటనే కొనుగోలు కేంద్రాలు తెరవాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు డిమాండ్ చేశారు. వానకాలంలో రైతులు పండించిన పత్తి పంట చేతికి వచ్చినా అమ్మకానికి సీసీఐ కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు, దళారులకు తక్కువ రేటుకు అమ్మి నష్టపోతున్నారన్నారు. స్వామినాథ్ కమిషన్ సిఫారస్ మేరకు పత్తికి 12వేల మద్దతు ధర ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ రూ.470లు బోనస్ ఇవ్వాలని పత్తికి 18 వరకు తేమ ఉన్న కొనుగోలు చేయాలని రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

నాటు సారా రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ నిషేధిత నాటుసారా రవాణా చేస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని శాయంపేట, ప్రగతిసింగారం, వసంతాపూర్ గ్రామాల్లో శనివారం పెట్రోలింగ్ చేసి గంగిరేణి గూడెం గ్రామానికి చేరుకోగా, బానోతు రమేష్ ఇంటి వద్ద నాటుసారా తయారు చేసి, విక్రయించడానికి వెళున్నాడని పక్కా సమాచారం మేరకు అక్కడికి వెళ్ళగా పోలీసుల రాకను గమనించి గుడుంబా ప్యాకెట్లను వదిలేసి పారిపోతుండగా వెంబడించి పట్టుకున్నట్లు తెలిపారు. 15 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని సీజ్ చేసి, రమేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు.

పద్మ బ్రాహ్మణులకు ఉచిత వైద్య సేవలందించాలి

నవతెలంగాణ-శాయంపేట

నిరుపేద పద్మ బ్రాహ్మణ కుటుంబాలకు ప్రభుత్వం కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు అందించాలని పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు మలిపెద్ది కృష్ణశాస్త్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాయంపేటకు చెందిన ఆ సంఘం కోశాధికారి మార్త వేణుగోపాల్ సతీమణి జ్యోతి డెంగ్యూబారినపడి కోలుకోగా, శనివారం భారతిచారిటబుల్ ట్రస్ట్, పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం పాలకవర్గం సందర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆమెకు నగదు ఆర్థిక సహాయం, పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, సంఘం సభ్యులు మార్త రాజకుమార్, పల్నాటి జలంధర్, చిందం కరుణాకర్, మామిడి సురేష్, శివ సాయి పాల్గొన్నారు.

పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేయాలని ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఉపేందర్‌రెడ్డి, శ్రీలతరెడ్డిలు అన్నారు. అమ్మ ఆదర్శ కార్యక్రమంలో భాగంగా ప్రతీనెల మూడో శనివారం ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం శనివారం హనుమకొండలోని శాయంపేట ప్రభుత్వ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వారు హాజరై తల్లిదండ్రులతో విద్యాపరమైన విషయాలను చర్చించారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం గాదారి ఉప్పలయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టీ షర్ట్స్ బహుకరించిన హెచ్‌ఎం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



కడిపికొండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు హెచ్‌ఎం కొండ్ర మంజుల టీ షర్ట్‌లను బహుకరించారు. ప్రతినెల మూడవ శనివారం నిర్వహించబడుతున్న తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశంలో హెచ్‌ఎం మంజుల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చుంచుకాల లింగారావు, తల్లిదండ్రులు గబ్బెట రాధిక,ఎండి సర్వర్ పాషా, దొగ్గల శ్రీనివాస్, అయేషా బేగం, కొమ్మాల, బి.లలిత, బండారి అరుణ్, అఖిల్ గౌతమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మండల విద్యాధికారి బి.మనోజ్ కు మార్, హైస్కూల్ ఉపాధ్యాయులు, ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా ర్థుల తల్లిదండ్రులు మంజులను అభినందించారు.

ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులుగా బిక్షపతి

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులుగా హసన్‌పర్తి మండలకేంద్రానికి చెందిన దికొండ బిక్షపతి నియమితుల య్యారు. ఈ మేరకు ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ శనివారం బిక్షపతికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఐక్యతకు తన వంతు సహకారాలు అందిస్తానని,తన నియమకాని సహకరించిన జిల్లా అధ్యక్షులు భాష బోయిన రవీందర్ యాదవ్, వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు చిలువేరు రమేష్, ఉద్యమకారులు అందరికీ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

రికార్డులను సక్రమంగా నిర్వహించాలి : ఏసీపీ కిశోర్‌కుమార్

నవతెలంగాణ-దామెర



దామెర పోలీస్‌స్టేషన్‌కు పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో స్టేషన్‌కు వచ్చిన ఏసీపీకి స్టేషన్ అధికారులు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం సన్నిహిత కేంద్రంలో ఫిర్యాదుల స్థితిగతులను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ కిషోర్ కుమార్ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చేబాధితులకు న్యాయం చేయాలన్నారు. ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ సీఐ రంజిత్ కుమార్, ఎస్సై కొంక అశోక్, ఏఎస్ఐ లు రమేష్, యాకయ్య సిబ్బంది పాల్గొన్నారు.

హస్తం అభివృద్ధి హోరుతో కారు నాయకుల బేజారు : నాయిని

నాడు నెహ్రూ, నేడు రేవంత్ హయాంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు మహర్దశ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



అద్భుత ఫలితాల మార్పులు జరగాలన్నా, అభివృద్ధి కొనసాగాలన్నా కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. నాడు నెహ్రూ హయాంలో నేడు రేవంత్ హయాంలో పాలిటెక్నిక్ కాలేజీకి మహర్దశ మూసి పునర్జీవన పక్రియలో ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంది. శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హస్తం అభివృద్ధి హోరులో కారునాయకులు బేజారు అవుతున్నారన్నారు. రూ.28కోట్ల నిధులతో హనుమకొండ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం కొరకు జివో అందజేయడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కలకు జిల్లా ప్రజలు, విద్యార్థుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎందరో మహానుభావులు, మేధావులకు విద్యావేదికైన పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణం నాడు నెహ్రూ ఆధ్వర్యంలో... నేడుమళ్ళీ నాచేతుల మీదుగా అమలు చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత ప్రభుత్వం దృష్టికి మొదటగా తీసుకుని వెళ్లానన్నారు. ప్రజా ప్రభుత్వం గారడి ప్రభుత్వం కాదని ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నిరూపిస్తుందని మరోమారు నిరూపించుకున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనతికాలంలోనే పశ్చిమ నియోజకవర్గంలో ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చే దిశగా వెళ్తున్నామని రానున్న అతికొద్ది రోజుల్లో కొత్త వరంగల్ చూడబోతున్నామని పేర్కొన్నారు.

కేటీఆర్‌కి పిచ్చిపట్టి, అధికారం లేకపోయే సరికి ఆగం ఆగం అయితున్నాడు. మూసికితీసి పునర్జీవం చేద్దామని ప్రభుత్వం చూస్తుంటే ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. పదేళ్ల మీ అవినీతి పాలనలో ఏర్పాటు చేసుకున్న ఫామ్‌హౌస్‌లు, బంగ్లాలు కూలిపోతాయనే మూసినది ప్రక్షాళన పునర్జీవన ప్రక్రియకు అడ్డుపడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కోసం పాటు పడుతుంటే యూట్యూబ్ ఛానెల్స్‌లతో ప్రతిపక్షాలు పబ్బం గడుపుతున్నాయని ఎద్దేవా చేశారు. అభివద్ధి పనులు మేం చేస్తూ వెళ్తున్న క్రమంలో బిజెపి,బిఆర్ఎస్ మాదంటే మాదని కొట్టుకు చస్తున్నాయన్నారు. గత పదేళ్ల కేంద్రం, రాష్ట్రంలో మీరే ఉన్నారు కదా ? అప్పుడేం చేశారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఈ సందర్భంగా హనుమకొండ పాలిటెక్నిక్ కాలేజీ యాజమాన్యం, పూర్వ విద్యార్థులు ఎమ్మెల్యే ప్రత్యేకంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీమాన్, మామిండ్లరాజు, తోట వెంకన్న, తెలంగాణ మలిదశ ఉద్యమకారురాలు రహీమున్నీసాబేగం, భట్టి శ్రీనివాస్, ఈవీ శ్రీనివాస్, వీసం సురేందర్ రెడ్డి, వీరమల్ల రంజిత్‌రెడ్డి,మారుపాటి వంశిరెడ్డి, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యల పట్ల అశ్రద్ధ వద్దు : సీపీ అంబర్‌కిషోర్‌ఝా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా





నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఎదురయ్యే ఆరోగ్య సమస్యల పట్ల అశ్రద్ధ వహించద్దని వరంగల్ పోలీస్‌కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా సూచించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్‌సిబ్బంది,హోంగార్డు సిబ్బందితోపాటు వారి కుటుంబ సభ్యులు, విశ్రాంతి పోలీస్ ఉద్యోగులు, పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులకోసం ప్రత్యేక ఉచిత మెగావైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. భీమారంలోని శుభం కళ్యాణ వేదికలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. హనుమకొండ హంటర్ రోడ్డులోని మెడికవర్ హస్పటల్స్, శరత్ మాక్స్‌విజన్ ఐ హాస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటు ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపులో జనరల్ ఫిజిషియన్, కార్డియాలజీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్, న్యూరాలజీ, పల్మనాలనీ, మెడికల్ గ్యాస్ట్రో, కంటి విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పోలీస్ సిబ్బందితోపాటు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. అవరమైన సిబ్బంది డాక్టర్ల సూచన మేరకు షుగర్, ఈసిజీ, 2డిఎకో, సిఎఫ్‌టి పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వరంగల్ పోలీస్ కమిషనర్‌సైతం కంటి పరీక్షలను నిర్వహించుకున్నారు. ఈ శిబిరానికి వచ్చిన పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను పోలీస్ కమిషనర్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించుకున్న పోలీస్‌సిబ్బంది కేవలం పరీక్షలతో సరిపెట్టుకోకుండా డాక్టర్లు సూచించిన సలహాలను పాటిస్తూ సమయానికి మందులను తీసుకుంటూ సిబ్బంది ఆరోగ్యంగా వుండాలని, ముఖ్యంగా సిబ్బందికి విధి నిర్వహణలో ఎన్ని వత్తిళ్ళు వున్న ఆరోగ్యంకోసం నిరంతరం వ్యాయామం, యోగ చేయడంతోపాటు దైనందిన ఆహారపు అలవాట్లలో మార్పు అవసరమని. పోలీస్‌సిబ్బంది ఆరోగ్యంగా వుంటే శాంతి భద్రతలు పరిరక్షణతో పాటు, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించగలమన్నారు. సిబ్బంది ఆరోగ్యాలను పరిరక్షించాల్సిన బాధ్యత తన వుందని, ఈ వైద్యశిబిరంలో సహకరించిన మెడికవర్, మాక్సీ విజన్ హస్పటల్స్ యాజమాన్యం,వైద్యులు, సిబ్బందికి పోలీస్‌కమిషనర్ అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో వెస్ట్‌జోన్ డీసీపీ రవీందర్, అదనపు డీసీపీలు రవి, సంజీవ్,సురేష్‌కుమార్, ఏసీపీలు, ఆర్‌ఐలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్‌ఎస్‌ఐలు ఎస్‌ఐలు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



- చెత్తసేకరణ వాహనాలు మరమ్మతు చేయాలి
- ప్రతీనెలా కార్మికులకు వేతనాలు ఇవ్వాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి టి.ఉప్పలయ్య

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బాలసముద్రం మున్సిపల్ డంపింగ్‌యార్డ్‌లో కార్మికులు సమస్యలతో సతమతమవుతుంటే అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని సీఐటీయూ మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు బరుపట్ల మహేష్, టీ.ఉప్పలయ్య విమర్శించారు. శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో బాలసముద్రంలోని డంపింగ్‌యార్డ్‌ను సందర్శించి స్వచ్ఛ ఆటోకార్మికులు, ఇంజనీరింగ్‌సెక్షన్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై డీఈ శివానంద్‌లను అడిగి అధ్యయనం చేశారు. స్వచ్ఛకార్మికులు, ప్రభుత్వ ఆటో కార్మికులు వరంగల్, హనుమకొండ నగరాల్లో ఇంటింటాచెత్త సేకరించి బాలసముద్రంలోని డంపింగ్‌యార్డులో టిప్పర్లలో డంపు చేస్తారు. కార్మికులు తీసుకొచ్చే ఆటోలను డంపు చేయడానికి ఒక్కొక్క ఆటో కనీసం 2 గంటల నుండి 4 గంటల వరకు నిరీక్షించాల్సి వస్తుందని ఒక ట్రిప్పుకు 4గంటలు సమయం పడుతుండగా రోజుకి 3ట్రిప్పులు చెత్త సేకరించాలని కమిషనర్, అధికారుల నిర్ణయించారని కార్మికులు వివరించారు. నగరంలో చెత్త సేకరించుకుని రావడానికి 1 గంట నుండి 2 గంటలు పడుతుందని, 4గంటలు వెయిటింగ్, ఒక్కటిప్పు తరలించడానికి 6 గంటలు పడుతుందని సీఐటీ యూ నాయకులతో కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ఫీల్డ్‌మీద వార్డులో సానిటరీ ఇన్స్పెక్టర్లు మీరు ఇంతసేపు ఎక్కడికి వెళ్లారని వేధిస్తున్నారని తమ గోడును విన్నవించుకున్నారు. వాహనాలు మరమ్మతుకు గురైతే చిన్నపనికైనా రెండు నుండి మూడునెలలు పడుతుందని వివరించారు.

ఈ సమస్యలన్నీ అధ్యయనం చేసిన తర్వాత సీఐటీయూ ప్రతినిధి బృందం మాట్లాడుతూ డంపింగ్‌యార్డులో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, చెత్తసేకరణ టిప్పర్లను పెంచాలని, ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులకు పది నెలల జీతాలు వెంటనే ఇవ్వాలని, స్వచ్ఛ, ప్రభుత్వ ఆటో కార్మికులపై వేధింపులు ఆపాలని, వెంటనే యూనియన్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే వచ్చే మంగళవారం నాడు చెత్త సేకరణ నిలిపివేసి బాలసముద్రం డంపింగ్ యార్డ్ వద్ద పెద్దఎత్తున ధర్నా నిర్వహించాల్సి వస్తుందని తీవ్రంగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బొరుపట్ల మహేష్, యాస బాబు, సురేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆవిష్కరణ అర్థవంతమైన మార్పును తెస్తుంది : అశోక్‌రెడ్డి

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఆవిష్కరణ అర్థవంతమైన మార్పును తెస్తుందని కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి అన్నారు. వరంగల్ కిట్స్ లో ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐయస్‌టిఈ) వరంగల్ కిట్స్ స్టూడెంట్ విద్యార్థి చాప్టర్, టెక్నికల్ క్లబ్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్)తో పాటుగా 10 విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన రెండు రోజుల జాతీయ స్థాయి విద్యార్థి సాంకేతిక సింపోజియంరీసెర్చ్-24 శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ సరిహద్దులు దాటిన ఆవిష్కరణ అనే ఇతివత్తానికి సంబంధించి రీసర్చ్-24ను ఉత్తమ రీతిలో నిర్వహించామన్నారు. ఇన్నోవేషన్ ప్రపంచంలో అర్థవంతమైన మార్పును నడిపిస్తోంది అని తెలిపారు. రీసర్చ్ ఫెస్ట్ సందర్భంగా పేపర్ ప్రెజెంటేషన్‌లు అన్నిశాఖలకు సాధారణ కార్యకలాపం గా కనిపిస్తుందని అంతేకాకుండా ప్రాజెక్ట్ ఎక్స్ పో, ఇన్నోవిజన్, ట్రెజర్ హంట్, 70 పైచిలుకు సాంకేతిక కార్యక్రమాలను నిర్వహించామని ఆయన తెలిపారు. పరిశ్రమకు సిద్ధంగాఉన్న ఇంజనీర్లగా తయారు కావడానికి, అంతే కాకుండా అధిక సిటీసి ఉపాధిని సాధించడానికి విద్యార్థులు ఆవిష్కరణ, ఇంక్యుబేషన్, రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఐ2ఆర్‌ఈ) సంస్కృతి పట్ల మక్కువ కలిగి ఉండాలని, నిరంతర సాధన చేయాలి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్‌లందరూ, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, డీన్ స్టూడెంట్ ఎఫైర్స్, ప్రోగ్రాం కన్వీనర్ ప్రొఫెసర్ ఎం.శ్రీలత, అసోసియేట్ డీన్, ప్రోగ్రామ్ కో-కన్వీనర్,అసోసియేట్ ప్రొఫెసర్ ఎం.నరసింహారావు పాల్గొన్నారు.

'గురితప్పని విలుకాడు' పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కాకతీయ విశ్వవిద్యాలయం, జర్నలిజం విభాగాధిపతి, డాక్టర్ సంగని మల్లేశ్వర్ రచించిన 'గురితప్పని విలుకాడు' అనే పుస్తకాన్ని ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మేడిపల్లి సత్యం, ఎమ్మెల్సీ దండే విఠల్ పలువురు గ్రంథాలయ చైర్మన్లతో కలిసి ఆవిష్కరించా రు. అనంతరం పుస్తకం రచించిన రచయిత ప్రొఫెసర్ సంగాని మల్లేశ్వర్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

అందరి సహకరంతో యూనివర్శిటీ అభివృద్ధి

- కేయూ నూతన వైస్‌ఛాన్స్‌లర్ ప్రతాప్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అందరి సహకారంతో విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేద్దామని కాకతీయ విశ్వవిద్యాలయ నూతన వైస్‌ఛాన్స్‌లర్ ఆచార్య కర్నాటి ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి పుష్పగుచ్ఛంతో వీసీ ప్రతాప్ రెడ్డికి స్వాగతం పలకగా నూతన వైస్‌ఛాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించారు. పాలక మండలి సభ్యులు డాక్టర్ బి.రమ, డాక్టర్ సుదర్శన్, డాక్టర్ సుకుమారి, డాక్టర్ ఎం.నవీన్, డాక్టర్ చిర్రారాజు, పుల్లూరి సుధాకర్ తో పాటు, పలువురు డీన్‌లు, ప్రిన్సిపాల్‌లు, విభాగఅధిపతులు, అసోసియేషన్స్ బాధ్యులు, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

వీసీని కలిసిన ఆకుట్ బాధ్యులు

కాకతీయ యూనివర్సిటీ వీసీగా ఉస్మానియా యూనివర్శిటీ జువాలజీ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ కే.ప్రతాప్‌రెడ్డి నియామకం అయిన సందర్భంగా వీసీ ఛాంబర్‌లో అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యునివర్సిటీ జనరల్ సెక్రటరీ డాక్టర్ మామిడాల ఇస్తారి ఆధ్వర్యంలో బాధ్యులు డాక్టర్ రమేష్‌కుమార్, ప్రొఫెసర్ మోలుగురి శ్రీనివాస్‌లు వీసీని శాలువాతో సత్కరించారు.

కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు...

కాకతీయ విశ్వవిద్యాలయం నూతన వైస్‌ఛాన్సలర్‌గా శనివారం పదవి బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ డాక్టర్ కే.ప్రతాప్‌రెడ్డిని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్‌రెడ్డి, నాయకులు చల్ల అమరేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, కుమార్‌లు మర్యాదగా పూర్వకంగా కలిసి పూలబొకే అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఇందిరమ్మ కమిటీల్లో పారదర్శకత పాటించాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఇందిరమ్మ కమిటీ నియామకాల్లో పారదర్శకత పాటించాలని కోరుతూ బీఆర్‌ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్‌కు శనివారం మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ 66వ డివిజన్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్, చంద్రమోహన్ చాతల్ల వేణుగోపాల్, నద్దునూరి నాగరాజు, జెట్టి రాజేందర్, శరత్, భగవాన్ రెడ్డి, గోపి, గణేష్, దేవేందర్, రఘు, రాజేష్, రవి, ప్రశాంత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌పై ఆరోపణలు మానుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివద్ధి జరిగిందని, కాంగ్రెస్ నాయకులు బిఆర్‌ఎస్ నాయకులపై చేస్తున్న ఆరోపణలు మానుకోవాలని మాజీ సర్పంచ్ అరికిళ్ళ ప్రసాద్, మాజీ ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ దళితులకు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేసిన ఎన్నికల కోడ్ తో నిలిచిపోయాయని, వాటిని అందిస్తూ మేము ఇస్తున్నామని చెప్పుకోవడం కాంగ్రెస్ నాయకులు దళితులను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మారపల్లి మోహన్, కొమ్ముల శివ, కరణ్ బాబు, వెంకట్, భాస్కర్ పాల్గొన్నారు.

మంత్రి సురేఖకు చైర్మన్ జంగా ఆహ్వానం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, సుజాత దంపతులు శనివారం అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖని హైదరాబాద్ జూబ్లిహిల్స్ లోని వారి నివాసంలో కలిసి తమ కూతురు వివాహానికి హాజరుకావాలని ఆహ్వానించి వివాహ ఆహ్వానపత్రికను అందించారు. నవంబర్ 3న హన్మకొండ జిల్లా మడికొండలోని సత్యసాయి గార్డెన్స్‌లో జరగనున్న తమ కూతురు వివాహానికి హాజరై, వధూవరులను ఆశీర్వదించాలని కోరారు.

సోమిడిలో విజిలెన్స్ అవగాహన సదస్సు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ పిలుపు మేరకు కాజీపేట ఎఫ్‌సీఐ ఆధ్వర్యంలో శనివారం సోమిడిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విజిలెన్స్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్, యాంటీ కరప్షన్ అనేఅంశం మీద అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్‌సీఐ మేనేజర్ కె.రాజేంద్రప్రసాద్, మోహన్‌కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు అవినీతి నిర్మూలన అంశంపై అవగాహన కల్పించామన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సీఐ ఉద్యోగులు దిండిగాల అనిల్, జగదీష్, ఐతరాజు, హరికిషన్, కార్తీక్, శంకర్, ఉమేష్, శుద్దోదన్, పాఠశాల హెడ్ మాస్టర్ శోభ, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైల్వే బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలి

సీపీఐ(ఎం) మండల ఇన్చార్జి కార్యదర్శి ఓ.సాంబయ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



కాజీపేట ఫాతిమా నగర్ రైల్వే బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) కాజీపేట మండల ఇన్చార్జి కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య డిమాండ్ చేశారు. శనివారం కాజీపేట సెంటర్లో సీపీఐ(ఎం) కాజీపేట మండల కమిటీ సమావేశం మండల కమిటీ సభ్యులు జంపాల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సాంబయ్య మాట్లాడుతూ కాజీపేట ఫాతిమానగర్ జాతీయరహదారి రైల్వే బ్రిడ్జిను వెంటనే పూర్తి చేయాలన్నారు. నేషనల్ హైవే రాష్ట్ర రాజధాని హైదరాబాదును కలుపుతూ నిత్యం అనేక వాహనాలు ఈ బ్రిడ్జి గుండా ప్రయాణిస్తుంటాయని, అనేక సంవత్సరాలుగా బ్రిడ్జి కోసం ఎదురుచూసిన ఈ ప్రాంత వాసులకు, ప్రయాణికులకు సంతోషం కలిగేలా బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించినా ఏళ్ళ గడుస్తున్నా నేటికీ ఆ బ్రిడ్జి పూర్తి కావడం లేదన్నారు.ముఖ్యంగా అత్యవసరంగా అంబులెన్స్ లో వెళ్లే రోగులు అందులో చిక్కుకొని టైంకు వైద్యం అందక ప్రాణాపాయస్థితికి చేరుకుంటున్నారని, గర్భిణీలు విధాలుగా బాధలు పడుతున్నారని అన్నారు. బ్రిడ్జినిర్మాణం మొదలుపెట్టి పూర్తి కాకుండానే దాన్ని ఆపివేయడం అర్థం లేని పని అని గత ప్రభుత్వంలో మంజూరైన బ్రిడ్జికి నిధులు రాలేదనే సాకుతో కాంట్రాక్టర్ నిర్లక్ష్యపూరితంగా దాన్ని మధ్యలోనే వదిలివేశారన్నారు. నేటి ప్రభుత్వం బ్రిడ్జికి నిధులు విడుదల చేసి వెంటనే బ్రిడ్జి పనులు పూర్తి అయ్యే చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్టర్కు ఆదేశాలు ఇవ్వాలని లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు సంటి రవి, బి.ఇందిరా, ఎండి.అలీ తదితరులు పాల్గొన్నారు.

100ఫీట్ల రోడ్డు ఏర్పాటుకు విద్యుత్తు శాఖ అధికారుల సర్వే

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని ప్రధాన రహదారి గాంధీనగర్ నుండి బుద్ధారం వరకు 100 ఫీట్ల రోడ్డు ఏర్పాటుకు శనివారం విద్యుత్ శాఖ అధికారులు సర్వే చేశారు. ముందుగా రోడ్డుకు ఇరు వైపులా ఉన్న విద్యుత్ స్తంభాలను తీసేసి 100 ఫీట్ల ప్రాంతంలో కొత్తగా లైన్ వేసేందుకు విద్యుత్ శాఖ అధికారులు సర్వే చేశారు. ఆ రిపోర్టును ఉన్నత శాఖ అధికారులకు పంపించారు. ప్రస్తుతం విద్యుత్తు స్తంభాలు రోడ్డుకు దగ్గరగా ఉండడంతో ముందుగా విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేసి కొత్త లైన్లు వేసేందుకు సర్వే చేపట్టారు. మరో నెల రోజుల్లో గణపురం మండల కేంద్రానికి 100ఫీట్ల రోడ్డు వచ్చి సెంట్రల్ లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేసేందుకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తీవ్రంగా కృషి చేస్తున్నారు. త్వరలో ఈ పనులు ప్రారంభించనున్నట్లు తెలిసింది. బుద్ధారం గ్రామంలో రోడ్డు వెడల్పు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. గణపురం మండల కేంద్రంలో 100 ఫీట్ల రోడ్డు, సెంటర్ లైటింగ్, డ్రైనేజీలు నిర్మించేందుకు నిధులు కూడా మంజూరు అయినట్లు తెలిపారు. నెల రోజుల్లో పనులు ప్రారంభించనున్నట్లు తెలిసింది.

రెస్క్యూ టీంను అభినందించిన జీఎం

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



ఈ నెల 16, 17న ఆర్జీ-2లో జరిగిన జోనల్ మైన్స్ రెస్క్యూ స్టేషన్ పోటీలలో పాల్గొని రెండో స్థానం కైవసం చేసుకున్న భూపాలపల్లి రెస్క్యూ టీమ్‌ని, రెస్క్యూ ఇన్చార్జ్ రవీందర్‌ని శనివారం భూపాలపల్లి ఏరియా జీఎం హబీబ్ హుస్సేన్ తన కార్యాలయంలో అభినందించారు. ఈ పోటీలలో జట్టు కెప్టెన్‌గా కే. పూర్ణచందర్, ఎన్. భాను ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్, మురళి , వైస్ కెప్టెన్ ప్రేమ్ చంద్ పాల్గొన్నారు. పూర్ణచందర్ కేటీకే-1 ఇంక్లైన్ అసిస్టెంట్ మేనేజర్ ద్వితీయ ఉత్తమ కెప్టెన్‌గా ఎంపికయ్యారు. డిసెంబర్ 10నుంచి 15తేదీలలో ధన్బాద్‌లో జరిగే ఆలిండియా మైన్స్ రెస్క్యూ కాంపిటీషన్‌కు పూర్ణచందర్, భానుప్రసాద్, మురళి, శ్రీనివాసరెడ్డిలో ఎంపికయ్యారు. ఆలిండియా మైన్స్ రెస్క్యూ కాంపిటీషన్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి సింగరేణి పథకాన్ని ఎగురవేయాలని జీయంతో పాటు పర్సనల్ మేనేజర్ మారుతి ఆకాంక్షించారు.

పేదలకు న్యాయం జరిగేలా కృషి చేయాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో పేదలకు న్యాయం జరిగేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయ కులను కోరారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో భూపా లపల్లి జిల్లాలోని అన్ని మండలాల ఎస్సీ సెల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేయబోయే ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, పెన్షన్లు, తదితర సంక్షేమ పథకాల్లో పేదలకు, పేద దళితులకు, ప్రజలకు న్యాయం జరిగేలా మనం కృషి చేయాలని తీర్మానించారు. సమావేశం అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును మర్యాదపూర్వకంగా కలిసి వారిని దళిత కాంగ్రెస్ పార్టీ 11మండలాల అధ్యక్షుల ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ సేవలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-మల్హర్‌రావు



తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తాటిచెర్ల బ్రాంచ్ ఆధ్వర్యంలో పెద్దతూండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ఎంవి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత వారు బ్యాంకు పథకాలపై బ్యాంక్ స్కీమ్స్ పై మ్యాజిక్ షో ద్వారా తెలిపారు. ముఖ్యంగా సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి భీమా యోజన అటల్ పెన్షన్ యోజన, ఎన్పీఎస్ వాత్సల్య చిన్నపిల్లల కోసం కొత్త స్కీమ్,రిటైర్మెంట్ స్కీమ్ గురించి స్కూల్ విద్యార్థులకు వివరించారు. స్కూల్ హెడ్మాస్టర్ బ్యాంకు మేనేజర్ సాయిసార్, అమీర్ కళాజాత బృందం సభ్యులు, విజయ్ విజేషన్ రియాజ్ డప్పు కళాకారులు విద్యార్థులు పాల్గొన్నారు.

శివాజీ విగ్రహ ఏర్పాటుకు స్థలం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-టేకుమట్ల



మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు కోసం కొలుగూరి రమేష్ ఆధ్వర్యంలో టేకుమట్ల నుండి మొగుళ్లపల్లికి వెళ్లే రోడ్డు పనులు వేగంగా జరుగుతుండడంతో రహదారి కూడలి వద్ద గ్రామస్తులు శివాజీ చిత్రపటానికి కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు. గ్రామ స్తులు స్థలం కేటా యించాలని అధికారులను కోరారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ శివాజీ తన సామ్రాజ్యంలో అన్ని కులమతాలను సమానంగా చూసేవారని, గుళ్లు, మసీదులు కట్టించారని, ప్రతి స్త్రీని తల్లిలాగే భావించే గొప్ప భావోద్వేగాలున్న వ్యక్తి ఛత్రపతి శివాజీ అని కొనియాడారు. టేకుమట్ల నుండి మొగుళ్లపల్లి వెళ్లే మలుపు వద్ద విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని గ్రామస్తులు అధికారులను కోరారు.

పేరుకుపోయిన పారిశుధ్యం

పట్టించుకోని గ్రామపంచాయతీ

నవతెలంగాణ-మహదేవపూర్



మండలంలోని కాళేశ్వరం కొత్తగూడెం కాలనీలో పారిశుధ్యం పేరుకు పోయిందని, పట్టించుకోవాల్సిన గ్రామ పంచా యతీ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తు డంపై గ్రామస్తులతో పాటు, కాళేశ్వరం వచ్చే సంద ర్శకులు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ కార్యదర్శి గానీ, సంబంధిత అధికారులు వెంటనే ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి వాడలోను పరిశుభ్రత పాటించాలని ఆ కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ములకు తీవ్ర గాయాలు

నవతెలంగాణ-మహదేవపూర్



స్తంభంపల్లి పిపి గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు రంజిత్‌ప్రవీణ్ పని నిమిత్తం ములుగు వెళ్లి స్వ గ్రామానికి వెళ్తున్న క్రమంలో మోటార్ బైక్ ఆక్సిడెంట్‌లో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. అక్కడికి చేరుకున్న స్థానికులు వారు 108కి ఫోన్ చేసి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. గాయాలపాలైన వారు నిరుపేద కుటుంబానికి చెందినవారు కాగా వారిని దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని కోరారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

డీఎస్పీ సంపత్‌రావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సిసి కెమెరాలను ప్రతి ఒక్కరు ఏర్పాటు చేసుకొని నేరాల నియంత్రణకు పాటు పడాలని భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్‌రావు ప్రజలకు సూచించారు. శనివారం కిరాణా వర్తక సంఘం నాయకులు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకై లక్ష 116రూపాయలను ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రామచంద్రం అందించారు. ఈ సందర్భంగా డిఎస్పి సంపత్‌రావు మాట్లాడుతూ...పట్టణ ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటుకై ముందుకు వచ్చి తమవంతుగా సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు సుధాకర్, రమేష్, వర్తక సంఘం నాయకులు పాల్గొన్నారు.

పట్టాలు ఇప్పించండి మహాప్రభో

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు ఇప్పించాలని భాస్కర్‌గడ్డ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల బాధితులు అధికారులను ప్రభుత్వాన్ని వేడుకున్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భాస్కర్‌గడ్డలో నిర్మించిన 392 డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల బాధితులు భాస్కర్ గడ్డ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాటాడుతూ.. గత ప్రభుత్వం తమకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేసిందని, గత ఆరు నెలలుగా అధికారులు పాలకవర్గం నాయకులు చుట్టూ తిరుగుతూ పట్టాలు ఇవ్వాలని కలెక్టర్, ఎమ్మెల్యేలకు పలుమార్లు విన్నవించామని సమస్య పరిష్కారం కాకపోవడంతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ ఎమ్మెల్యే చొరవ తీసుకొని పట్టాలు ఇప్పించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

టూరిజం హబ్‌గా భూపాలపల్లి నియోజకవర్గం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-రేగొండ

భూపాలపల్లి నియోజకవర్గాన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం మండలంలోని పాండవుల గుట్టలను, శ్రీ కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని టూరిజం శాఖ అధికారులతో కలిసి ఆయన సందర్శించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నియోజకవర్గంలోని పర్యాటక ప్రాంతాలు, దేవాలయాల గురించి టూరిజం శాఖ అధికారులకు వివరించారు. పాండవుల గుట్ట చరిత్రను టూరిజం శాఖ అధికారులకు వివరించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ప్రాంతాన్ని సందర్శించారని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి పది కోట్ల రూపాయలు ఇవ్వాలని కోరగా టూరిజం శాఖ నుండి ఇప్పటికే 6 కోట్ల 50 లక్షలు ఈ ప్రాంతంలోని పర్యాటక ప్రాంతాల అభివద్ధికి మంజూరు చేయించానని అన్నారు. మిగతా మూడు కోట్ల 50 లక్షలు త్వరలోనే మంజూరు చేస్తానని అన్నారు. పాండవుల గుట్ట పైకి రైలింగ్ తో పాటు మెట్ల సౌకర్యాని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.



పర్యటకులు సేద తీరేందుకు హొటల్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పర్యటకుల కోసం పార్కును ఏర్పాటు చేస్తామని అన్నారు. బుగులోని వెంకటేశ్వర స్వామి గుట్టను అభివద్ధి చేస్తామని అన్నారు. శ్రీ కొడవటాంచ లక్ష్మీనర సింహస్వామి ఆలయాని అభివద్ధికి ఇప్పటికే ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి నుండి 12 కోట్లు మంజూరు చేయించారని అన్నారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం చిల్డ్రన్ పార్క్ తో పాటు, గెస్ట్ హౌస్‌ల నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట రాష్ట్ర టూరిజం సి ఈ వెంకటరమణ, జీఎం ఉపేందర్ రెడ్డి, డి ఈ ధనరాజ్, కన్సల్టెంట్ కిషోర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, తాహసిల్దార్ శ్వేతారావు , ఇన్చార్జి ఎంపీడీవో రాంప్రసాద్, ఎస్ ఎస్ ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పున్నం రవి,పట్టెం శంకర్, కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ ముల్కనూర్ బిక్షపతి, ఈవో మహేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గణపురం : మండల కేంద్రంలోని గణప సముద్రం చెరువు కట్ట చెరువును టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గణపసముద్రం, చెరువును రాష్ట్ర టూరిజం అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గణపురం మండలంలోని కోటగుళ్లు, గణప సముద్రం చెరువు, రెడ్డి గుడిని టూరిజం స్పాట్‌గా తీర్చిదిదతామని తెలిపారు. అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. గణప సముద్ర చెరువులో బోటింగ్ ఏర్పాటు చేసి చిన్న చిన్న ఫంక్షన్లు చేసే విధంగా ఏర్పాటు చేస్తానన్నారు. చెరువు కట్టపై అతిథి గహం నిర్మిస్తామన్నారు. దీంతో గణపురంకు పర్య టకుల తాకిడి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం సీఈ వెంకట రమణ, జీఎం(ప్రాజెక్ట్) ఉపేందర్‌రెడ్డి, డీఈ ధన్‌రాజ్, కన్సల్టెంట్ కిషోర్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల సమస్యల తక్షణ పరిష్కారానికి చర్యలు

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో ఎస్సీ, ఎస్టీల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. పక్కాగా ప్రతి నెలా పౌర హక్కుల దినోత్సవం నిర్వహించేందుకు కార్యచరణ ప్రణాళిక తయారు చేస్తామన్నారు. పోలీస్, రెవెన్యూ అధికారులు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి ఎస్సి, ఎస్టీ ల హక్కులు, చట్టం గురించి వివరించేలా అన్ని వర్గాల ప్రజలు పాల్గొనేందుకు వారం రోజులు ముందుగానే సమాచారం ఇస్తామని తెలిపారు. ప్రతి నెలా పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నామని, కానీ ఇక నుండి వర్గాల ప్రజలకు కార్యక్రమాలు నిర్వహణ, చట్టంపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించే డిస్ట్రిక్ట్ కమిటీ సమావేశపు సమాచారం కమిషన్ చైర్మన్‌కు వారం ముందుగానే అందిస్తామని తెలిపారు. జిలాల్లో భూములకు సంబంధించి 17కేసులు పెండింగ్ ఉన్నాయని వారంలో పరిష్కరించి నివేదిక ఇస్తామని తెలిపారు. జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ డిడి



పోస్టు ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబునాయక్, కుసురం నీలాదేవి, రేణికుంట ప్రవీణ్, జిల్లా అటవీశాఖ అధికారి వసంత, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎస్సీ అభివద్ధి అధికారి సునీత, జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సరైన విద్యా విధానం తీసుకురావాలి

ప్రొఫెసర్ కే లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ రాష్ట్రంలో సరైన విద్యా విధానాన్ని తీసుకురావాలని సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కొమరయ్యభవనంలో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కె లక్ష్మీనారాయణ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్, ఎస్ఇసి రాష్ట్ర కార్యనిర్వాహన కమిటీ కార్యదర్శి, టి. లింగారెడ్డి డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , ఎస్ ఇ సి రాష్ట్ర ఈసి మెంబర్, ఎస్.తిరుపతి, టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను అభ్యసన సంక్షోభం నుండి రాష్ట్రం బయట పడటానికి సరైన విద్యా విధానం తీసుకురాకుండా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం అకస్మిక అనాలోచిత చర్యలు చేపడుతుందన్నారు. ప్రజాపాలన పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం గత విధానాలనే కొనసాగిస్తుందని, తమ మేనిఫెస్టోలో విద్యారంగానికి బడ్జెట్‌లో 15శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి 7.3శాతం మాత్రమే కేటాయించిందని.. పక్కనే ఉన్న తమిళనాడులో 13.4శాతం, కర్నాటకలో 12.9శాతం, కేరళలో 14.8శాతం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా 12.6శాతం నిధులు విద్యకు కేటాయించారని అన్నారు. పాఠశాల విద్యను తీసుకుంటే పాఠశాలలు 2022-23లో దాదాపు 8500 పాఠశాలల్లో 20మంది కన్న తక్కువ విద్యార్థులు ఉన్నారని, తక్షణమే ప్రభుత్వాలు స్పందించి విద్యావ్యవస్థను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీ .సేవానాయక్ విద్యాపరిరక్షణ కమిటి జిల్ల అధ్యక్షులు, రమణారెడ్డి జిల్ల ప్రధాన కార్యదర్శి, సోతుకు ప్రవీణ్, జిల్ల ఉపాధ్యక్షులు, జగపతి రావు,తిరుపతి, జోసెఫ్, చంద్రగిరి శంకర్,మారెపల్లి మల్లేష్,గడ్డం లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలి

రూ.30లక్షలు వడ్డీలేని రుణం ఇవ్వాలి

-సింగరేణి పాఠశాలలో సిబిఎస్ఈ సిలబస్ ప్రవేశపెట్టాలి

-ఎస్సీఈయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహారావు

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలని, పథకంలో భాగంగా కార్మికులకు యాజమాన్యం వడ్డీ లేని రుణం రూ.30 లక్షలు ఇవ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎస్సీఈయు-సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జేబీసీసీఐ సభ్యులు మంద నరసింహారావు డిమాండ్ చేశారు. శనివారం భూపాలపల్లి ఏరియా కేటీకే-8 ఇంక్లైన్‌లో భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ద్వార సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా సిఐటియు సొంత ఇంటి పథకం కొరకు చేసిన అనేక పోరాటాల ఫలితంగా సింగరేణిలో ఎన్నికల ముందు అన్ని యూనియన్లు, రాజకీయ పార్టీలు సొంత ఇంటి పథకం అమలు చేయటానికి తమ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. సింగరేణి వ్యాప్తంగా 50 వేల క్వార్టర్లు ఉన్న నేపథ్యంలో కార్మికులు 39 వేల మంది, అందులో కేవలం 32,000 మంది మాత్రమే కంపెనీ క్వార్టర్లలో నివసిస్తున్నారని, మిగతా 18వేల క్వార్టర్లు ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ నాయకులు, యూనియన్ నాయకులు, ఇతరులు విచ్చలవిడిగా ఆక్రమించుకొంటున్నారని ఆరోపించారు. 40ఏండ్లలోపు లోపు కట్టిన క్వార్టర్ల మొత్తాన్ని ఎవరు నివసిస్తున్న



ఆ క్వార్టర్ వాళ్లకే ఇవ్వాలని, 40ఏండ్లు పైబడిన క్వార్టర్లు కూలగొట్టాలని, సింగరేణి వ్యాప్తంగా ఉన్న వేల ఎకరాల స్థలాన్ని క్వార్టర్ లేని కార్మికులకు 250 గజాల స్థలం చొప్పున ఇచ్చి, నిర్మాణానికి కోల్ ఇండియాలో అమలవుతున్న విధంగా 30లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కారానికి యాజమాన్యం వెంటనే స్ట్రక్చర్ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రధానమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని సూచించారు. భూపాలపల్లిలో క్వార్టర్స్ 10 సంవత్సరాలుగా కౌన్సిలింగ్ నిర్వహించకపోవటాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఇప్పుడైనా ఖాళీగా ఉన్న క్వార్టర్లన్నిటిని కౌన్సెలింగ్ ద్వారా అలాట్మెంట్ చేయాలని, పైరవీలకు అవకాశం లేకుండా కార్మికులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

భూపాలపల్లి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

రూ.2.60లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి మున్సిపాలిటీని సమగ్రంగా అభివద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పాలిటీ పరిధిలో 9, 10 వార్డులల్లో టియుఎఫ్ఐడీసి నిధులతో ఫేజ్-5 కింద సుమారు రూ.260 లక్షల వ్యయంతో అభివద్ధి కార్యక్రమాలకు జెడ్పీ సీఈఓ, జిల్లా ఇంచార్జీ అదనపు కలెక్టర్ విజయలక్ష్మితో కలిసి ఎమ్మెల్యే గండ్ర శంకుస్థాపనలు చేశారు. మహబూబ్‌పల్లిలో రూ.80లక్షలతో సీసీ రోడ్డు బీటీ రోడ్డు వైండనింగ్, గండ్రపల్లిలో రూ.40లక్షలతో సైడ్ డ్రైనేజీ, పుల్లూరురామయ్యపల్లిలో రూ.35లక్షలతో ఇంటర్నల్ డ్రైనేజీ, రూ.80 లక్షలతో బీటీ రోడ్డు నుండి తుమ్మలకుంట చెరువు కట్ట వరకు సీసీ రోడ్డు నిర్మాణ, రూ.25లక్షలతో లారీ అసోసియేషన్ రోడ్డుకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం అనునిత్యం పని చేస్తున్నట్లు చెప్పారు. నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాంట్రాక్టర్లకు



సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సెగ్గం వెంకట్రాణి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, ఏఈ మానస, టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, కౌన్సిలర్లు ముంజల రవీందర్, శిరుప అనిల్, కాంగ్రెస్ నాయకులు అంబాల శ్రీనివాస్, అప్పం కిషన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 21 నుంచి 31వరకు

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈ నెల 21వ తేదీ నుంచి 31వరకు పోలీసు అమరవీరుల సంస్కరణల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విధినిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసులను స్మరించుకు నేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పోలీసుల విధులు, టెక్నాలజీ వినియోగం, రక్తదాన శిబిరాలు, ఓపెనహౌస్, అమరవీరుల కుటుంబాల సందర్శన, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, కొవ్వొత్తుల ర్యాలీ, సైకిల్ ర్యాలీ, మరికొన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో ఇంటర్ విద్యార్థుల వరకు 'విచక్షణతో కూడిన మొబైల్ ఫోన వాడకం' అంశంపై, డిగ్రీ ఆపై విద్యార్థులకు 'తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంతో నా పాత్ర' అనే అంశాలపై, అలాగే పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యాస రచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపిన ముగ్గురికి బహుమతులు అందజేస్తామన్నారు. జిల్లా స్థాయిలో వివిధ కేటగిరిలో మూడు ఉత్తమ వ్యాసాలను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. పబ్లిక్ స్థలాల్లో, పోలీసు అమరవీరుల గురించి తెలుపుతూ వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రధాన కూడళ్ళ వద్ద పోలీస్ అమరవీరుల బ్యానర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.



పర్యావరణ రక్షణ ప్రతి విద్యార్థి బాధ్యత

మండల విద్యాధికారి దేవానాయక్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పర్యావరణ రక్షణ ప్రతి ఒక్క విద్యార్థి బాధ్యత అని మండల విద్యాధికారి అజ్మీర దేవానాయక్ అన్నారు. శనివారం భూపాలపల్లి మండల కేంద్రంలోని జంగేడు కేజీబీవీ పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యం లో వేస్ట్ టు హెల్త్ కార్యక్రమం నిరుపయోగంగా ఉన్న వస్తువులతో మంచి మోడల్, ఎగ్జిబిట్ తయారు చేయడం అనే దీంతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల మండల విద్యా అధికారి దేవానాయక్ పాల్గొని మాట్లాడుతూ... పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన భాద్యత ప్రతి విద్యార్థిపై ఉందని, పర్యావరణ హితంగా నడుచుకోవాలని, ఈ-వేస్ట్‌ను పునర్ వినియోంగిచుకోవాలని ఈ-వేస్ట్ వల్ల భూమిలో పాదారసం, సీసాం, హార్మినిక్, లెడ్, లోహములు నీరు, గాలి, ఆహారంతో కలిసి హాని కలిగిస్తున్నాయని మళ్లీ వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం ఎగ్జిబిషన్లో విజేతలుగా నిలిచిన మొదటి బహుమతి జడ్పీహెచ్ఎస్ కొంపల్లి ద్వితీయ బహుమతి డి ఏవి హై స్కూల్ తతీయ గుడ్ మార్నింగ్ హైలకు బహుమతి ప్రదానం చేశారు.వీటితో పాటు కన్సొలేషన్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి స్వామి, సునీత, భజన్ నాయక్, రాకేష్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు



రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషనర్ చైర్మెన్‌ను కలిసిన అంబేద్కర్ యువజన సంఘం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ చెర్మన్ బక్కి వెంకటయ్యను మహాదేవపూర్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో శనివారం జయశంకర్ భూపా లపల్లి జిల్లా కలెక్టర్ కార్యాల యంలో వారిని కలసి మండల కేంద్రం లో ఉన్న అంబేద్కర్ నూతన భవన నిర్మాణం, ప్రహరీ గోడకు రూపాయలు నిధులు మంజూరు చేయాలని కోరారు. మహదేవపూర్‌లో ఉన్న భూమి లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేసి ఈ ప్రాంత పేద ప్రజలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజషన్ సెక్రటరీ లింగాల రామయ్య, మండల అధ్యక్షులు మెరుగు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, రామన్న, నరసింహస్వామి, మల్లేష్, బాపు పాల్గొన్నారు.



సింగరేణి అండర్‌మేనేజర్‌గా సూరారం యువకుడు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని సూరారం గ్రామానికి చెందిన చల్లా మధుకర్ సింగరేణి అండర్ మేనేజర్‌గా ఇటీవల ప్రకటించిన సింగరేణి ఫలితాల్లో ఎంపికయ్యారు. దీంతో గ్రామస్తులు, బంధువులు అతని ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. మధుకర్ తండ్రి సింగరేణిలో పని చేస్తున్నారు. ప్రస్తుతం మధుకర్ శిక్షణలో ఉన్నట్టు గ్రామస్తులు తెలిపారు.



ఇందిరమ్మ కమిటీల్లో అన్నిపార్టీలకు చోటు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకవచ్చిన ఇందిరమ్మ కమిటీలలో అన్ని రాజకీయ పార్టీలకు అవకాశం కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. శనివారం జనగామపట్టణంలోని 5వ వార్డు ఏసీరెడ్డి నగర్‌లో సీపీఐ(ఎం) శాఖ మహాసభలు జరిగాయి. ఈ మహాసభలకు అధ్యక్షవర్గంగా టౌన్ కమిటీ సభ్యులు పందిళ్ళ కళ్యాణి పల్లెర్ల లలితలు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా కనకారెడ్డి పాల్గొన్నారు. మహాసభలకు ముందు ప్రారంభ సూచికగా పార్టీ పతాకాన్ని జిల్లా కార్యదర్శి కనకా రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీల పేరుతో ఇతర పార్టీలకు అవకాశం ఇవ్వకుండా సొంత పార్టీ కార్యకర్తలని కమిటీలలో చేర్చడం సరైన పద్ధతి కాదన్నారు. అన్ని రాజకీయ పార్టీలకు ప్రజాసంఘాలకు అవకాశం కల్పించి అర్హులైన పేదలకు న్యాయం చేకూర్చే విధంగా జాబితాను తయారు చేయాలని వారు అన్నారు. కానీ గ్రామాలలో మండలాల్లో దాని విరుద్ధంగా సొంత పార్టీ కార్యకర్తలని కమిటీలలో చేర్చడం ప్రజాపాలన ఎలాసాధ్యమవుతుందో కాంగ్రెస్ నాయకులు చెప్పాలన్నారు. గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ లో పేరుతో 10 సంవత్సరాలు కేసీఆర్ ప్రభుత్వం కాలయాపన చేసిందని తద్వారా ఇల్లు లేని వారి సంఖ్య రోజుకు పెరిగిందన్నారు. జిల్లాలో ఇల్లు లేని వారు వేలాదిమందిగా ఉన్నారని వారికి న్యాయం జరిగే విధంగా కొత్తగా ఏర్పడుతున్న ఇందిరమ్మ కమిటీలు చూడాలన్నారు. ఇప్పటికైనా ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం 15 లక్షలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, పోతుకనూరి ఉపేందర్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణ లింగం, బొట్ల శ్రావణ్, పల్లెర్ల శంకర్, మేడా ఆనందం, రామ్, మల్లయ్య, మేడ నరసింహులు, ఎండి.మైవెల్లి, మంతపురి మధు, వరలక్ష్మి, భవాని తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ చామలను కలిసిన రాజలింగం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డిని ఆయన నివాసంలో శనివారం మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం తన కుమారుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్‌తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛము అందజేశారు. ఈ సందర్భముగా జనగామ నియోజకవర్గ అభివద్ధి, రాజకీయ స్థితిగతులపై చర్చించారు. నియోజకవర్గ అభివద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఎంపీ హామీ ఇచ్చారు.

శ్రీను మృతికి కారకులను వెంటనే శిక్షించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు సింగారపు రమేష్



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

గిరిజన యువకుడు శ్రీను మృతికి కారకులైన పోలీసులను వెంటనే సస్పెండ్ చేసి, మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్ గ్రేషియా, మూడు ఎకరాల భూమి ఇచ్చి ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు సింగారపు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు పాలకుర్తి మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ పోలీస్ యంత్రాంగం, అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో పనిచేయడం వల్లనే గిరిజనులపై దాడులు జరుగుతున్నాయన్నారు. ఈసంఘటనను సీపీఐ(ఎం) పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మృతుడి కుటుంబానికి సీపీఐ(ఎం) అండగా ఉంటుందని పేర్కొన్నారు. శనివారం మృతుడి కుటుంబ సభ్యులతో కలిసి, పోలీస్ స్టేషన్ ముందు రోడ్డుపై బైఠాయించి నిరసనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సీపీఐ(ఎం) నాయకులు రాయపర్తి సోమన్న, సోమసత్యం, చిట్యాల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

ఎంజీపీ కళాశాల ప్రిన్సిపాల్ పై చర్య తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం



నవతెలంగాణ-జనగామ

ఎంజీపి పాఠశాలలో చదువుతున్న విద్యార్థి క్షుద్రపూజ చేస్తున్నాడని నెపంతో పాఠశాల నుండి విద్యార్థినిని వెళ్లగొట్టిన ప్రిన్సిపాల్ పై వెంటనే చర్య తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం డిమాండ్ చేశారు. శనివారం జనగామ పట్టణ సమీపంలోని పెంబర్తి గ్రామంలో ఉన్న బచ్చన్నపేట మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలను ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ప్రిన్సిపాల్ వెళ్లగొట్టిన విద్యార్థిని గురించి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధర్మబిక్షం మాట్లాడుతూ 6వ తరగతి చదువుతున్న విద్యార్థి క్షుద్ర పూజలు చేస్తున్నాడని తల్లిదండ్రులను పిలిపించి విద్యార్థిని పాఠశాల నుండి ప్రిన్సిపాల్ ఇంటికి పంపించడం అవివేకమన్నారు. అకారణంగా విద్యార్థి తండ్రి పాఠశాల యాజమాన్యంకి మంచిభోజనం పెట్టాలి అని ప్రశ్నిస్తే కక్ష్య సాదింపులో భాగంగా విద్యార్థికి రావొద్దని ఇబ్బంది పెడుతున్నారని అన్నారు.

మూఢనమ్మకలపై అవగాహన కల్పించే విధంగా ఉండాలి కాని విద్యార్థికి రావొద్దు అని చేత బడి చేస్తుండు అని ప్రిన్సిపాల్ అనడం సమంజసం కాదన్నారు. వెంటనే విద్యార్థి పాఠశాలలో ఉండేలా ఉన్నత అధికారులు స్పందించి ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సుమా, యాకన్నా, ఆర్య తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం అధ్యక్షునిగా టివి.రాజుగౌడ్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండలం వెంకటాద్రిపేట గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడిగా టివి రాజుగౌడ్ ఎన్నికయ్యారు. శనివారం గ్రామంలో గౌడ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులుగా టివి.రాజుగౌడ్, ఉపాధ్యక్షులుగా తాడగోని ఉదయ్ కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా తాడగోని రవీందర్‌గౌడ్, కార్యదర్శిగాతాడగోని రాజు గౌడ్, కోశాధికారిగా తాడగోని సురేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా సట్ల సంపత్‌గౌడ్, చింత సమ్మయ్య గౌడ్, బొల్లెపల్లి సందీప్ గౌడ్, తాడగోని ఉపేందర్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షులుగా టీవీ.రాజు మాట్లాడుతూ గ్రామ గౌడ సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని, ఈ పదవి తనపై ఎంతో బాధ్యత పెంచిందని, అందరి సహకారం అవసరమన్నారు. తన ఎన్నికకు సహకరించిన సంఘ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

లడ్డు పులిహోరాకు బహిరంగ వేలం

లింగాలఘణపురం : మండలంలోని జీడికల్ గ్రామంలో కొలువైన శ్రీ వీరాచల జిడికంటి శ్రీ రామచంద్రస్వామి దేవాలయంలో ఈనెల 25 వ తేదీన ఆలయ ప్రాంగణంలో లడ్డు, పులిహోరా అమ్ముకోవడం కోసం బహిరంగ, సీల్‌టెండర్ వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఈఓ వంశీ శనివారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలం పాటలో పాల్గొనే వారు రూ.50 వేల డిపాజిట్ చేయాలని కోరారు. నవంబర్ 14 నుండి 27 తేదీ వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలు ఆలయ అభివృద్ధి పనులు కొటే షన్లు ఈనెల25 న వేయనున్నామన్నారు.

గుర్తింపునివ్వడం లేదని కాంగ్రెస్ నాయకుల నిరసన



నవతెలంగాణ-జఫర్‌గడ్

కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన వారికి గుర్తింపునివ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ సదయ్యగౌడ్ మాట్లాడుతూ కరుడుగట్టిన కాంగ్రెస్‌వాదులను 10ఏళ్లకు కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు, బీఆర్ఎస్‌లో గెలిచినటువంటి ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో చేరిన తరువాత మధ్యకాలంలో వచ్చిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులకు అవకాశాలు కల్పించడం దారుణం అన్నారు. కాంగ్రెస్ పార్టీకి పునాదులు మమ్మల్ని కాపాడుకోకపోతే రేపు మేము ధర్నా, రాస్తారోకోలు అవసరమనుకుంటే అమరణ నిరాహార దీక్షకైనా దిగుతామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ తాటికాయాల శరత్‌బాబు, రడపాక రాజ్ కుమార్, బానోతు లచ్చిరాం, బానోతు బిక్షపతి, ఓరుగంటి రాజు, కైరీక మల్లయ్య, నంచర్ల లేతయాదగిరి, తిరుపతి,మర్రి రమేష్,ఉల్లి శివరాజ్,కుక్కల ఎల్లయ్య , సుమన్,రాజు, రాజేందర్ , బాస్కర్, అఖిల్,యజాస్ పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లు లక్ష్యం మేరకు సజావుగా జరగాలి : కలెక్టర్

- నెల్లుట్ల శ్రీ రామలింగ జీన్నింగ్‌మిల్ పరిశీలన



నవతెలంగాణ-లింగాలఘణపురం

పత్తి రైతులకు ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోళ్లు జరగాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శనివారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో శ్రీ రామలింగ జీన్నింగ్ మిల్లు పత్తి కొనుగోలును సందర్శించి పరిశీలించారు. పత్తికొనుగోలుకి సంబంధించి పత్తి మిల్లుల్లో చేసిన ఏర్పాట్లను, తీసుకుంటున్న జాగ్రత్త చర్యల గురించి సీసీఐ, మార్కెటింగ్ శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతీపత్తి మిల్లులలో ఎప్పటికప్పుడు తూకం యంత్రాల పని తీరును పరిశీలించుకోవాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా అధికారులు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్, రవాణా అధికారులు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జిన్నింగు మిల్లుల వద్ద తగు ఏర్పాట్లు చేయాలనీ ఆదేశించారు. పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు,నీడ వంటి సదుపాయాలు కల్పించాలని సూచించారు.

రైతులు తమ ఆధార్ నెంబర్‌ను ఎన్‌రోల్ చేసుకొని పత్తివిక్రయాలు చేసుకోవలన్నారు. రూ.7,521గా ప్రభుత్వం గిట్టుబాటు ధరను ప్రకటించిందని బ్యాంకుఖాతాను ఆధార్ నెంబర్‌తో లింక్ చేసుకోవాలని, దళారులని నమ్మిమోసపోవద్దని. సీసీఐ కేంద్రాల్లో పత్తి విక్రయాలు చేసుకోవాలన్నారు. పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రామాణికమని, రైతులందరు తమ బ్యాంకు ఖాతాలను ఆధార్ తో అనుసంధానం చేసుకునే విధంగా వ్యవసాయ శాఖ, మార్కెటింగ్‌శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులకు పత్తి తేమ, నిబంధన ల పైన అధికారులు విస్తృత ప్రచారం చేయాలన్నారు.

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు ఏర్పాటు చేసినటువంటి పత్తి కొనుగోలు కేంద్రం ను సందర్శించారు. ఈ పత్తి కొనుగోలు కేంద్రం రామలింగేశ్వర జిన్నింగ్ మిల్ నెల్లుట్లలో ఉన్నది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్ మాట్లాడుతూ పత్తి కనీస మద్దతు ధర పొడవు పింజ రకంకు రూ.7521లు ఒక క్వింటాలుకు, అదే విధంగా మధ్యస్థ పింజ రకానికి రూ.7121లుగా ఉన్నది అని తెలియజేసినారు. తేమశాతం 9% నుండి 12 శాతం వరకు ఉన్నటువంటి పత్తిని కొనుగోలు కేంద్రం ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

కావున పత్తి పంట వేసిన రైతులందరూ నాణ్యత ప్రమాణాలు ఉన్నటువంటి పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకొని వచ్చి కనీసం మద్దతు ధర పొందవలసినదిగా తెలియజేసినారు. 8897281111 ఈ మొబైల్ నెంబర్ కు వాట్సాప్ చాటింగ్ ద్వారా రైతు సోదరులు పత్తి కొనుగోలుకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వివిధ శాఖ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ-సర్మెట్ట

రైతులు సద్వినియోగం చేసుకోవాలని జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బొమ్మకు గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కేంద్రం నిర్వహకులు, అధికారులకు ఆయన సూచించారు. అనంతరం రైతులు దళారులను నమ్మి మోసపోవొద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ జెడ్పీటీసీ, మాజీ ఎంపీపీ గోవర్ధన్, ఏపీఎం రవి, ప్రజాప్రతినిధులు,నాయకులు, ఐపీ నిర్వాహకులు పాల్గొన్నారు.

తరిగొప్పుల : మండల పరిధిలోని అబ్దుల్ నాగారంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్నిఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి శనివారం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేయాలని, రైతుల పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఆత్మహత్యయత్నానికి పాల్పడిన యువకుడి మృతి

- పాలకుర్తి పోలీస్‌స్టేషన్ ముందు ఉద్రిక్తత
- పోలీసుల తీరుపై భగ్గుమన్న ప్రజా సంఘాలు
- ఎస్సై, సీఐలను సస్పెండ్ చేయాలని పీఎస్ ముట్టడి
- డీసీపీ హామీతో ఆందోళన విరమణ
- మేకల తండాలో శ్రీను అంత్యక్రియలు





నవతెలంగాణ-పాలకుర్తి

ఒంటిపై పెట్రోల్ పోసుకొని పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఆత్మహత్యయత్నానికి పాల్పడిన లాకావత్ శ్రీను (24) చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున వరంగల్ ఎంజీఎంలో మృతి చెందడంతో పాలకుర్తి పోలీస్‌స్టేషన్ ముందు యుద్ధ వాతావరణంతో ఉద్రిక్తత నెలకొంది. పాలకుర్తి మండలం కొండాపురం గ్రామ శివారు మేకల తండాకు చెందిన లాకావత్ శ్రీను తనను ముగ్గురు వ్యక్తులు కొట్టారని పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోక నిర్లక్ష్యం చేయడంతో తనకు పోలీస్‌స్టేషన్లో న్యాయం జరగదని ఆవేదనకు గురైన శ్రీను పోలీస్ స్టేషన్లోనే ఒంటిపై పెట్రోల్‌పోసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడిన సంఘటన తెలిసిందే. చికిత్స పొందుతూ శ్రీను మృతి చెందడంతో పాలకుర్తిలో భారీగా పోలీసులు మోహరించారు. శ్రీనుమృతితో కుటుంబ సభ్యులతో పాటు తండావాసులు, సిపిఎం, సిపిఐ ఎంఎల్ లిబరేషన్, బిజెపి, ఎల్ హెచ్‌పిఎస్ నాయకులు భారీగా పాలకుర్తి పోలీస్ స్టేషన్ చేరుకొని ఆందోళనకు దిగి రాస్తారోకో నిర్వహించారు. శ్రీను మృతికి కారణమైన ఎస్సై మోడం సాయి ప్రసన్నకుమార్, సీఐ గట్ల మహేందర్ రెడ్డిని సస్పెండ్ చేసి, శ్రీనును అకారణంగా కొట్టిన గుగులోతు హుస్సేన్ తో పాటు మరో ఐదుగురిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. మృతుడి కుటుంబ సభ్యులు, తండావాసులు పోలీస్ స్టేషన్లోకి వెళ్లడానికి మూడు సార్లు విఫలయత్నం చేయగా మోహరించిన పోలీసులు వారిని అడ్డుకున్నారు. పోలీసులకు ఆందోళనకారులకు మధ్య తోపులాట జరిగింది.

పోలీసుల నిర్లక్ష్యంతో శ్రీను మతి చెందాడని నిరసిస్తూ మతుడి కుటుంబీకులు, తండావాసులు పోలీస్ స్టేషన్ ఎదురుగా రోడ్డుపై కట్టెలను పేర్చి తగులు పెట్టారు. ఆందోళనకారులతో జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడించారు.అయినప్పటికీ ఆందోళనకారులు శాంతించకుండా మళ్లీ పోలీస్‌స్టేషన్ వైపురావడానికి యత్నించడంతో పోలీసులు మరో మారు అడ్డుకున్నారు. పోలీస్ స్టేషన్లోకి ఎవరు రాకుండా బందోబస్తు చేపట్టారు. ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు పలుమార్లు డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో పలుమార్లు చర్చలు జరిపారు. శ్రీనుపై దాడికి పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు చేపడతామని, ఎవరిని వదిలిపెట్టబోమని డిసిపి రాజమహేంద్ర నాయక్ హామీ ఇచ్చారు. సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలి తప్ప క్షణికావేశాలతో ప్రాణాలను గాలిలో కలిపి తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిల్చరాదని, క్షణికా వేషాలతో సమస్యలు పరిష్కారం కావని తెలిపారు. ఎస్సై, సీఐలను సస్పెండ్ చేసి శ్రీను పై దాడికి యత్నించిన వారిని శిక్షించేంతవరకు కదలబోమని ఆందోళనకారులు స్పష్టం చేశారు. పాలకుర్తి పోలీస్‌స్టేషన్ ముందు ఆందోళనను విరమించిన మృతుడి కుటుంబసభ్యులు, తండావాసులు శ్రీనుమృతదేహం వరంగల్ ఎంజీఎం నుండి బయలుదేరిందని తెలుసుకొని మండలంలోని పెద్దతండా బి శివారులో శ్రీను కుటుంబ సభ్యులు, బంధువులు, తండావాసులు పెద్ద ఎత్తున మోహరించారు. డిసిపి హామీతో ఆందోళనను విరమించారు. శ్రీను స్వగ్రామం కొండాపురం శివారు మేకల తండాలో శ్రీను అంత్యక్రియలు జరిగాయి.

భారీగా మోహరించిన పోలీసులు

ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడిన శ్రీను చికిత్స పొందుతూ వరంగల్ ఎంజీఎం లో మతి చెందడంతో వరంగల్ సిపి అంబర్ కిషోర్‌ఝా ఆదేశాల మేరకు పాలకుర్తిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట, స్టేషన్ ఘన్పూర్, జనగామ, మామునూర్, మిల్స్ కాలనీ, ఏ ఆర్ ఏసీపీలు అంబటి నర్సయ్య, భీమ్ శర్మ పార్థసారథి, తిరుపతి, నందిరాం నాయక్, సురేంద్రలతో పాటు 8మంది సీఐలు, 10మంది ఎస్ఐలు, 40మంది పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు. మేకల తండా, నర్సింగాపురం తండాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీను పై దాడికి పాల్పడిన గుగులోతు హుస్సేన్, గుగులోతు విజయ, మాలోతు వినోద్, భూక్య మహేష్, మా లోతు మంగ్రి, నునావత్ గణేష్ లపై మతుడి సోదరుడు సోమన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

మృతికి కారకులను శిక్షించాలి : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

వరంగల్ ఎంజీఎంలో శ్రీను కుటుంబ సభ్యులకు పరామర్శ



పెట్రోలు పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడిన శ్రీను చికిత్స పొందుతూ మృతి చెందడం బాధాకరమని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. చికిత్స పొందుతూ శ్రీను మతి చెందడంతో శనివారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వరంగల్ మార్చురీలో శ్రీను మతదేహాన్ని సందర్శించి పరిశీలించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వరంగల్ సిపి అంబర్ కిషోర్‌ఝాను ఫోన్లో జరిగిన వివరాలపై విచారణ జరిపి బాధ్యులను శిక్షించి, మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి మండలం కొండాపురం గ్రామశివారు మేకల తండాకు చెందిన లకవత్ శ్రీను చికిత్స పొందుతూ మృతిచెందడం దురదష్టకరమన్నారు. శ్రీను ఆత్మహత్యకు కారకులైన వ్యక్తులను గుర్తించి శిక్షించాలని పోలీసులను ఆదేశించారు. శ్రీను కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా పోలీస్‌శాఖ చర్యలు చేపట్టాలని తెలిపారు. భార్యాభర్తల సమస్యను పరిష్కరించేందుకు పోలీసులు ప్రత్యేక దృష్టిపెట్టాలని, కాలయాపన చేయకూడదని సూచించారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేసానని హామీఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా బాధ్యులు ఎంతటి వారైనా శిక్షించాల్సిందేనని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అంటేనే రైతు పక్షపాతి ప్రభుత్వం : ఎమ్మెల్యే శ్రీహరి





నవతెలంగాణ-జఫరగడ్/స్టేషన్ ఘనపూర్

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు పక్షపాతి ప్రభుత్వం అని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం జఫర్‌గడ్ మండలంలోని తిమ్మంపేట, స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని నమిలిగొండ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్యశిరీష్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుణమాఫీ చేయడం సీఎం రేవంత్ రెడ్డి సంకల్పమన్నారు. కొనుగోలు కేంద్రాలతో రైతులకు రెండురకాల లబ్ధి జరుగుతుందని, దళారుల బెడదలేకుండా మద్దతు ధరతో రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు జరుపుతుందన్నారు. ఆరుగాలం శ్రమించే రైతు పండించిన పంటకు గిట్టుబాటు కలగడంలేదని కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రైతు పండించిన సన్నరకం వడ్లకు మద్దతుధరతో పాటుగా రూ. 500బోనస్ అందిస్తున్నదని అన్నారు. సన్న, దొడ్డు రకం వడ్లకు వేర్వేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పారు. గ్రేడ్ 1 ధాన్యానికి రూ.2320 అదనంగా 500తోపాటుగా అందిస్తున్నదని, ధాన్యం తెచ్చే రైతులు తాలు, తడి గా లేకుండా ఆరబోసిన ధాన్యం తేవాలని కోరారు. ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.25వేల కోట్లు ఖర్చు చేస్తుందని అన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలు ఆశీర్వాదంతో అధికారంలోకి రాగానే రైతురుణమాఫీ 23 లక్షల మంది రైతులకు రూ.18వేల కోట్లు మాఫీ జరిగిందని, చిన్నపాటి కారణాలతో కొద్దిమంది రైతులకు రుణమాఫీ జరుగలేదని అన్నారు.

స్పష్టతతో... మిగిలిన రైతుల రుణమాఫీ రూ. 2లక్షల్ని మాఫీ చేసేందుకు మార్గదర్శకాలు త్వరలోనే రాబోతున్నాయన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి దరఖాస్తు చేసుకోవాలన్నారు.రాష్ట్రాన్ని గత పాలకులు అప్పుల కుప్పగా మార్చినప్పటికీ, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తోనే, రైతు రుణమాఫీకి నిధుల సర్దుబాటు చేయబోతున్నట్లు పేర్కొన్నారు. కొత్తగా రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వబోతున్నామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి జీఓ రాబోతున్నదన్నారు. తమకు అవకాశం వచ్చినపుడు ఏం చేశామని ప్రజలు చెప్పుకునే విధంగా ఉండాలని మనపద్ధతి ఉండాలని, చిన్నపాటి మనస్పర్థలతో, రాజకీయం చేయవద్దని సూచించారు.

గ్రామంలో ఇరుకుగా ఉన్న రోడ్డు వెడల్పుగా ప్రజలకు అనువుగా ఉండే విధంగా గ్రామప్రజలు సహకారం అందించాలని కోరారు. గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానించుకుని వస్తే ఆరు నెలల్లోగా రోడ్డు పూర్తి చేసే బాధ్యత తనదని అన్నారు. అభివద్ధికి అందరూ సహక్రించాలని, గ్రూపు రాజకీయాలకు తావివ్వొద్దని అన్నారు.

ఐకెపి సిబ్బంది అధికారుల తీరుపై ఎమ్మెల్యే అసహనం...

మహిళా సంఘాలకు రుణాలు ఇప్పించడంలో, ఐకెపిలో పనిచేసే సిబ్బంది అధికారుల పనితీరు గందరగోళంగా ఉందని అన్నారు. మహిళలకు శ్రీనిధి నిధులు ఇప్పించడంలో, బ్యాంకుల ద్వారా మహిళలకు రుణాలు ఇప్పించడంలో ఐకెపి సిబ్బంది అధికారులు సరిగా అందించడం లేదన్నారు. మహిళలకు ఇప్పించిన రుణాలలో కూడా అవినీతి జరుగుతుందని నా దష్టికి వచ్చిందన్నారు. ఎలాంటి అవినీతి జరగదని అధికారులకు తెలియజేశారు. ఐకెపిలో పనిచేసే కింది స్థాయి ఉద్యోగి నుండి పై స్థాయి ఉద్యోగి వరకు ఎలాంటి తప్పిదాలు చేసిన కఠినమైన చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు. మహిళలు రుణాలు తీసుకొని ఆర్థికంగా ఎదగడానికి సీసీలు, సిఏలు, ఏపీఎం తోడ్పాటు అందించాలి.

ఈకార్యక్రమాల్లో ఆర్డీఓ డీఎస్ వెంకన్న, డీఆర్డీఓ వసంత, డీఎస్ఓ సరస్వతి, ఏడీఏ వసంతసుగుణ, మార్కెట్ చైర్మన్ లావణ్య, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, డీఎం హతిరామ్, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ విజయశ్రీ, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు బెలిదే వెంకన్న, మాజీ ప్రజాప్రతినిధులు ఉప్పలస్వామి, రజాక్, మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి, నాయకులు మోటం ప్రభాకర్, అభ్యుదయ రైతు పురుమాని ఐలోని, పులియాకయ్య, ఏఓ చంద్రన్ కుమార్, ఏపీఎం కుమారస్వామి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాచర్ల స్రవంతి, ఏఈఓ రజిత, పిఏసిఎస్ చైర్మన్ కర్నాకర్ రావు, పిడి వసంత, బీసీ ఎస్ఓ స్రవంతి, మాజీ ఎంపీపీ సుదర్శన్, మాజీ జెడ్పిటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మంద మల్లయ్య, వ్యవసాయ అధికారి కర్నాకర్‌రెడ్డి, ఏపీఎంలు రవీందర్, సురేందర్, డైరెక్టర్ అయిషా బేగం, స్వర్ణ భారతి మండల సమైక్య అధ్యక్షులు ఎండి రేష్మ సీసీలు మెరుగు నర్సింగం, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

చిల్పూర్ మండలంలో ..

రాజవరం గ్రామంలోని సిరి కాటన్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో భారత పత్తి సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. నాణ్యమైన పత్తిని రైతులు తీసుకువచ్చి మద్దతు ధర రూ. 7521లను పొందాలని అన్నారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధరను కేవలం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో లభిస్తుందని అన్నారు.

ఈకార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య, మార్కెట్ కార్యదర్శి జన్ను భాస్కర్, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, జిల్లా నాయకులు మారేపల్లి శ్యాం కుమార్ రెడ్డి, పోలేపల్లి రంజిత్ రెడ్డి, డైరెక్టర్లు భూక్య సురేష్, మాదిరెడ్డి యశ్వంత్, నీలవెంకటేశ్వర్లు, బాస్కుల కిరణ్, మారపాక వసంత్, మహ్మద్ అయూషాబేగం, ఇల్లందుల బాబు, పేరాల సుధాకర్, మాచర్ల కుమారస్వామి, గోలి శ్రీనివాస్, వెల్మజాల రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరం వినతి..

నవతెలంగాణ-గార్ల:



మండలంలోని రాంపురం చెక్ డ్యాంపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం కోసం రూ.15 కోట్లు కేటాయిస్తూ జీవో జారీ చేశారని వాటికి సంబంధించిన నిధులు మంజూరు కాకపోవడంతో టెండర్లు పిలవకుండా జీవో నిలుపుదల చేశారని వెంటనే నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. హైదరాబాద్‌లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ఈఎన్‌సీ పంచాయతీరాజ్ కార్యదర్శి కనకారావులను కలిసి బ్రిడ్జికి సంబంధించిన నిధులు వెంటనే మంజూరీ చేస్తూ ప్రక్రియ ప్రారంభించాలని శనివారం వినతి పత్రం అందించారు. వెంటనే స్పందించి నిధులు మంజూరు చేస్తూ టెండర్ ప్రక్రియ ప్రారంభిస్తానని మంత్రి సీతక్క, అధికారులు హామీ ఇచ్చినట్లు చెప్పారు. వినతి పత్రం అందజేసిన వారిలో సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం సీపీఐ(ఎం) మండల పార్టీ కమిటీ ఎన్నిక

సీపీఐ(ఎం) మండల పార్టీ కార్యదర్శిగా గొడిశాల వెంకన్న

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



కేసముద్రం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్స్‌లో సీపీఐ(ఎం) పార్టీ 6వ మహాసభలు శుక్రవారం రాత్రి జరిగాయి. ఈమహాసభలకు జిల్లా ప్రధాన కార్యదర్శి సాధుల శ్రీనివాస్, కార్యదర్శివర్గ సభ్యులు గుణగంటి రాజన్నలు పాల్గొన్నారు. నూతన మండల కమిటీ 14 మందితో ఏర్పడింది. మండలప్రధాన కార్యదర్శిగా గోడిశాల వెంకన్నలు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేసముద్రం మండలం సీపీఐ(ఎం) పార్టీ కార్యదర్శిగా ఎంపిక చేసిన సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీకి మండల కమిటీకి ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే కాలంలో మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో పార్టీని విస్తరింప చేస్తామని, మండలంలోని ప్రజలు కార్మికులు, రైతుల సమస్యలపై ముందంజలో ఉంటామని తెలిపారు. మండల కమిటీ సభ్యులుగా మార్తినేని పాపారావు, బొబ్బల యాకూబ్‌రెడ్డి, మోడెం. వెంకటేశ్వర్లు, జల్లే జయరాజ్, తాడబోయిన. శ్రీశైలం , కావటినరసయ్య చాగంటి కిషన్, జాటోతు వెంకన్న, నీరుటి జలంధర్, చందా వెంకన్న అల్బుగొండ సావిత్ర, సోమరపు ఎల్లయ్య, పొన్నాల జ్యోతి కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

సైబర్ నేరాలకు గురైతే 1930 నెంబర్‌కి ఫోన్ చేయాలి

ఎస్సై చిర్ర రమేష్ బాబు

నవతెలంగాణ-నెల్లికుదురు



సోషల్ మీడియా ఎంత వేగంగా విస్తరిస్తున్నదో అంతే వేగంతో సైబర్ నేరాల ఉచ్చులో యువత పడిపోతున్నారని. సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని నెల్లికుదురు ఎస్సై చిర్రా రమేష్‌బాబు అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్‌తో కలిసి వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి చేతిలోకి ఆండ్రాయిడ్ ఫోన్లు వచ్చాయని. ఇప్పుడు వాటితో సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా ఉందని, దీనికి రెట్టింపుగా సైబర్ నేరగాళ్ల సంఖ్య కూడా అంతే వేగంగా పెరుగుతున్నదన్నారు. ఏదో ఒక లింక్ పంపించి ప్రజలకు ఆశ చూపడంతో అమాయక యువత వారి ఉచ్చులో పడి నిలువునా దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తుల వీడియో కాల్స్‌కు స్పందించరాదని తెలిపారు, సైబర్ నేరగాళ్ల పంపే లింక్‌లను క్లిక్ చేయరాదని యువతకు సూచించారు, సందేశాలకు స్పందిచరాదని తెలిపారు. సైబర్ నేరగాళ్ల ప్రజలను మోసగిస్తూ తెలియకుండానే ఖాతాల్లో ఉన్న డబ్బులు కాజేస్తున్నారని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే 1930 నెంబర్‌కి ఫోన్ కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. అవగాహనతోనే సైబర్ నేరాలను నివారించే అవకాశం ఉందన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సూచించారు. ఈకార్యక్రమంలో ఎఎస్ఐ వెంకటరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, కానిస్టేబుల్ సత్యనారాయణ, యాకయ్య, అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

రైతు భరోసా ఎగవేతపై నేడు బీఆర్ఎస్ నిరసన

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎంపీ కవిత

నవతెలంగాణ-మహబూబాబాద్



రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పిలుపు మేరకు నేడు(ఆది వారం) మహబూబాబాద్ జిల్లాలోని అన్ని మండల కేంద్రా లలో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉదయం 10 గంటలకు నిరసన కార్యక్రమం నిర్వహిం చాలని, ఈకార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు రైతులు పాల్గొనాలని సూచించారు.

మామిడి సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ఉద్యాన పట్టుపరిశ్రమ శాఖాధికారి జీనుగు మరియన్న

నవతెలంగాణ- మరిపెడ



మామిడి సాగులో సస్య రక్షణ చర్యలు, మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న అన్నారు. శనివారం మరిపెడ, మహబూ బాబాద్, నర్సింహులపేట, తానంచర్ల, బురహాన్‌పురం, గుండెపూడి తదితర మండలాలో సాగులో ఉన్న మామిడి తోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేసినారు. జిల్లాలో మామిడి సాగును 13006 ఎకరాలలో సాగు చేస్తున్నారని, మామిడి తోటలు ప్రస్తుతం ఇగురు, కొమ్మ దశలో ఉన్నాయని తెలిపారు. మామిడి తోటలు ప్రతి సంవత్సరం కాపు కాయడానికి జులై-ఆగస్టు మాసాలలో కొమ్మ కత్తిరింపులు చేయాలని, ముదురు తోటలైతే పునరుద్ధరణ చేయాలని రైతులకు సూచించారు. జూలై-ఆగస్టు మాసంలో దుక్కి దున్ని సిఫారసు చేసిన మోతాదులో సేంద్రియ, రసాయన ఎరువులు వేయాలన్నారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న రకాలైన హిమాయత్, కేసరి, అల్ఫాన్సో వంటి పండు రకాలు, పచ్చడి రకాలు, నూతన రకాలు సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జైన్ కంపెనీ మేనేజర్ ప్రసాద్ బాబు, ఎంఐ ఇంజనీర్ కిషోర్, ఫీల్డ్ ఆఫీసర్ ఎల్లయ్య, డీలర్ తాండూరి వీరన్న, వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బొల్లం అనిత

ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ సమావేశం

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని రామన్నగూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆ పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బొల్లం అనిత అన్నారు. శనివారం ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటగా పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన వసతులపై చర్చించారు. విద్యార్థుల ప్రోగ్రెస్ పరిశీలించారు. ప్రైవేటు పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను నడిపించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థుల తల్లిదండ్రులందరూ కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయ బృందం ప్రత్యేక దృష్టి సారించి వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక క్లాసులు తీసుకొని వారి విద్యా పట్ల ప్రత్యేక కార్యచరణ ఏర్పాటు చేసి ఉపాధ్యాయ బృందం కృషి చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం సోమయ్య, తల్లిదండ్రులు చీకటి జగదీష్‌గౌడ్, దొమ్మాటి భాస్కరాచారి, మల్యాల అశోక్, కొల్లూరు లావణ్య, గుండ భిక్షం, స్వప్న పద్మ, ఉపాధ్యాయులు బుచ్చి రామయ్య, వెంకటేశ్వర్లు, యాదగిరి, రమేష్, సునీల్ కుమార్‌లు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం..

సీఐ బాబురావు

నవతెలంగాణ-గూడూరు

పోలీస్ అమరవీరుల దినోత్సవం అక్టోబర్ 21 సందర్భంగా తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రెండు క్యాటగిరీలలో విద్యార్థులకు పలు అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహిం చనున్నట్లు విద్యా ర్థులు దరఖాస్తు చేసుకోవాలని సీఐ బాబురావు శనివారం తెలిపారు. 8వ తరగతి నుండి 12 తరగతుల విద్యార్థులకు ట్రాఫిక్, మొబైల్ ఫోన్ యొక్క న్యాయబద్ధమైన వినియోగం, డిగ్రీ విద్యార్థులకు తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ స్టేట్‌గా మార్చడంలో నా పాత్ర అనే అంశాలపై వ్యాసరచన పోటీలు ఆన్‌లైన్‌లో నిర్వహించబడునని, వ్యాసరచన పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఈనెల 27వ తేదీ వరకు గడువు ఉందని, కావున ఆసక్తికల అభ్యర్థులు ఈలింక్‌లో https://forms.gle/iNv6Y5msJjW8W1Uj7 దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ప్రజా రైతాంగ వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలి



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

నవతెలంగాణ-బయ్యారం:

కేంద్ర ప్రభుత్వం అవలంభించే ప్రజా, రైతాంగ వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని వేజెళ్ళ సైదులు రావు భవనంలో నిడికొండ చంటి అధ్యక్షతన సీపీఐ(ఎం) మండల కమిటి సమావేశం జరిగింది. ఈసమావేశంలో శ్రీనివాస్‌తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ పేరుతో చట్టాలను మారుస్తూ ఆదానికి నాలుగున్నర లక్షల ఎకరాలు భూమిని కట్టబెట్టడం సిగ్గు చేటని విమర్శించారు. రెండు సంవత్సరాల క్రితం చారిత్రాత్మకమైనా రైతాంగ పోరాటానికి తలొగ్గి ఇచ్చిన హామీలను నేటికి అమలు పరచ లేదన్నారు. మోడి ప్రభుత్వం కేవలం అధికారం నిలుపుకోవడం కోసం అవ సరమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు తప్పా ప్రజలకు లబ్ధి చేకూరే చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడం కోసం కేంద్రంతో మెతకవైఖరి అవలంభిస్తున్నారన్నారు. రాహుల గాంధీ బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతుంటే సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వంలో రాష్ట్ర హక్కులు, నిధుల కొరకు పోరాటం చేయకుండా దాటవేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన విధంగా ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా రూ.రెండు లక్షల రుణమాఫీ చేయలేదని, రైతులను బ్యాంకు అధికారులు తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఆనందరావు, మోహన్, యాకూబ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ

ఎమ్మెల్యే ఓటు, యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-గూడూరు

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో, విద్యారంగ అభివృద్ధిలో నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కృషి ఎంతో ఉందని మరల ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించు కుందామని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ అన్నారు. శనివారం గూడూరు మండలంలో ఎమ్మెల్సీ ఓటు నమోదు, సభత్వ నమోదు కార్యక్రమాలలో భాగంగా గురుకులాలు, కళాశాలలు, పలు ఉన్నత పాఠశాలలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొనుగోడు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి చట్ట సభల్లో ఉపాధ్యాయ ప్రతినిధిగా ఉంటూ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు కావడంలో ముఖ్యపాత్ర వహించారని, అదేవిధంగా కేజీబీవీ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, గురుకుల పాఠశాలలో నెల



కొన్న పలు సమస్యల పట్ల స్పందించి ప్రశ్నించే గొంతుక గా ఉంటూ వాటి పరిష్కారానికి కృషి చేశారన్నారు. ప్రభుత్వాలు ఏవైనా ఉపాధ్యాయులకు నోట్లో నాలుకగా ఉంటూ ఏసమస్య వచ్చినా వారికి అండగా నర్సిరెడ్డి నిలిచారని, తన నియోజకవర్గ అభివృద్ధి నిధులను మొత్తం పాఠశాల అభివృద్ధికే కేటాయించారని, ప్రభుత్వం ఇస్తున్న వేతనాన్ని కూడా సంఘానికి కేటాయించి కేవలం తన ఉపాధ్యాయ పెన్షన్‌తో మాత్రమే జీవితాన్ని కొన సాగిస్తూ నేటి సమాజానికి. ఆదర్శంగా నిలిచారన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి ఎమ్మెల్సీ గా అలు గుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ స్థానానికి గాను ఎమ్మెల్సీ ఓటర్ నమోదుకు షెడ్యూల్ రిలీజ్ చేయడం జరిగిందన్నారు. నవంబర్ 6 వరకు కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ ఉంటుందని అదే నెల 23న తుది జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు. ఓటర్ జాబితాపై అభ్యంతరాలను డిసెంబర్ 9వతేదీ వరకు కొనసాగుతుందన్నారు పూర్తి జాబితా డిసెంబర్ 30న విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు జనవరి చివరలోగాని ఫిబ్రవరి మొదటి వారంలో గాని జరిగే అవకాశం ఉందన్నారు. అందువల్ల యూటీఎఫ్ కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ఓటు నమోదు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో జరగబోయే పోరాటాలకు మన ఎమ్మెల్సీ స్థానం కీలకం కాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈసమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ధనసరి రమేష్, జిల్లా కార్యదర్శి భిక్షపతి, గూడూరు మండల ప్రధాన కార్యదర్శి తేజావత్ రవీందర్, కార్యదర్శి దేవేందర్‌లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

చట్ట ప్రకారం ఏడాదిలో వంద రోజుల పని కల్పించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుర్ర మహేష్

నవతెలంగాణ-మహబూబాబాద్

చట్ట ప్రకారం ఏడాదిలో కనీసం వందరోజుల పని కల్పించాలని జిల్లాలో 35 నుంచి 45 రోజులు పని కల్పించలేకపోయారని మహబూబాబాద్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుర్ర మహేష్ విమర్శించారు. శనివారం మహబూబాబాద్ మండలం వేమునూరు గ్రామంలో కూలీలను ఉద్దేశించి వారు మాట్లాడారు. ఈకార్యక్రమానికి పులి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. జాబ్ కార్డు ఉన్న ఉపాధి పనిలో సగం కుటుంబాలు పాల్గొన లేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి శాఖ కూలీలను పనికి దూరం చేసే ఆటంకాలు కల్పిస్తుందన్నారు. ఆధార్ కార్డు, జాబ్ కార్డు నెంబరు బ్యాంక్ ఎకౌంట్‌తో అనుసంధానం కాకపోవటం ప్రధాన సమస్యగా మారిందన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏడుస్నర కోట్ల పేదల ఉపాధి కార్డులు తొలగించిందన్నారు. పని ప్రదేశంలో ఆన్‌లైన్ మాస్టర్ తప్పనిసరి చేయడం ద్వారా పేద అక్షరాస్యత లేని కూలీలకు ఇబ్బందిగా ఉందన్నారు. పని ప్రదేశంలో నెట్వుక రాకపోవడం, సిబ్బంది మాస్టర్ వేయ లేకపోవడం, రికార్డుల్లో కూలీల సంఖ్య తగ్గిపో తుందన్నారు. కనీస కూలి రూ.125 మించడం లేదన్నారు. వ్యవసాయ పనులు లేని సమయంలో పేదలకు ఉపాధి పనులు కల్పించాలనే లక్ష్యాలు నీరుగారి పోతున్నాయన్నారు. ఉపాధి హామీ కేంద్ర ప్రభుత్వం ఏటేటా నిధులు తగ్గిస్తుందని, ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం నిధులు పెంచి వంద రోజులకు పైగా పనులు కల్పించి పట్టణ



ప్రాంతాల్లో పేదలకు ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు. ఏబీ పీఎస్ సిస్టమ్‌ను తొలగించాలని, పని ప్రదేశాల్లో కూలీలకు అణువుగా మాస్టర్ కొనసాగాలని, కనీస వేతనాలు ఉపాధిలో పనులలో ఇవ్వాలన్నారు. ఈకార్య క్రమంలో హర్సింగ్, చావలి, లచ్చమ్మ, భద్రమ్మ, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలి



ఈనెల 25న జరిగే మండల మహాసభను జయప్రదం చేయాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్

నవతెలంగాణ-గార్ల:

రైతు లకు రూ.రెండు లక్షల లోపు రుణాలను పూర్తి స్థాయిలో తక్షణమే మాఫీ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక మంగపతిరావు భవనంలో ఇమ్మడి గోవింద్ అధ్యక్షతన శనివారం జరిగిన సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు రూ.రెండు లక్షల రుణాలు పూర్తి స్థాయిలో మాఫీ కాకపోవడంతో రైతులు బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అధికార పార్టీ ఏకపక్షంగా ఇందిరమ్మ కమిటీలను అధికారుల ప్రమేయం లేకుండానే కమిటీలు వేస్తుందని మండిపడ్డారు. ఇందిరమ్మ కమిటీలో అన్ని పార్టీ లకు అవకాశం కల్పించాలని అధికార పార్టీని డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు పత్తి, మిర్చి పంటలు దెబ్బతింటున్నాయని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులు లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 25వ తేదీన స్థానిక నిక వర్తక సంఘం భవనంలో జరిగే సీపీఐ(ఎం) మండల మహాసభను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈసమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా, మం డల నాయకులు బి.హరి, జి.రాజారావు, కె.ఈశ్వర్, లింగం, ఎ.వీరాస్వామి, ఐ.గోవింద్, ఎ.సత్యవతి, ఎం.నాగమణి, టి.రమా, సీహెచ్.ఎ ల్లయ్య, బి.ఉపేందర్‌రెడ్డి, బి.లోకేశ్వరావు, జి.శ్రీను, మౌలానా, సీహెచ్.మౌనిక, క్రైబాబు, రామకృష్ణ, ఎస్.నాగరాజు తదితరులున్నారు.

కల్లుగీత కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

కేజీ కేఎస్ మండల ప్రధాన కార్యదర్శి శీలం సత్యనారాయణ

నవతెలంగాణ-నెల్లికుదురు



కల్లుగీత కార్మికుల సమస్యలను తక్షణమే ప్రభుత్వాలు పరిష్కరించాలని కల్లుగీత కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి శీలం సత్యనారాయణ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామంలో ఆగ్రామ సొసైటీ అధ్యక్షుడు పల్లె వెంకట్ రాములు ఆధ్వర్యంలో జెండాను ఎగరవేసి మండలంలోని వివిధ గ్రామాలలో కేజీ కేఎస్ జెండాను ఆవిష్కరించే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలలో కేజీకేఎస్ సంఘం ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికుల సంఘం 67 వార్షికోత్సవం ఘనంగా నిర్వహిం చుకున్నామన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా తక్షణమే అందించాలని కోరారు. గౌడ్‌లకు సేఫ్టీ మోకులనూ అందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామ సొసైటీకి పది ఎకరాల భూమిని ఇచ్చి గౌడ కులస్తులను ఆదుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మెరుగు సత్యనారాయణ, పల్లె వెంకటరాములు, కార్యదర్శి గొల్లపెల్లి సురేష్, మాజీ పెద్దగౌడ్ పెరుమాండ్ల సాయిలు, ఆగ్రామ మాజీ సర్పంచ్ అశోక్‌లు పాల్గొన్నారు.

తాటి చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

తొర్రూరు ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-తొర్రూర్



గౌడ కులస్తులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తాటి చెట్లను తొలగించిన వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గునగంటి మోహన్ డిమాండ్ చేశారు. శనివారం సంఘం ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా మోహన్ మాట్లాడుతూ నరసింహులపేట మండలం బొజ్జన్నపేట గ్రామంలో గౌడ కులస్తులకు సంబంధించిన తాటి చెట్లను ఆ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా జేసీబీతో తాటి చెట్లను తొలగించారని, ఈవిషయంపై ఈనెల 8న తొర్రూరు ఎక్సైజ్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా గౌడ కులస్తులపై కేసులు పెట్టారని ఆరోపించారు. కావున చెట్లు నరికిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దొరికిన రామన్న, మండల అధ్యక్షుడు ధీకొండ మధు గౌడ్, ప్రధాన కార్యదర్శి నలమాస శ్రీను, నాయకులు మెరుగు కృష్ణ, మెరుగు వెంకన్న, రాంపల్లి రమేష్, అశోక్, వీరన్న, శ్రీను, ఏకాంబ్రం యాకన్న, రమేష్, సారయ్య, మల్లయ్య, భిక్షపతి, రవి, వెంకన్నలు పాల్గొన్నారు.

రైతులు విధిగా కెపాసిటర్లను అమర్చుకోవాలి

తొర్రూర్ డీఈ మధుసూదన్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



రైతులు తమ కరెంటు మోటార్లకు విధిగా కెపాసిటర్లను అమర్చుకోవాలని తొర్రూర్ డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్ అన్నారు. శనివారం ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ఖానాపురం గ్రామంలో విద్యుత్ శాఖ-పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డీఈ మధుసూదన్ పొలాల్లో ఉన్న అగ్రికల్చర్ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ రైతులు తమకు మిడిల్ పోల్స్ కావాలని కోరగా వీలైనంత త్వరగా ఆ పనుల్ని చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ కు సంబంధించి ఏ సమస్యనైనా తమకు తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలియజేశారు. రైతులందరూ తప్పనిసరిగా కెపాసిటర్లను బిగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో తొర్రూరు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ చలపతిరావు, తొర్రూరు సబ్ ఇంజనీర్ సుధాకర్, స్థానిక సిబ్బంది రైతులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని గుడిబండ తాండా గ్రామంలో పర్యటించి విద్యుత్ కనెక్షన్ లేని వినియోగదారులందరూ రూ.938 చెల్లించి తమ సర్వీసును క్రమబద్ధీకరించుకొని గృహ జ్యోతి పథకంలో నమోదు చేసుకోవాలని కోరారు.

క్షేత్ర స్థాయిలో పంటల పరిశీలన

నవతెలంగాణ-పెద్దవంగర:



మండలంలోని కొరిపల్లి గ్రామంలో శనివారం ఏడీఏ విజయ్‌చంద్ర క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించారు. ఈ-క్రాప్ నమోదు, రైతులు వేసిన పంట వివరాలపై ఆరా తీశారు. ఈసందర్భంగా అయన మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామితో కలిసి మాట్లాడుతూ.. ఈ-క్రాప్ నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం నుంచి నష్టపరిహారం, ఇన్సూరెన్స్ ప్రొక్యూర్మెంట్, ఇతర ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని తెలియజేశారు. కాలానుగుణంగా ఆధునికతను అందిపుచ్చుకొని వ్యవసాయంలో వృద్ధి సాధించాలన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి అవకతవకలు జరగకుండా అర్హులైన ప్రతి రైతుకు లబ్ధి చేకూరేలా కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈవో యశస్వినీ, రైతులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

నవతెలంగాణ-కొత్తగూడ



మండలంలోని ఎరువుల దుకాణాలైనా కొత్తగూడలో ఒడీసీఎంఎస్ వెంకటేశ్వర మల్లికార్జున, కోనాపురంలో వెంకటేశ్వర, పొగుళ్లపల్లి పీఏసీఎస్‌ను జిల్లా వ్యవసాయ అధికారిని విజయనిర్మల పరిశీలించారు. దీనిలో భాగంగా ఎరువుల దుకాణంలో భౌతిక నిల్వలను ఈ-పాస్ స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. అదేవిధంగా ఓటాయి గ్రామంలో వరి సాగు చేసిన పంటలను పరిశీలించి వరి కోతల అనంతరం తీసుకోవలసిన జాగ్రత్తలు, వరి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొచ్చేటప్పుడు పాటించవలసిన నియమాలను రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జె.ఉదయ్ ఏఈఒ రాజు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి


మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ మట్టా సరిత

నవతెలంగాణ-తొర్రూరు



విద్యార్థిని విద్యార్థులు పాఠశాల, కళాశాల స్థాయి నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తొర్రూర్ మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ మక్కా సరిత అన్నారు. శనివారం స్థానిక మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల కళాశాల లో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వసతిగృహంలో గల సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థినిల ఆరోగ్యం, పరిశుభ్రత పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ వనజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంజయ్యకు గోల్డ్ మెడల్ ప్రధానం



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణస్టేట్ పోలీస్ అకాడమీ ఈనెల 16 నుంచి 19 వరకు జరిగిన తెలంగాణ స్టేట్ ఫస్ట్ పోలీస్ డ్యూటీ మీట్ లో భద్రా ద్రి జోన్ మహబూబాబాద్ జిల్లా బీడీ టీమ్‌లో పనిచేస్తున్న కె.అంజయ్యకు రూమ్ సెర్చ్ లో గోల్డ్ మెడల్ లభించినట్లు ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ తెలిపారు. ఎవరైనా వీఐపీలులు, వీవీఐపీలు ఒక ప్రదేశానికి వచ్చినప్పుడు వాళ్ల వుండే రూమ్‌ని ఎలాంటి అనుమానస్పద వస్తువులు ఉండకుండా చూసు కునే విధానంలో తెలంగాణ రాష్టం నుండి 7 జోన్లు 5 కమిషనర్ రేట్స్ పాల్గొన్నాయి. మనజిల్లాకు గోల్డ్ మెడల్ రావడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈసందర్భంగా ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్ ఆర్ఐ డ్మిన్, డీఎస్పీలు అంజయ్యకు అభినందనలు తెలియజేసారు.

అనాథ పిల్లలకు నిత్యవసర సరుకులు అందజేత..

నవతెలంగాణ- కురవి



ఇబ్బందులలో ఉన్న అనాథ పిల్లలకు నేనున్నానని నిత్యవసర సరుకులు అందించి చేయూత నందించిన యూట్యూబర్ రఘు అభినందనీయుడని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. కురవి శివారులోని సీపీఐ కాలనీలో యూట్యూబర్ రఘు దాత శ్రీకాంత్ రెడ్డి కుమారుడైన సిద్ధాంతరెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి, వారి సహకారంతో తండ్రి తల్లి లేని ఇద్దరు చిన్నారులను పోషించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న వృద్ధురాలైన వాగుల పుల్లమ్మకు రెండు నెలల నిత్యవసర వస్తువులను అందించారు. ఈసందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ యూట్యూబర్ రఘు ఎక్కడ ఎవరికి ఇబ్బందులు వచ్చినా వారి సమస్యలను దాతలకు చేరవేసి వారి సహాయ సహకారాలతో పేద అనాథలను ఆదుకోవడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సహాయకారిగా ఉంటుందని, వీరికి నిత్యవసర వస్తువులే కాక ఇతర దాతలచే పిల్లలకు కొత్త దుస్తులు గ్యాస్ సిలిండర్ అందిస్తానని మాట ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కురవి గ్రామ కార్యదర్శి తురక రమేష్, కురియాల వీరన్న, వెంకటమ్మ సరస్వతీ, గట్ల విజయ, నందిగామ జానకి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

6

వరంగల్-ములుగు

ఆదివారం అక్టోబర్ 20, 2024

మిత్రుని కుటుంబానికి స్నేహితుల అండ

నవతెలంగాణ- నెక్కొండ



స్నేహితుడు బతికున్నంత కాలమే స్నేహం కాకుండా మిత్రుడు చనిపోయిన ఆ కుటుంబానికి అండగా నిలుస్తామని తోటి మిత్రులు నిరూపించారు. నెక్కొండ మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో సూత్రపు మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా దశదినకర్మకు హాజరైన 2008-2009 బ్యాచ్ 10వ తరగతి మిత్రులు స్నేహితుని పిల్లలు శ్రీవల్లి, శ్రీ వేణి పేరిట రూ.55వేలు బ్యాంక్ లో ఫిక్సిడ్ డిపాజిట్ చేసి బాండ్లను అందించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు సలిం పాషా, రామారపు రాము, కనకం రాజేష్, శ్వేతా, ఎస్డి తైసిన్, రాజు, షేక్ సమీర్, మహేష్, రమేష్, రాపాక విజయ్, సురేష్, రవికుమార్, సందీప్, వెంకటేష్, నరేష్, రజనీకాంత్ పాల్గొన్నారు.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని రోళ్లక ల్లో శనివారం నవజీవన్ సొసైటీ రోళ్లకల్ అధ్యర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా నవజీవన్ సొసైటీ అధ్యక్షులు బానోత్ వెంకన్ననాయక్ మాట్లాడారు. రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నవజీవన్ సొసైటీ ఉపాధ్యక్షులు బొబ్బాల లింగారెడ్డి, మూడు హరి, కొల్లూరి దేవేందర్, నాంపెల్లి రవీందర్, ఆకారపు రాములు, గాలి స్వామి, డైరెక్టర్స్ రామమూర్తి సిఈఓ మూడు భాస్కర్, సెంటర్ ఇంచార్జి దాడి లింగయ్య, సొసైటీ ఇంచార్జి రైతులు రాములు, సింగ్య, శ్రీను పాల్గొన్నారు.

లేబర్ కార్డుపై ఉచిత వైద్య పరీక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండలో ఆదివారం ఉద యం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు లేబర్ డిపార్ట్మెంట్ సిఎస్‌సి వారి నేతత్వంలో స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో 50రకాలకు పైగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ స్పెషల్ ఆఫీసర్ టి వెంకటస్వామి తెలిపారు.

పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నిక

నవతెలంగాణ-చెన్నారావుపేట





పంచాయతీ కార్యదర్శుల సంఘం చెన్నారావుపేట మం డల నూతన కమిటీని శనివారం మండల పరిషత్ కార్యా లయంలో ఎన్నుకు న్నారు.గౌరవ అధ్య క్షులుగా తిప్పని చేరాలు, అధ్యక్షులుగా గోడిశాల వికాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బాదావత్ నిట్టు, ఉపాధ్యక్షులుగా గడ్డ ప్రమీల, కోశాధికారిగా పాపయ్యపేట కత్తెరపల్లి రాజు, కార్యవర్గ సభ్యులుగా రంజిత్ కుమార్, రాజ్ కుమార్, శ్యాం ప్రసాద్, శ్యామ్, ఉష, స్వరాజ్యం, అనిత, జ్యోతి, మమత, శ్రీనాథ్, నరసింహ రాములు, వీరన్న కృష్ణంరాజు, మహేష్, అవినాష్, రవిని ఎన్నుకున్నట్లు ప్రకటించారు.



అరుణోదయ సమైక్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్

నవతెలంగాణ-కాశిబుగ్గ

నర్సంపేటలో నేడు (ఆదివారం) జరుగుతున్న అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని న్యూడెమోక్రసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఖిలా వరంగల్ పెట్రోల్ పంపు వద్ద రాష్ట్ర జనరల్ కౌన్సిల్ గోడ పత్రికను ప్రజా సంఘాల నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు, గంగ్రతి హరిబాబు, బన్న నర్సింగం, సాంబయ్య, ఇనుముల కష్ణ, ఎండీ అక్బర్, అమర్ పాల్గొన్నారు.

ఏనుగల్లు ఏఈగా రమేష్

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండలంలోని ఏనుగల్లుకు విద్యుత్ నూతన ఏఈగా రమేష్ బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన రవి వరంగల్‌లోని శంభునిపేటకు బదిలీ అయ్యారు. అతని స్థానంలో రమేష్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈయన ఎల్‌టిఅండ్ సిటీ విభాగంలో వరంగల్‌లో ఏఈగా పని చేశారు. ఈయన శనివారం భాద్యతలు చేపట్టారు.

రిటైర్డ్ ఉద్యోగుల బెన్‌ఫిట్స్‌ను విడుదల చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

రిటైర్డ్ ఉద్యోగుల బెన్ ఫిట్స్‌ను వెంటనే విడుదల చేయాలని వరంగల్ జిల్లా విశ్రాంత ఉద్యోగుల ప్రతినిధి జూకంటి సత్య నారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో శని వారం ఆయన మీడి యాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వంలో మార్చి 2024 నుండి ఆగస్టు 2024వరకు వరంగల్ జిల్లా నుండి పదవీ విరమణ పొందిన 90 మంది ప్రభుత్వ ఉద్యోగులు, మొత్తం ఉమ్మడి జిల్లాలో 437మందికి బెన్‌ఫిట్స్ సకాలంలో అందక పలు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. రూ.30లక్షల నుండి రూ.70లక్షల వరకు రావాల్సిన బెనిఫిట్స్ గురించి అధికారులు ఫైళ్లు పంపుతున్నప్పటికీ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ క్లియర్ చేయడం లేదన్నారు. పదవీ విరమణ పొంది ఏడు నెలలు దాటినా ఎలాంటి బెన్ ఫిట్స్ అందలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అందించే దిశగా కషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీ సింగరేణి మినీ ఫంక్షన్ హాల్ నందు ఈనెల 21న సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరం మాతా ఆయుర్వేదిక్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుందని,ఈ అవకాశాన్ని సింగరేణి కార్మికులు, కుటుంబీకులు, పట్టణవాసులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



అధిక లోడ్‌తో వెళ్తున్న మూడు ఇసుక లారీలను పట్టివేత

నవతెలంగాణ-మహదేవపూర్

అధికలవడితో వెళ్తున్న మూడు ఇసుక లారీలను పట్టుకున్న మహాదేవపూర్ ఎస్సై కే పవన్‌కుమార్ శనివారం రాత్రి తన సిబ్బందితో కలిసి ఎల్ అండ్ టి రోడ్డు మేడిగడ్డ వద్ద వాహన తనిఖీలను చేపడుతుండగా అప్పుడే పెద్దంపేట పంకేన క్వారీ నుంచి వస్తున్న ఇసుక లారీలను ఆపి వాటి వే బిల్లులను తనిఖీ చేయగా, నిర్దేశించిన బరువు కంటే అధిక ఇసుకను కలిగి ఉన్నాయని అనుమానం వచ్చి, ఎస్ఐ కుదురుపల్లి వద్ద ఇసుకతో కూడిన లారీలను బరువు తూగించగా మూడు లారీలు నిర్దేశించిన బరువు కంటే అధిక లోడు ఇసుకను కలిగి ఉన్నాయి. వెంటనే ఎస్ఐ ఆ లారీలను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నవతెలంగాణ-సంగెం



నిరుపేదలకు పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని, అర్హు లైన పేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 50మంది లబ్ధిదారులకు 14లక్షల96వేల విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను, 17వ డివిజన్‌కు చెందిన 87మంది లబ్ధిదారులకు 87లక్షల ఒక వెయ్యి 92రూపాయల విలువ గల కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు నిలుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు మొత్తం కళ్యాణలక్ష్మి ద్వారా 1183 మందికి 11కోట్ల 84లక్షల 37వేల 228 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశామన్నారు. సీఎంఆర్‌ఎఫ్ పథకం ద్వారా 755 మంది లబ్ధిదారులకు 2కోట్ల 35లక్షల 07వేల 500రూపాయలను, ఎల్‌ఓసి పథకం ద్వారా 57మందికి 1కోటి 04లక్షల 45వేల రూపాయల విలువ గల చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహాయంతో పంపిణీ చేసామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజకుమార్, ఎంపీడీఓ రవీందర్, సొసైటీ చైర్మన్ దోమ్మటి సంపత్, మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, నాయకులు మాధవరెడ్డి, జనగాం రమేష్, నరసింహ నాయక్, కిషోర్ యాదవ్, మెట్టుపల్లి రమేష్, కేశవులు, శ్రీనివాస్, అప్పల కవిత పాల్గొన్నారు.

పెండింగ్ బోధన ఫీజులు, ఉపకారవేతనాల విడుదల చేయాలి

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, నిరసన ధర్నా

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.7700 కోట్ల ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ, బీఈడీ కోర్సుల విద్యార్థుల బోధన, ఉపకారవేతన ఫీజు బకాయిలను సత్వరమే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శనివారం భూపాలపల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి భవన్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్ మాట్లాడుతూ... ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రారంభించి, అమలు చేసిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకానికి తూట్లు పొడుస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి విద్యార్థుల పట్ల నిర్లక్ష్య వైఖరి విడనాడాలని అన్నారు. విద్యార్థులను ఓట్లతో ముడిపెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పరిస్కార దిశగా అడుగులు వేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య శాఖ మంత్రి గా ఇతర అంశాలపై దష్టి సారిస్తున్నారే తప్ప, విద్యారంగ సమస్యలపై సమీక్ష చేయకపోవడం బాధాకరమన్నారు. మూడేండ్లగా సంక్షేమ విద్యార్థులకు ఫీజులు విడుదల చేయకపోవడంతో ఆందోళన చెందుతున్నారని అన్నారు.ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 1400 ఇంటర్ కళాశాలల్లో 9లక్షల మంది విద్యార్థులు ఉన్నారని, 944 డిగ్రీ కళాశాలల్లో 6లక్షల మంది విద్యార్థులు, 262 ఇంజనీరింగ్ కాలేజీల్లో ఒక లక్షా 20వేల మంది విద్యార్థులు, 200 పీజీ కళాశాలల్లో 20వేల మంది విద్యార్థులు ఉన్నారని ప్రధానంగా ఉపకార వేతనాల మీదే ఆధారపడి ఉన్నత విద్య అభ్యసిస్తున్నారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వన్ టైం సెటిల్మెంట్ అని ప్రైవేట్ కళాశాలలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నదని విమర్శించారు. ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో రాష్ట్రంలో వందలాది ప్రైవేట్ కళాశాలలు అనేక సమస్యలు ఎదు ర్కొంటున్నారని అన్నారు. ప్రధానంగా అధ్యా పకుల జీతభత్యాలు, కళాశాలల నిర్వహణ తదితర సమస్యలను పరిష్కరించి రాష్ట్రంలో విద్యా రంగ బలోపేతానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఆరబోయిన వెంకటేష్, రమేష్ చారి, కూనూరి భగత్, తిరుపతి, మహేందర్ లతో పాటు బాధిత విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు టీ షర్టుల పంపిణీ

నవతెలంగాణ-నల్లబెల్లి

విద్యార్థులకు జేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీ షర్టుల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. మండలంలోని నందిగామ ఉన్నత పాఠశాలలో జేడీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జైన్ ఫర్ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలోని 108మంది విద్యార్థులకు టీ షర్టులను జెడి ఫౌండేషన్ స్టేట్ కన్వీనర్ పింగిలి కవితారెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ మాట్లాడుతూ జెడి లక్ష్మీనారాయణ వ్యక్తిత్వము వారు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని సమాజాభివద్ధికి తోడ్పడాలని జెడి ఫౌండేషన్ స్టేట్ కన్వీనర్ కవిత రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు యాకూబ్‌రెడ్డి, శ్రీధర్, ఉమా, అనిల్, రమాదేవి, శ్రీనివాస్, కిషన్, అరుణ, సుచరిత, సబిహాబాను, నాగరాజు, రాము, రాంబాబు, స్వప్న, వీరాచారి, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థుల భవిష్యత్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంటుందని, ఎల్లప్పుడూ వారు కీలకపాత్ర పోషించాలని జెడ్పీఎస్ఎస్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు తెలి పారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో తల్లి దండ్రుల, ఉపాధ్యా యులకు మూడో శనివారం సందర్భంగా పేరెంట్-టీచర్ సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ విద్య, దాని సంబంధిత కార్యకలాపాల ప్రయోజనాల కోసం, ఉపకార వేతనాలు, ఉన్నత విద్యాసంస్థలకు,ఉద్యోగ నియామక సంస్థలకు (ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రి)ఐడి కార్డును ప్రతి విద్యార్థి కలిగి ఉండాలని, దానికి తల్లిదండ్రులు అంగీకారం తెలపాలని కోరారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల నోట.. బోనస్ మాట

సన్నాలకు రూ.500 చెల్లింపుపైనే చర్చ
33 రకాలకే వర్తింపు
ఏఈవోలు నిర్ధారిస్తేనే వరి ధాన్యం తూకం

నవతెలంగాణ-మల్హర్‌రావు



బోనస్.. బోనస్..ఎక్కడా చూసినా రైతుల నోట ఇదే మాట. సన్నాలకు మాత్రమే బోనస్ వర్తింప జేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రైతులు రెండు రోజులుగా వరి కోతలు చేపడుతున్నారు. కోయించిన వారు సన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ఆరబెడుతున్నారు. ఏ రకం ధాన్యానికి బోనస్ ఇస్తారో అనే సందిగ్ధంలో రైతులు డైలామాలో పడ్డారు. మండలంలో పదివేల ఎకరాల్లో సన్న ధాన్యం సాగు చేశారు. కానీ ఏయే రకానికి బోనస్ ఇస్తారో తెలియని పరిస్థితి నెలకొంది.

గింజ పొడవు, వెడల్పు ఆధారంగా..

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ.500 బోనస్ చెల్లించేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. సన్న ధాన్యానికి సంబంధించి 33రకాలకు మాత్రమే వర్తింపజేసింది. కొనుగోలు కేంద్రాల్లో ఏఈవోలు సన్నాల నాణ్యతను నిర్ధారించిన తర్వాతే నిర్వా హకులు ధాన్యం కాంటా పెడుతారు. ధాన్యం గింజ పొడవు 6మిల్లీమీటర్ల కంటే తక్కువ, వెడల్పు 2మిల్లీమీటర్ల కంటే ఎక్కువ కాకుండా ఉండాలి. తేమ 17శాతానికి మించనప్పుడు మాత్రమే కాంటా వేసేం దుకు నిర్వాహకులకు అనుమతిస్తారు.

ఈ రకాలకే వర్తింపు...

సిద్ధి(డబ్ల్యూజీఎల్-44), కంపసాగర్ వరి-1(కేపీ ఎస్-2874), సాంబమసూరి (బీపీటీ-5204), జగిత్యాల వరి-3(జేజీఎల్- 27356), జగి త్యాల వరి-2 (జేజీఎల్-28545), వరంగల్ సాంబ(డబ్ల్యూజీఎల్-14),వరంగల్ సన్నాలు (డబ్ల్యూజీఎల్- 32100), 2 (-11470), పొలాస ప్రభ (జేజీఎల్-384), కష్ణ(ఆర్ఎన్ఆర్- 2458), మానేరు సోనా (జేజీఎల్-3828), తెలంగాణ సోనా (ఆర్ఎస్ఆర్-15048), వరంగల్ వరి- 1119. కూనారం వరి-2(కేఎన్ఎం-1638), వరం గల్ వరి-2(డబ్ల్యూజీఎల్-962), ఎంటీయూ -1271, రాజేంద్రనగర్ వరి-4(ఆర్ఎన్ఆర్- 21278), కూనారం వరి-1(కేఎన్ఎం-733), జగిత్యాల సన్నాలు (జేజీఎల్-1798). జగిత్యాల సాంబ (జేజీఎల్-3844), కరీంనగర్ సాంబ (జేజీఎల్-3855), అంజన(జేజీఎల్-11118), నెల్లూరి మ సూరి(ఎన్ఎల్ఆర్- 34449), ప్రత్యుమ్న (జేజీఎల్-17004), సుగంధ సాంబ (ఆర్ఎస్ఆర్-2465). శోభిని(ఆర్ఎస్ఆర్-2354), సోమనాథ (డబ్ల్యూ జీఎల్-347), ఆర్ఎన్ఆర్-31479(పీఆర్స్), కేప్ ఎస్-6251(పీఆర్స్), జేజీఎల్-33124(పీఆర్స్), హెచ్ఎంటీ సోనా, మార్టేరు సాంబ (ఎంటీయూ-1224), మార్టేరు మసూరి (ఎంటీయూ-1262)లకు ఇవ్వనున్నట్లుగా తెలుస్తోంది.

మహాసేన ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా మోతీలాల్

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహాసేన గిరిజన విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన భూక్య మోతీలాల్ నాయక్ నియమితులయ్యారు. శనివారం నగరంలోని రత్న హోటల్‌లో జరిగిన సమావేశంలో మహాసేన జాతీయ అధ్యక్షుడు కొంగర అనిల్ కుమార్ మోతిలాల్ నాయక్‌కు నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ దళిత బహుజనులకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా మహాసేన పని చేస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలను సంఘటితం చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి మహాసేన కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని గిరిజనులు ఏకం చేసి వారి సమస్యలు పరిష్కరించే విధంగా మోతిలాల్ తగిన కషి చేస్తారని ఆకాంక్షించారు. సమావేశంలో మహాసేన నాయకులు ప్రభాకర్, ఉదయ్ కుమార్, రవి, సుభాని, ప్రసన్న కుమార్, మమత, మాధవి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఆర్టీసీ మెకానిక్ మృతి

నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని వడ్లకొండకు చెందిన ఆర్టీసీ మెకానిక్ మల్యాల రవి(45) హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. రవి తొర్రూర్ ఆర్టీసీ డిపోలో మెకానిక్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 12న డ్యూటీ ముగించుకుని పర్వతగిరి నుంచి తన ద్విచక్ర వాహనంపై వడ్లకొండకు వెలుతుండగా మండల కేంద్రంలోని స్థానిక పెట్రోల్ పంపు వద్ద మరో టూవీలర్ ఎదురుగా వచ్చి డీకొట్టింది. ఈ క్రమంలో ఇరువురికి తీవ్ర గాయాలు కాగా 108లో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. రవి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ నిమ్స్‌కు రెఫర్ చేయడంతో అక్కడికి తీసుకెళ్లి చికిత్స చేయిస్తున్న క్రమంలో పరిస్థితి విషమించి మృతి చెందాడు. రవి అన్న దేవేందర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాహనం ఢీకొని యువకుడు మృతి

నవతెలంగాణ-నర్సంపేట

బొలెరా ట్రాలీ ఢీకొని ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువకుడు మృతి చెందాడు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మేయిన్ రోడ్డుపై ఖాదర్ ఖాన్ (18) అనే యువకుడు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అదే సమయంలో వెనుక నుంచి టీఎస్ 02 యుడీ 6449 అనే నెంబర్ గల బొల్లేరా ట్రాలీ వాహనం ఢీకొన్నది. పక్కనే డివైడర్‌కు ద్విచక్ర వాహనం ఢీకొనగా యువకుడు ఖాదర్ ఖాన్ తలపై బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటనపై సీఐ రాంమూర్తి కేసు నమోదు చేసుకుని శవాన్ని పంచనామా చేసి మార్చురికి పంపించినట్లు చెప్పారు. మృతుడు ఖాదర్‌ఖాన్ రాజస్థాన్‌కు చెందినవాడు. రెండేండ్లగా పట్టణంలోని ఓ చెప్పుల షాపులో వర్కర్‌గా పని చేస్తున్నాడు.

సకాలంలో రేషన్ అందేలా చర్యలు చేపట్టాలి

యువైఎస్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వం పేద ప్రజల ఆకలి తీర్చడానికి అందిస్తున్న రేషన్ బియ్యం లబ్ధిదారులకు సకాలంలో అందేలా రెవెన్యూ అధికారులు రేషన్ డీలర్లపై చర్యలు చేపట్టాలని యువైఎస్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ శనివారం ఒకప్రకటనలో కోరారు. ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ బియ్యం పంపిణీలో రేషన్ డీలర్లు భారీ అవకతవకలకు పాల్పడుతున్నట్లుగా ఆరోపించారు. మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న రేషన్ డీలర్లు బియ్యం కోసం షాపుల వద్దకు వెళ్తే సాంకేతిక సమస్య ఉందని ప్రజలకు తిప్పి పంపిస్తున్నారన్నారు. అంతేకాకుండా బియ్యానికి బదులు నగదు లేదా ఇతర వస్తువులు అంటగడుతున్నట్లుగా వాపోయారు. పల్లెల్లో రేషన్ దుకాణాలు చిన్ననాటి కిరాణా దుకాణాలగా మార్చారని ఆరోపించారు. ఈ విషయంపై పలుమార్లు మండల తాసిల్దారు ఫిర్యాదు చేసినా ఎలాంటి విచారణ చర్యలు చేపట్టకపోవడంలో ఉన్న అంతర్యంమేమిటని ప్రశ్నించారు. పేదల బియ్యం అర్ధరాత్రి అక్రమ రవాణా జరుగుతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లేదన్నారు.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి పీఏసిఎస్ చైర్మెన్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని కొత్తపల్లి గ్రామంలో శనివారం రేగుల వీరమల్లు మృతి చెందగా పీఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్ళపెల్లి యాదగిరి, రాజేంద్రప్రసాద్, కమ్మగోని సాంబమూర్తి,సోల్తీ రాజబాబు, దోమ్మటి శంకర్,కారోబార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీఎస్‌లో పేరెంట్స్ కమిటీ సమావేశం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ పాఠశాలలో పేరెంట్స్, టీచర్స్ సమావేశం ప్రధానోపాధ్యాయురాలు పి. కళ్యాణి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ పిల్లల హాజరు పెంచాలని, పరీక్షలు ఈ నెల 21 నుండి ప్రారంభమవుతున్నందున పిల్లల్ని ఇంటివద్ద పరీక్షలకు సిద్ధం చేయాలని పేరెంట్స్‌కు సూచించారు. అనంతరం హాజరైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.పాఠశాల పరిశు భ్రత, పిల్లల ప్రగతి నిర్వహణ పట్ల తల్లిదండ్రులు సంతప్తిని వ్యక్తపరిచారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు మనోజ్ కుమార్, సాంబయ్య, కుమారస్వామి, స్మరన్, విజయ లక్ష్మినవీన, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు మనోధైర్యంతో ముందుకు సాగాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

కార్యకర్తలు మనోధైర్యంతో ముందుకు సాగి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు కోరారు. శనివారం కాశిబుగ్గలో బిజెపి ఓబీసీ సెల్ మోర్చా ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్‌రావు మాట్లాడుతూ రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కాశీబుగ్గ పరిధిలోని నాలుగు డివిజన్ ల కార్పొరేటర్ స్థానాలు గెలుస్తామన్నారు. వరంగల్ జిల్లాలో ఇతర పార్టీల కన్నా మన పార్టీకి అధికంగా సభ్యత్వ నమోదు చేయించాలన్నారు.



పిల్లలను విధిగా పాఠశాలలకు పంపించాలి

పాఠశాల హెచ్ఎం సోలం కృష్ణయ్య

నవతెలంగాణ-తాడ్వాయి

గ్రామంలో ఐదేళ్లు నిండిన పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఇంద్రానగర్ ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోలం కృష్ణయ్య సూచించారు. శనివారం పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, వారానికి మూడుసార్లు కోడిగుడ్లు తో పాటు, ఉచితంగా దుస్తులు, పుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. విద్యాభివృద్ధికి గ్రామస్తుల తోడ్పాటు అందించాలని పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఉపాధ్యాయులు నాణ్యతతో కూడిన బోధన అందిస్తున్నారని తల్లిదండ్రులకు తెలిపారు. పిల్లలను ప్రతిరోజు పాఠశాలకు పంపాలని సూచించారు. ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి నెలలో జరుగు తల్లిదండ్రుల సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరై ఏమైనా లోటుపాట్లు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈసమావేశంలో ఇందిరానగర్ పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ క్యాంపెయిన్ పై అవగాహన సదస్సు



నవతెలంగాణ -తాడ్వాయి

డెటాల్ బనేగా స్వస్త్ ఇండియా ప్రోగ్రాం లో భాగంగా గ్రామాలయ కార్పెడ్ సంస్థల ఆధ్వర్యంలో శనివారం తాడ్వాయి మండలంలోని సెకండరీ పాఠశాలలోని విద్యార్థులకు కార్పెడ్ సంస్థ ప్రతినిధి ఎండి.షఫీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చేతి శుభ్రత గురించి వివరించి చేతులు ఎప్పుడెప్పుడు కడిగాలి, కడిగే విధానం తెలిపి, విద్యార్థులందరికీ ఉచితంగా డెటాల్ సబ్బులను మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. అలాగే విద్యార్థులచే స్వచ్ఛ విద్యాలయ ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ రేగా కేశవరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కార్పెడ్ సంస్థ ప్రతినిది ఎండి.షఫీ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న ఆవులు, ఎద్దులు, గేదేల పట్టివేత

నిందితులపై కేసు నమోదు

నవతెలంగాణ-ములుగు

అక్రమంగా తరలిస్తున్న ఆవులు, ఎద్దులు, గేదెలను ములుగు మండలం మల్లంపల్లిలో అదుపులోకి తీసుకున్నట్లు ములుగు ఎస్సై సీహెచ్.వెం కటేశ్వర్‌రావు తెలిపారు. శనివారం ఉదయం 7 గంటలకు మల్లంపల్లి హనుమాన్ వే బ్రిడ్జి వద్ద పోలీస్ లు వాహనాలు తనిఖీలు చేయుచుండగా ములుగు నుండి మల్లంపల్లి వైపు వచ్చు రెండు వాహనాలు టీఎస్ 25టీ 3899 లో-3ఆవులు(3)ఎద్దులు, టీఎస్ 03 యూడీ 1223 వాహనంలో రెండు ఎద్దులు, ఒక ఆవు, మూడుబర్రెలు బంధించి అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వస్తున్న క్రమంలో వాహనం ఆపితే ఆగకుండా వెళ్తున్న అట్టి వాహనాలను వెంబడించి మల్లంపల్లి లోని శివమ్ గార్డెన్ వద్ద పట్టుకొని వాహనాలలోని పశువులను గోశాలకు తరలించి, మహమ్మద్ అన్వర్, జానపట్ల రాజకుమార్, ఎస్కె షకీల్ అనే ముగ్గురు వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ వాహన తనిఖీలో ములుగు ఎస్సై వెంకటేశ్వరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మహబూబాబాద్



జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు పూర్వ విద్యార్థుల మైక్ సెట్ బహుకరణ

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు శనివారం 1974 -75 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ విద్యాభ్యాసం పూర్తి చేసుకుని 50వ సంవత్సరం గడిచిన సందర్భంగా మన్నూరు ఉమా, సొంటిరెడ్డి రాజనర్సింహారెడ్డి, మంగళపల్లి రామస్వామిలు మైక్ సెట్ బహుకరించారు. ఈసందర్భంగా పూర్వ గురువులు గంటా రామిరెడ్డి, ఎ.వెంకటరెడ్డి, కె.కిషన్‌రావులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం 50 సంవత్సరాలు గడిచిన సందర్భంగా అందరు కలుసుకొని తమ కుటుంబ యోగ క్షేమాలను పరస్పరం పలకరించుకున్నారు. గత స్మృతులను నెమరు వేసుకుంటూ ఆనందోత్సవాల నడుమ కార్యక్రమాన్ని నిర్వహించారు. పూర్వ గురువు గంటా రామిరెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించినందుకు సంతోషంగా ఉందన్నారు. 50 సంవత్సరాల క్రితం అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 50 సంవత్సరాల తర్వాత గుర్తించి పాఠశాలకు మైక్ సెట్ అందించడం సంతోషకరంగా ఉందని ఈసందర్భంగా వారిని అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏకరూప టీ షర్ట్స్ పంపిణీ..

నవతెలంగాణ-బయ్యారం:



తెలుగు సమితి ఆఫ్ నేబ్రాస్కా స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సమితి వారి ఆధ్వర్యంలో శనివారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ఏకరూప టీ షర్ట్స్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్.ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులపై చూపించే ఔదార్యానికి కృతజ్ఞతలు తెలపడం జరిగిందని తెలిపారు. అదే విధంగా స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు అన్ని రకాలుగా సహకారం అందించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు బుధవారము, శనివారము వేసుకునే విధంగా ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ఈఏకరూప టీషర్ట్స్ అందివ్వడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య, ఉపాధ్యాయులు బి.సక్రు బి.రాంజీ హలో, ఎండి.గౌస్ పాషా, పంచాయతీ సెక్రెటరీ బి. రవి, తల్లిదండ్రులు బొజ్జా భద్రయ్య, గుండు నాగరాజు, నూకల గోపి, తోలెం రామన్న జీవన్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్యూటీ మీట్‌లో ఎస్సై శ్రీకాంత్ రెడ్డికి ప్రథమస్థానం..

ఉన్నతాధికారుల అభినందనలు

నవతెలంగాణ -తాడ్వాయి



పోలీసులు వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవడంతో పాటు, నేరాల శాస్త్రీయతను గుర్తించడం అంతర్గత భద్రత నియంత్రణలో తోడ్పడడానికి నూతనంగా కాళేశ్వరం జోన్ డ్యూటీ మీట్ ను ప్రారం భించారు. అందుకు ములుగు జిల్లా నుండి తాడ్వాయి ఎస్సై నను గంటి శ్రీకాంత్ రెడ్డి ఎన్నికయ్యారు. శనివారం జరిగిన కాలేశ్వరం జోన్ లెవెల్ డ్యూటీ మీటిలో టాప్ స్కోర్ తో మొదటి స్థానం తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సాధించారు. ఆయనను పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. కాళేశ్వరం జోన్ లెవెల్ డ్యూటీ మీట్‌లో టాప్ స్కోర్ తో మొదటి స్థానం సాధించిన, కాళేశ్వరం జోన్ తరపున తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ డ్యూటీ మీట్-2024లో ప్రథమ స్థానం సాధించినందుకు, పలువురు ఉన్నతాధికారులు అభినందనలు తెలిపారు.

భూ సమస్యలు అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి..





ఎస్సీ, ఎస్టీ అవాసాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి
అణగారిన ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు.
కలెక్టర్, సీపీల పనితీరు భేష్ చైర్మన్ కితాబ్
రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్: బక్కి వెంకటయ్య.

నవతెలంగాణ-ములుగు

ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలు, అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధ్యక్షతన ఎస్పీ షబరిష్, కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, రేణిగుంట్ల ప్రవీణ్‌లతో కలిసి ల్యాండ్, సర్వీస్, అట్రాసిటీ కేసులు వివిధ అంశాలపై సమీక్షించారు. ములుగు జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ షబరీష్ పుష్పగుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కలెక్టర్ కార్యాలయం లో పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈసందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లాలో వివిధ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీలకు అందుతున్న అభివృద్ధి ఫలాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి మంజూరైన నిధులు, వినియోగించి నిధులకు సంబంధించిన వివరాలను శాఖల వారిగా అధికారులు వివరించారు. ఈసందర్భంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అన్ని రకాల పెండింగ్ కేసులను 15 రోజుల్లో పరిష్కరించాలని సూచించారు. ఎవరు కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని చైర్మన్ సూచించారు. ఎస్సీ, ఎస్టీలు, ఇతర అణగారిన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్ వెంకటయ్య కలెక్టర్, ఎస్పీలకు సూచించారు. పోలీస్ స్టేషన్లలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం పక్కాగా అమలు జరిగేలా చూడాలని, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయాలని హితవు పలికారు. ఎస్సీ, ఎస్టీలను వేధింపులకు గురి చేస్తే అధికారులపై కమిషన్ కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తోందని తెలిపారు. ప్రతీతినెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే, ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ శబరీష్‌లు చక్కగా పని చేస్తున్నారని జిల్లా ప్రజలలో మంచి పేరు వినిపిస్తోందని ఈ సందర్భంగా చైర్మన్ వారిని అభినందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వివిధ శాఖల ద్వారా సంక్షేమ పథకాలు అందేలా జిల్లా యంత్రాంగం తరపున కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకుగాను సివిల్ రైట్స్ డే నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సమావేశంలో డీఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సిహెచ్.మహేందర్ జీఎం సంపత్‌రావు, ఆర్‌డీవో కె.సత్య పాల్ రెడ్డి, జిల్లా ఎస్సీ, బీసీ సంక్షేమ అధికారులు లక్ష్మణ్ నాయక్, రవీందర్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మానిటరింగ్ కమిటీ సభ్యులు, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

కార్మికుల విషయంలో యాజమాన్యం నోరు విప్పాలి.. ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా..?



ఆమరణ దీక్షకైనా సిద్ధమే: బిల్ట్ కార్మికులు

నవతెలంగాణ-మంగపేట:

బిల్ట్ యాజమాన్యం నుంచి తమకు జరగాల్సిన న్యాయం జరగకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేయడాని సిద్ధమని బిల్ట్ కార్మికులు యాజమాన్యాన్ని హెచ్చరించారు. శనివారం మండలంలోని కమలాపురం అంబేద్కర్ విగ్రహం వద్ద బిల్ట్ యాజమాన్యం, కొంతమంది జేఏసీ నాయకుల వైఖరిని ఖండిస్తూ కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. మాకు అన్యాయం జరిగిందని నెత్తినోరు కొట్టుకుంటున్న యాజమాన్యం, జేఏసీ నాయకులు ఎందుకు నోరు మెదపడం లేదని బిల్ట్ కార్మికులు ప్రశ్నించారు. కార్మికులుగా మేము నష్టపోయామని ప్రాణాలను పోగొట్టుకుంటుంటే యాజమాన్యం, జేఏసీ నాయకులు ఇద్దరు వారి స్వార్థం వారు చూసుకుంటున్నారని మండిపడ్డారు. తినడానికి తిండి లేక జీవితాన్ని పూర్తిగా బిల్ట్ కర్మాగారాన్ని నమ్ముకుని పోగొట్టుకున్నామన్నారు. చివరికి మా సీనియారిటీ ప్రకారం ఎంతో కొంత డబ్బులు వస్తే పిల్లలను సాదుకుందామని ఆశపడ్డామని కాని జేఏసీ నాయకులు, యాజమాన్యం కుమ్మక్కై కార్మికుల పొట్ట కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జేఏసీ నాయకుల్లో కొంతమంది బిల్ట్ యాజమాన్యంలోని కొంతమంది కూడబలుక్కుని ఫిన్క్వెస్ట్ సంస్థ యాజమాన్యంతో కుమ్మక్కై కార్మికులకు రావాల్సిన వేతనాలు, అలవెన్స్‌లు, గ్రాడ్యూటీలను ఇప్పించకుండా వీరి వద్ద పర్సంటేజీలను తీసుకుని కార్మికులను మోసం చేశారని ఆరోపించారు. సుమారు 650 మంది కార్మికులమైన మేము ఇంత ఇబ్బంది పడుతుంటే కేవలం 12మంది జేఏసీ నాయకులు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా అటు బిల్ట్ యాజమాన్యం, ఫిన్క్వెస్ట్ సంస్థ యాజమాన్యం, జేఏసీ నాయకులు ముందుకు వచ్చి సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిల్ట్ గేటు ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. అంతే కాకుండా రెండు యాజమాన్యాలను ప్రభుత్వం పిలిచి కార్మికులకు రావాల్సిన వేతనాలను ఇప్పించాలని కోరారు. లేనిపక్షంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు, యువజన సంఘాలు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో బిల్ట్ కార్మికులు శ్రీనివాస్, నూకరాజు, కిషన్, పచ్చిగాల్ల వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రెడ్డి, ఇనుగాల వెంకట రాజిరెడ్డి, బానోతు వసరం నాయక్‌లు పాల్గొన్నారు.



విద్యార్థుల్లో కళలను వెలికి తీసేందుకే కళా ఉత్సవం

క్వాలిటీ కో-ఆర్డినేటర్ కాటం మల్లారెడ్డి

నవతెలంగాణ-ములుగు

విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న కళలను వెలికి తీసి ప్రోత్సహించేందుకే కళా ఉత్సవం కార్యక్రమం నిర్వహించబడుతుందని విద్యాశాఖ క్వాలిటీ కో-ఆర్డినేటర్ కాటం మల్లారెడ్డి అన్నారు. కళా ఉత్సవం జిల్లాస్థాయి పోటీల నిర్వహణలో భాగంగా శనివారం వారు మాట్లాడుతూ కళలు మానసిక ప్రశాంతతకు తోడ్పడతాయని, విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయని, విద్యార్థులకు భావ స్వేచ్ఛను, సృజనాత్మకతను పెంపొందిస్తుందని, కళలలో రాణించిన వారు జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించగలుగుతారన్నారు. కళా ఉత్సవం పోటీలు స్వర సంగీతం, వాయిద్య సంగీతం, విజువల్ ఆర్ట్ 2డి, బృంద నత్యం, డ్రామా, శాస్త్రీయ కథలు చెప్పడం అనే అంశాల మీద నిర్వహించారు. ఈ పోటీల లో రాష్ట్ర స్థాయి కి ఎంపిక అయిన విద్యార్థులు స్వర సంగీతం విభాగంలో మొదటి బహుమతి యు బన్నీ తెలంగాణ మోడల్ స్కూల్ బండారుపల్లి, వాయిద్య సంగీతం విభాగంలో మొదటి బహుమతి బి.కార్తీక్, బృందం, తెలంగాణ మోడల్ స్కూల్ జవహర్ నగర్, విజువల్ ఆర్ట్ టు డి విభాగంలో జి.రసన్య, కేజీబీవీ వెంకటాపూర్, గ్రూప్ డాన్స్ విభాగంలో డి.ప్రసన్నలక్ష్మి బృందం, తెలంగాణ మోడల్ స్కూల్ బండారుపల్లి, డ్రామా విభాగంలో మొదటి బహుమతి కె.మోహన్ తేజ బృందం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాజేడు నాగారం, కథల పోటీ విభాగంలో మొదటి బహుమతి డి.ఝాన్సీ తెలంగాణ మోడల్ స్కూల్ బండారుపల్లి నుండి ఎంపిక కావడం జరిగింది. రాష్ట్రస్థాయికి ఎంపిక కాబడిన విద్యార్థులు నవంబర్ 1, 2 తేదీలలో హైదరాబాద్‌లో జరిగే కళా ఉత్సవ్ రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరుకానున్నారని క్వాలిటీ కోఆర్డినేటర్ మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా స్థానిక మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాసులు, ఎసీజీఈ జయదేవ్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, గుల్లపెల్లి సాంబయ్య సైకం శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ హాజరు కాగా, కార్యక్రమ సమన్వయకర్తగా కందాల రామయ్య, న్యాయ నిర్ణేతలుగా కోడి వెంకట్, నరసింహ, బాలాజీ రవి, సముద్రాల శ్రీనివాస చారి, హమీద్, పోరిక రవికుమార్, శ్రీనివాస్, క్షురాకుల సమ్మయ్య, ప్రసన్నకుమార్‌లు వ్యవహరించారు.

ఏజన్సీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్

నవతెలంగాణ/వెంకటాపురం



ఏజెన్సీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్ అధికారులను కోరారు. శనివారం అయన మాట్లాడుతూ ఏటూర్ నాగారం ఐటీడీఏలో ఏజెన్సీ ఎస్‌డీసీ నిర్వహించక పోవడంతో ప్రభుత్వ భూములు అన్యక్రాంతమయ్యాయని ఆవేదన చెందారు. ఎస్‌డీసీ నిర్వహించి ప్రభుత్వ భూములను కాపాడాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని ప్రకటనలో కోరారు. ఏజెన్సీ మండలాల్లో తహసీల్దార్‌లకు 1/70 చట్టం, పెసా చట్టంపై అవగాహన లేకపోవడంతో చట్టాలకు విరుద్ధంగా గిరిజనేతరులకు ప్రభుత్వ భూములను పట్టాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. వెంకటాపురం మండలకేంద్రంలో గ్రామ కంఠాల భూములు నేటికి 1/70 చట్టం విరుద్ధంగా క్రయ విక్రయాలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ దారులపై ఎల్‌టీఆర్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేసారు.అక్రమ బహుళ అంతస్తులపై చర్యలు తీసుకోవాలని పంచాయితీ, రెవెన్యూ అధికారులను ప్రకటనలో కోరారు. ఏజెన్సీ ఇసుక పాలసీ విధానానికి విరుద్ధంగా రేజింగ్ కాంట్రాక్టర్‌లు ఏజెన్సీ సంపదను దోచుకుంటున్నారని, జిల్లా అధికారులు చర్యలు తీసుకోక పోవడంలో ఆంతర్యం ఏమిటని ఆగ్రహించారు. రేజింగ్ కాంట్రాక్టర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ఇసుక రీచ్‌లు ఐటీడీఏ ద్వారానే నిర్వహించేలా అధికారులు ఇసుక పాలసీ రూపొందించాలని కోరారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇసుక పాలసీ విధానం, భూమాతపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందచేయనున్నట్లు తెలిపారు. ఆదివాసీ ఉద్యమాల ద్వారానే హక్కులు, చట్టాలు అమలుకు నోచుకుంటాయని, ఉద్యమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు.



విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-మంగపేట:

బాల బాలికలకు ఫోక్సో వంటి చట్టాలపై అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో శనివారం మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇన్‌ఛార్జ ఎంఈఓ మేనక అధ్యక్షతన న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పీఆర్ఎల్ ములుగు జిల్లా జడ్జ్ ఎస్వీపి సూర్య చంద్రకళ, సీనియర్ సివిల్ జడ్జి టి కన్నయ్య లాల్ పీఆర్ఎల్ జూనియర్ సివిల్ జడ్జ్ డి.రామమోహన్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు విద్యార్థులకు విద్య హక్కు చట్టం ప్రాధాన్యతతో పాటు పలు రక్షణ చట్టాల ఆవశ్యకతను వివరించి నూతన చట్టాలపై అవగాహన కలిగించారు. హక్కుల పరిరక్షణలో న్యాయవ్యవస్థ పనితీరును ప్రాధాన్యతను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై టీవీఆర్ సూరి, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

క్షయ నిర్ధారణ పరీక్షలు

నవతెలంగాణ-మంగపేట:

మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఆరోగ్య కేంద్రం వైద్యురాలు చిన్నపాక యమున క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. ఈసందర్భంగా యమున మాట్లాడుతూ ఈమధ్యకాలంలో తరచుగా తెమడ దగ్గు తో బాధపడుతున్న కేసులు వస్తున్నాయని వారం రోజుల కంటే ఎక్కువ రోజులు దగ్గు తెమడతో బాధపడుతున్న వారికి శనివారం క్షయవ్యాధి పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.





ఇందిరా మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మండల సమాఖ్య ఎపీవో అప్పారావు

నవతెలంగాణ-మంగపేట:

మహిళలకు చేయూతనిచ్చి వారి కుటుంబాలకు ఆర్థిక బలాన్ని చేకూర్చే ఇందిరా మహిళా శక్తి పథకాన్ని మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని జ్యోతి మండల సమాఖ్య ఎపీవో అప్పారావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జ్యోతి మండల సమాఖ్యలో ఇందిరా మహిళా శక్తి పథకంపై మహిళా సంఘాలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా అప్పారావు మాట్లాడుతూ పాడి గేదెలు, పెరటి కోళ్ల పెంపకం వల్ల కలుగు లాభాల గురించి తెలియజేశారు. అనంతరం ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక పశు వైద్యుడు వడ్డేపల్లి రమేష్ మాట్లాడుతూ పాడి గేదెలు సంరక్షణ గురించి పూర్తి మెళకువలు, టీకాలు, వ్యాధుల గురించి, పాల దిగుబడులు అధికంగా ఏవిధంగా పొందాలో లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. పాడి గేదెల కొనుగోలు గురించి సాంకేతిక మెళకువలు తెలియజేశారు. పెరటి కోళ్ల పెంపకం, కోళ్లకు వ్యాపించే వ్యాధులు, నివారణ టీకాలు వేయించడం వ్యాధుల నివారణ చర్యలు ఎలా చేపట్టాలో సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో డీపీఎం లీలాకుమారి, సీసీలు సత్యనారాయణ, సులోచన, మల్లేశ్వరి, శ్రీను, జనార్దన్, తార మండల సమైక్య ప్రతినిధులు వట్టం కృష్ణవేణి, షేక్ నజమా గ్రామ సమాఖ్య వీవోఏలు, గ్రామ సమాఖ్య ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రామప్పలో.. ఐదవరోజు వరల్డ్ హెరిటేజ్ కాంపేయిన్

నవతెలంగాణ-ములుగు



వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని రామప్పలో నిర్వహిస్తున్న వరల్డ్ హెరిటేజ్ కాంపేయిన్ 5వ రోజు శనివారం కొనసాగింది. ఉదయం యోగా గురువు రాంబాబు ఆధ్వర్యంలో రామప్ప దేవాలయంలో గంటపాటు యోగాసనాలు వాలంటీర్స్‌కి నేర్పించారు. పాలంపేట రైతు వేదికలో జీఎస్‌వీ సూర్య నారాయణమూర్తి, ఐకోమస్ ఇండియా ప్రొఫెసర్ కాకతీయ కల్చరల్ ల్యాండ్ స్కాప్స్ అండ్ ఆర్కిటెక్చర్ ఆఫ్ కాకతీయ మాన్యుమెంట్స్‌పై వివరించారు. డి.సత్య నారాయణ చరిత్ర కారుడు హిస్టరీ అండ్ కల్చరల్ అంత్రోపాలజీ ఆఫ్ రామప్ప టెంపుల్ పై వివరించారు. అమెరికన్ సైంటిస్ట్ అంద్రీ వాలెంటెన్స్ శిక్షణ సందర్శించి గత ఐదు రోజుల నుంచి వాలెంటెన్స్ నేర్చుకున్న అంశాలపై తెలుసుకొని మాట్లాడుతూ ఈ వాలంటరీ శిక్షణ భవిష్యత్తులో ఏ రంగంలో ఉన్నా ఇక్కడ ఎక్స్‌పర్ట్స్ నుంచి నేర్చుకున్న విషయాలు ఉపయోగపడతాయన్నారు. భారతీయ హెరిటేజ్ కట్టడాలను కాపాడడంలో వాలంటీర్స్ ముఖ్య భూమిక పోషించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్ పాండురంగారావు, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ సూర్య రణ్, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ సభ్యులు శ్రీధర్‌రావు, శ్రీనివాస్, బాబు, టూరిజం గైడ్స్, టూరిజం, పురావస్తు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ఎస్‌పీ అరెస్ట్ ప్రభుత్వ పైశాచిక ఆనందం

బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న

నవతెలంగాణ-ములుగు



విద్యార్థుల హక్కుల పట్ల కొట్లాడుతున్న మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అరెస్ట్ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం పైశాచిక ఆనందం పొందుతుందని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నానని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న ఆరోపించారు. జంపన్న శనివారం మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులు పక్షాన కొట్లాడి విద్యను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన ఇంత గొప్ప వ్యక్తిని ఇప్పుడు మరలా అదే విద్యార్థుల గోసకు గురికాకుండా ప్రశ్నించినందుకు అరెస్ట్ చేయడం ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు. న్యాయమైన డిమాండ్ కోసం పోరాడుతున్న ఆర్ఎస్‌పీని అరెస్ట్ చేయడం మీ చేతగాని ప్రజా పాలనకు నిదర్శనమని జంపన్న అన్నారు. గ్రూప్-1పై మొదటి నుంచి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, మొదటి నుండి ఆర్ఎస్‌పీ జీవో 29 పై విమర్శిస్తూనే ఉన్నారన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిరుద్యోగ యువకులకు అన్యాయం జరిగితే తప్పని సరిగా మద్దతుగా ఉంటున్నాడన్నారు.

8

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

జనగామ

ఆదివారం | అక్టోబర్ 20, 2024 | www.navatelangana.com

కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోండి

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-జనగామ



ప్రభుత్వం మద్దతు ధరతో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి రైతులకు సూచించారు. శనివారం జనగామ మండలంలోని వడ్లకొండ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కేంద్రం నిర్వహకులుకు, సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవొద్దని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై, సీఐలను సస్పెండ్ చేయాలి : ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి పోలీస్ స్టేషన్‌లో ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడిన శ్రీను చికిత్స పొందుతూ ఎంజీఎంలో మృతి చెందడంతో శ్రీను మతికి నైతిక బాధ్యత వహిస్తూ ఎస్సై, సీఐలను వెంటనే సస్పెండ్ చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. శనివారం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో మతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ ఎస్సై, సీఐల నిర్లక్ష్యం వల్లనే శ్రీను మతి చెందాడని తెలిపారు. మతుడి కుటుంబానికి 10 లక్షల రూపాయల నష్టపరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. మతుడి ఆత్మహత్యకు కారకులైన వారిని ప్రోత్సహించిన వ్యక్తులను గుర్తించి ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని అన్నారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతున్న మహిళకు సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన నిరుపేద మహిళ వైట్ల మహాలక్ష్మి బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుచుండడంతో శనివారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీం ఐదు లక్షల ఎల్ ఓ సి అందించి అండగా నిలిచిందని తీన్మార్ మల్లన్న టీ జనగామ జిల్లా కో కన్వీనర్ కాసోజు బ్రహ్మచారి తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మచారి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో అనేక ఇబ్బందులు పడుతూ బ్రెయిన్ ఇన్ఫెక్షన్ కావడంతో తీన్మార్ మల్లన్న టీం అండగా నిలిచిందని తెలిపారు. బ్రెయిన్ ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న మహాలక్ష్మి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఎన్‌పీఆర్‌డీ మహాసభలను జయప్రదం చేయండి.

నవతెలంగాణ-జనగామ



అక్టోబర్ 25, 26, 27 తేదీలలో గ్రేటర్ హైదరాబాద్ లో జరిగే ఎన్పిఆర్డి తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు పాముకుంట్ల చందు పిలుపునిచ్చారు. శనివారం జనగామ పట్టణంలోని మల్లన్న గుడి ఆవరణలో జనగామ మండల అధ్యక్షులు మాలోతు రాజ్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఎన్పిఆర్డి నియోజకవర్గ కమిటీ సమావేశానికి ముఖ్య అతిధులుగా వారు పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వికలాంగుల కోసం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల్లో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపించారు.ఆర్థిక నిర్వహణ సక్రమంగా అమలు చేయడంలేదని, నిధుల పర్యవేక్షణ చేయడంలో వికలాంగుల సంక్షేమశాఖ వైఫల్యం చెందిందని కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రిపోర్ట్ వెల్లడించిందన్నారు. ప్రభుత్వ పథకాలలో 5శాతం రిజర్వేషన్లు వికలాంగులకు కేటాయించాలి ఆయన డిమాండ్ చేశారు. అలాగే పెంచిన వికలాంగుల పెన్షన్ రూ. 6వేలు వెంటనే అమలు చేయాలి అన్నారు. ఈ మహాసభలో వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం చర్చించి భవిష్యత్ పోరాటల రూపకల్పన జరుగుతుందని, ఈ మహాసభలకు వికలాంగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్పిఆర్డి నాయకులు మామిడాల రాజేశ్వరి, కొత్తపల్లి రమేష్, బైరగోని మహేష్, మోతే వెంకటమ్మ, రాజవ్వ, నామాల రాజు, రావుల శ్రీనివాస్, కె. వినయ్, గానబోయిన రాజు, చిందాల వెంకటేష్, బండి అఖిల్ గౌడ్ జానకి, అరుణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరంతరాయ విద్యుత్ సరఫరాయే ధ్యేయం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నిరంతరాయ విద్యుత్ సరఫరాపే ధ్యేయమని డిఈ ఆపరేషన్ ఘనపూర్ వై.రాంబాబు అన్నారు. శనివారం శివునిపల్లి 33/11కేవి విద్యుత్ ఉప కేంద్రాన్ని అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిందిస్థాయి సిబ్బందికి తగు సూచనలు అందించారు. ఫీల్డ్ సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. తనకు కేటాయించిన స్థానాల్లో ఉంటూ, ఎప్పటికప్పుడు విద్యుత్ సమస్యలు నివారించాలన్నారు. విద్యుత్ వినియో గదారులకు ఎలాంటి అసౌకర్యం కలిగినా ఉపేక్షించేది లేదన్నారు. సిబ్బందికి ఏలాంటి సహాయ, సహ కారాలు అవసరమున్న తమవైపు ఉంటుందని అన్నారు. వినియోగదారులకు విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శివ కుమార్, ఎల్ ఐ పెద్దిరెడ్డి, ఎల్ ఎంలు సుధాకర్, ఏఎల్ఎంలు

నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎంపిక

బీసీ- ఏ తరగతులకు కేటాయింపు అమలు చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ కు సీపీఐ(ఎం) వినతి

నవతెలంగాణ-జనగామ



జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రిజర్వేషన్ ప్రకారం బీసీ ఏ సామాజిక తరగతులకు కేటాయించి వారిని విస్మరించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి చైర్మన్ ను నియమించే ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నియమించబడ్డ జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నియామకాన్ని రద్దు చేయాలని కోరుతూ శనివారం స్థానిక కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌కు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకమండలి నియామకం సంబంధించిన రిజర్వేషన్లను ప్రభుత్వం జీవో విడుదల చేసిందని దానికివిరుద్ధంగా జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నియామకం జరిగిందన్నారు. జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిసిఏ సామాజిక తరగతులకు కేటాయించారు అన్నారు. కాగా నిబంధనలకు విరుద్ధంగా రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ హక్కులను ఉల్లంఘించి బీసీడీ కి చెందిన వ్యక్తి శివరాజు యాదవ్ ను ఏ విధంగా చైర్మన్ గా నియమిస్తారని అని ఉన్నతాధికారులను ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ సంబంధిత వ్యవసాయ శాఖ జిల్లా అధికారి రొటేషన్ పద్ధతిలో బీసీ సామాజిక తరగతికి చెందిన వ్యక్తి చైర్మ న్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్‌ను అధికార కాంగ్రెస్ పార్టీ వాళ్ల తప్పుడు పద్ధతిలో తుంగలో దొక్కడం చూస్తే బిసి ఏ సామాజిక తరగతులను అవమానపరిచే విధంగా ఉందన్నారు. ఇప్పటికైనా పునరా ఆలోచన చేసి శివరాజ్ యాదవ్ నియామకాన్ని రద్దు పరచి బిసిఏ సామాజిక తరగతులకు చెందిన వారిని చైర్మన్ గా నియమించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ విషయమై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారికి, మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, జిల్లా ఇన్చార్జి మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు మెయిల్ ద్వారా సిపిఎం జిల్లా కమిటీ ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు రాపర్తి రాజు, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి

కలెక్టరేట్‌లో పనిచేయని లిఫ్టులు

ఇబ్బందులు పడుతున్న ప్రజలు, ఉద్యోగులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జిల్లా అంతటికి పరిపాలన విషయంలో అత్యున్నతమైన కలెక్టరేట్లో ఉన్న రెండు లిఫ్టులు నిరుపయోగంగా ఉన్నాయి. వాటికి మరమ్మత్తులు చేయాలనే విషయాన్ని పాలన అధికారులు పట్టించుకోకపోవడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలతో పాటు కలెక్టరేట్లో పని చేసే ఉద్యోగులు, సిబ్బంది నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇక దివ్యాంగుల బాధలు వర్ణనాతీతం. ఉద్యోగుల్లో కూడా 40, 50 ఏళ్ల పైబడి ఉన్న వాళ్ళ పరిస్థితి చెప్పనలవి కావడం లేదు. గ్రౌండ్ ఫ్లోర్ వరకు అయితే ఏమో అనుకోవచ్చు కానీ మొదటి అంతస్తు, రెండవ అంతస్తులకు వెళ్లే వారికి దేవుడు కనిపిస్తున్నాడు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని లిఫ్టులకు మరమ్మత్తులు చేపించాలని ప్రజలు కోరుతున్నారు. లిఫ్టులు పనిచేయని విషయమై కలెక్టరేట్ ఏవోను సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

ఏఎంసీ చైర్మన్‌కు సన్మానించిన రాజేష్‌నాయక్

నవతెలంగాణ-కొడకండ్ల

జనగామ జిల్లా నూతన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా నియామక మైన బనుక శివరాజ్ యాదవ్‌ను శనివారం పాలకుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ధారావత్ రాజేష్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాస్ హరీష్ గౌడ్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్ పాలనలో రైతు రాజ్యం

నవతెలంగాణ-తరిగొప్పుల

కాంగ్రెస్ పాలనలో రైతు రాజ్యం నడుస్తోందని, ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మపర్సన్ నల్లనాగుల శ్వేత అన్నారు. మండలంలోని అబ్దుల్ నాగారం లో గ్రామంలో శనివారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పారీ మండల అధ్యక్షుడువగలబోయిన యాదగిరి, కావటి సుధాకర్, పండుగ కనుకయ్య, శెట్ట సదయ్య, మంద చంద్రయ్య, ఇంద్రారెడ్డి, పోషిరెడ్డి, సుంకరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల ఆర్థిక బలోపేతానికి ఉచిత చేపపిల్లలు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

మత్స్యకారుల ఆర్థిక బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేపపిల్లలు అందిస్తున్నదని జిల్లా మత్స్య శాఖ అధికారి రాణా ప్రతాప్ అన్నారు. చిల్పూర్ మండలం రాజవరం గ్రామంలోని రిజర్వాయర్ లో 2లక్షల 86వేల ఉచిత చేపపిల్లలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. చేపల పెంపకంతో మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వాలు అందించే పథకాల్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాగా శనివారం 77, 400 ఉచిత చేపపిలల్ని వేసినట్లుగా గ్రామ మత్స్యకారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీఓ వెంకటేశ్వర్లు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు నీల రాజు, ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, మత్స్య కార్మికులు కనకరాజు, నాయిని సదానందం, నారబోయిన సారయ్య, బుచికులు, రాజు, రాకేష్, వెంకటేష్, సాంబరాజు, సుదర్శన్, అనిల్ కుమార్, సమ్మయ్య, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

కడియంను కలిసిన విద్యుత్ డీఈ

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

ఎమ్మెల్యే కడియం శ్రీహరిని శనివారం డివిజన్ విద్యుత్ డిఈ గా వై. రాంబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డివిజన్ పరిధిలోని విద్యుత్తు సమస్యలపై చర్చించినట్లు డీఈ తెలిపారు. చిల్పూర్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో 33/11కేవీ విద్యుత్తు ఉపకేంద్రం నిర్మాణానికి ఉన్నటువంటి అడ్డంకులు ఎమ్మెల్యే కడియం ప్రత్యేక చొరవతో తొలగినట్లు పేర్కొన్నారు. తక్షణమే నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారని అన్నారు. విద్యుత్తు సరఫరాలో రైతాంగానికి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఘనపూర్ ఇంచార్జీ ఏడీఈ లక్ష్మీనారాయణ, విద్యుత్తు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వ్యక్తులను శిక్షించాలి

పాలకుర్తి : శ్రీను పై దాడికి పాల్పడిన వ్యక్తులను శిక్షించాలని, దాడికి పాల్పడిన వ్యక్తులను కాపాడేందుకు యత్నించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి జి.సాంబయ్య ఆందోళనకారులకు మద్దతు తెలిపి పోలీసులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కళగరాజు తదితరులు పాల్గొన్నారు. శ్రీను కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు ఎల్‌హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని రాజేష్, లాకావత్ వెంకట్, లాకావత్ నాగరాజులు స్పష్టం చేశారు. శ్రీను కుటుంబానికి ప్రభు త్వం ఎక్స్గ్రేషియా ప్రకటించి, ఎస్సై తో పాటు సిఐని సస్పెండ్ చేసి, దాడికి పాల్పడిన వ్యక్తులను శిక్షించాలని, మతుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
ఆదివారం | అక్టోబర్ 20, 2024 | www.navatelangana.com

విద్యార్థులకు డైరీలు పంపిణీ..

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 70మంది విద్యార్థులకు రూ.ఐదు వేల విలువైన డైరీలను అర్పణపల్లి గ్రామానికి చెందిన యువకుడు గంధం భరత్ విద్యార్థులకు అందేజేశారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ భవిష్యత్తు అంతా చదువుదే, ప్రపంచాన్ని మార్చగలిగే శక్తివంతమైన ఆయుధమే విద్య చదువు మన తలరాతను మారుస్తుందని, ప్రతి ఒక్కరు కష్టపడి చదవాలి ఎదగాలి, ఒక పుస్తకం, ఒక పెన్ను, ఒక చిన్నారి, ఒక టీచర్ మాత్రమే ఈప్రపంచాన్ని మార్చగలరని తెలిపారు. త.అర్పణపల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి భవిష్యత్తులో తనవంతు సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు రమాదేవి, స్కూల్ చైర్మన్ హసీనా, ఉపాధ్యాయులు రాజు, స్వామి శ్రీనివాస్, ప్రణయ్, సురేష్, విజయ్‌కుమార్, విద్యార్థిని తల్లిదండ్రులు మోడెం రాజు, సైదులు రమేష్, సతీష్, అరుణ, రజిత యాకయ్య తతదిరులు పాల్గొన్నారు.

పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మహబూబాబాద్

2024-25 విద్యా సంవత్సరానికి గాను మహబూబాబాద్ జిల్లాలో గల ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదువుతున్న షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం www.telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి పి.నర్మద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకానికి దరఖాస్తుల ఆహ్వానం..

నవతెలంగాణ-మహబూబాబాద్

2024-25 విద్యా సంవత్సరానికిగాను తెలంగాణ ప్రభుత్వం విదేశీ విద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించ బడుచున్న అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకము" ద్వారా షెడ్యూల్డ్ కులములకు చెందిన విద్యార్థులకు రూ.20 లక్షల స్కాలర్ షిప్ అందించుటకు నిర్ణయించడమైనదని, యూఎస్ఏ, యూకే, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మని, జపాన్, సౌత్‌కొరియా న్యూజిలాండ్ విశ్వ విద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యూయేషన్ మొదలగు ప్రొఫెషనల్ కోర్సులల్లో చదువాలనుకుంటున్న ఎస్సీ విద్యార్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి పి.నర్మద శనివారంఒక ప్రకటనలో తెలిపారు. చివరి తేదీ అక్టోబర్ 29 అని తెలిపారు. కావున జిల్లాలోని అర్హులైన ఎస్సీ విద్యార్థులు ఈపాస్‌వెబ్‌సైట్‌లో www.telangana.epass.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని, నిర్దిష్టమైన ఫార్మాట్‌లో అవసరమైన డాక్యుమెంట్లతో విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలని ఈపథకానికి సంబంధించిన పూర్తి వివరాలు ఈపాస్ వెబ్ సైట్‌లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

దీప్తికి ఘన సన్మానం..



నవతెలంగాణ- దంతాలపల్లి

మహబూబాబాద్ జిల్లాలోని దంతాలపల్లి మండల కేంద్రంలోని అక్షర హై స్కూల్లో పారా ఒలింపిక్ కాంస్య పథక విజేత దీప్తి జీవంజీని ఘనంగా సన్మానించారు. వరంగల్ జిల్లాలోని కల్లెడ పాఠశాలలో చదివిన దీప్తి జీవాంజీని పారా ఒలింపిక్ లో మూడవ స్థానంలో నిలిచి భారత దేశానికి కాంస్య పథకాన్ని అందించి తన దైన ముద్ర వేశారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన దీప్తి ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శప్రాయమని, కృషి ఉంటే దేన్నయినా సాధించవచ్చనని దీప్తి నిరూపంచిందని ఎంఈవో అన్నారు. ఈ సందర్భంగా దీప్తి మాట్లాడుతూ తాను చదువుకునే రోజుల్లో అనేక కష్టాలు ఎదుర్కొన్నట్లు నిష్ణాతులైన కోచ్ ల సహాయంతో తాను ప్రపంచ గుర్తింపు పొందినట్లు చెప్పారు. పోటీ ప్రపంచంలో ప్రతిఒక్కరు తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని దానిని అధిగమించడానికి ఎన్ని అడంకులు ఎదురొచ్చిన అధిగమించాలన్నారు.

క్రమం తప్పకుండా టీకాలు వేయాలి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జి.రవి

నవతెలంగాణ-మరిపెడ



క్రమం తప్పకుండా పిల్లలకు టీకాలు వేయించాలని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి నాయక్ అన్నారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గిరిపురం గ్రామంలో జరుగుతున్న సమగ్ర వ్యాధి నిరోధక కార్యక్రమాన్ని(యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ సెషన్) వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి సందర్శించారు. వాక్సిన్ కారియర్, వాక్సిన్ కండిషన్ చూడడం జరిగిందని, అదేవిదంగా వాక్సిన్ డ్యూ లిస్ట్ వెరిఫికేషన్ చేయడం జరిగిందన్నారు పుట్టిన పిల్లల నుండి 16 సంవత్సరాల వరకు పిల్లలకు ప్రతి గర్భిణీ స్త్రీలకు తప్పనిసరిగా ఈ వాక్సిన్ కార్యక్రమాన్ని ప్రతి బుధవారం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో ప్రతి శనివారం ప్రణాళిక ప్రకారం వివిధ గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మి కుమారి, ఎఎన్‌ఎంలు, నాగమణి, ఆశా కార్యకర్త కవిత తదితరులు పాల్గొన్నారు.

టీడబ్ల్యూజేఏ జిల్లా ఉపాధ్యక్షుడిగా శాంతికుమార్ ఎన్నిక

నవతెలంగాణ-గార్ల:



ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ (టీయూడబ్ల్యూజేఏ) జిల్లా ఉపాధ్యక్షుడిగా మాళోత్ శాంతి కుమార్‌ను ఏకగ్రీవంగా నియమిస్తూ శనివారం రాష్ట్ర ఉపాధ్యక్షులు లావుడియా రాము నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం మర్రిగూడెం గ్రామపంచాయతీ శివారు తిర్లాపురంకు చెందిన మాలోత్ శాంతి కుమార్ గత కొంతకాలంగా జర్నలిస్టు వృత్తిలో ఉంటూ ట్రైబల్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం జరిగే ప్రతి పోరాటంలో క్రియాశీలకంగా పాల్గొంటున్నారని, భవిష్యత్తులో ట్రైబల్ జర్నలిస్టుల కోసం మరింత పోరాటాలను బలోపేతం చేసేందుకు జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. తన నియామకానికి కృషిచేసిన జిల్లా అధ్యక్షుడు తేజావత్ రవినాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు లక్ష్మణ్‌నాయక్, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బానోతు వెంకన్న నాయక్, బానోత్ భగవాన్ నాయక్, రాష్ట్ర కోశాధికారి తేజావత్ భీముడు నాయక్, జిల్లా రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ ట్రైబల్ జర్నలిస్టుల హక్కుల కోసం ఉద్యమిస్తానని శాంతి కుమార్ తెలిపారు.

నేటి ఐఎఫ్‌టీయూ విలీన సభను విజయవంతం చేయాలి

ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొత్తపెల్లి రవి

నవతెలంగాణ-తొర్రూరు



గత 40 సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాలలో కార్మిక వర్గం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించిన ఐఎఫ్‌టీయూ నేడు హైదరాబాద్ సుందరయ్య కేంద్రంలో టీయూసీఐలో విలీనం కానుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. శనివారం తొర్రూరులోని వివిధ కార్మిక కేంద్రాలలో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 రాష్ట్రాలలో బలమైన కార్మిక సంఘంగా కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియాలో టీయూసీఐలో విలీనం కావడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. మోడీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, దేశద్రోహ విధానాలపై దేశ కార్మిక వర్గం సంఘటితమై ఐక్యంగా పోరాడటానికి ఈ విలీనం దోహదపడుతుందని రవి అన్నారు. ఈవిలీన సభ లో ఆలిండియా అధ్యక్షుడు అమ్రేస్ పటేల్, ప్రధాన కార్యదర్శి సంజయ్ సింగ్వి, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగిం చనున్నారని తెలిపారు. ఈప్రచార కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు శ్రీరాం పుల్లయ్య, మంగళపల్లి ప్రసాద్, మున్సిపల్ యూని యన్ నాయకులు నరసింహ, యాకయ్య, రాజు, కృష్ణ, శివలు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

నవతెలంగాణ -మరిపెడ

మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం నందు ఒకటి, రెండు, మూడవ తరగతి విద్యార్థులకు సీతారాంపురం కాంగ్రెస్ నాయకుల సౌజన్యంతో ఉచితంగా ప్లేట్లు, గ్లాసులు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్‌నాయక్ తెలిపారు. ఈకార్యక్రమంలో సీతారాంపురం వాస్తవ్యులు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాజుద్దీన్, షేక్ అఫ్జల్, గంగయ్య, డాక్టర్ ముత్యం.రాకేష్, లింగయ్య, బల్లెం రవి, యాకూబ్ పాషా, సర్వర్, శ్రీను, మల్సూర్, వెంకటేష్ పాఠశాల ఉపాధ్యాయులు గుగులోతు మంగీలాల్, లింగాల మహేష్ గౌడ్, వెంకటేశ్వరరావు, సందీప్, కవిత, ఆదిలక్ష్మి, సారిక విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

పిడుగుపాటుతో కాడెద్దులు మృతి

నవతెలంగాణ-బయ్యారం:

పిడుగుపాటుతో కాడెద్దులు మృతి చెందిన సంఘటన శని వారం మండలంలో చోటు చేసు కుంది. మండలంలోని గౌరారం గ్రామపంచాయతీ వినో బా నగర్ గ్రామానికి చెందిన కోల వెంకన్న అనే రైతు రెండు కాడె ద్దులు ఒక్కసారిగా వచ్చిన ఉరుములు మెరుపులతో పిడుగు పడి చనిపోయాయని తెలిపారు. దీంతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

మృతుడి కుటుంబానికి రూ.పదివేలు ఆర్థిక సాయం

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని వెంగంపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పత్రి నరసయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి దహన సంస్కారాల నిమిత్తం రూ.పదివేలు ఆర్థికసాయాన్ని గ్రామస్తులు అందజేశారు ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు కుందూరు శోభన్ రెడ్డి, చిన్న ఎల్లాపూర్ ఎంపీటీసీ బోడ కవిత భాస్కర్, గ్రామ సర్పంచ్ కట్ల భవానివిష్ణు, ఉపసర్పంచ్ బొమ్మగాని దుర్గయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు సూర్యానారాయణ, ఛౌటిరెడ్డి రాఘవ రెడ్డి, కట్ల వెంకట్ రెడ్డి, ఎర్రబోతుల యాదగిరి, మడిపెల్లి రాజు, గంధం సుదర్శన్ రెడ్డి, నానబాల సాయిలు, బొడ్డు సంతోష్, గుగులోత్ చక్రు, గుగులోతు మంగీలాల్, మల్యాల సూరయ్య, జరుపుల బిక్కు, జరుపుల నర్సింహా, తొగరి రామారావు, నానబాల కుమారస్వామి(లింగయ్య), అలువాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ..

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని నల్లగుట్టతండా గ్రామపంచాయతీకి చెందిన దేశీలాల్ మృతి చెందడంతో ఆయన పార్థవదేహానికి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశీలాల్ మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. ఆయన ఈతండాకి తండా అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారన్నారు. కుటుంబాన్ని ఆదుకు నేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీరామగిరి పీఏసీఎస్ వైస్ చైర్మన్ భోజ్యానాయక్. హనుమనాయక్, మల్సూర్ వెంకన్న, భీముడు, తదితరులు పాల్గొన్నారు.